


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 01 శుక్రవారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 227

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

### ప్రధాని మోదీ ఏపీ పర్యటన

## షెడ్యూల్ ఖరారు



- మే 2న మధ్యాహ్నం 2:55 గంటలకు మోదీ గన్నవరం రాక
- విమానాశ్రయంలో మోదీకి మంత్రులు, కూటమి నేతల స్వాగతం
- హెలికాప్టర్ ద్వారా వెలగపూడి సచివాలయం వద్ద హెలిపాడ్‌కు పీఎం
- హెలిపాడ్ వద్ద ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం
- రాజధాని అమరావతిలో ప్రధాని పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

2

**అమరావతి-నవభూమిబ్యూరో:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీలో పర్యటించనున్నారు. మే 2న రాజధాని అమరావతి పున: ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు మోదీ ఏపీకి రానున్నారు. ఈ సందర్భంగా ఏపీలో మోదీ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఏ సమయంలో ఏపీకి రానున్నారు.. ఏయే ఏయే సమయాల్లో శంకుస్థాపనలు చేయనున్నారు.. ఎప్పుడు బహిరంగ సభలో ప్రసంగిస్తారో తెలియజేస్తూ షెడ్యూల్ విడుదలైంది. రేపు (మే2) మధ్యాహ్నం 2:55 గంటలకు మోదీ గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో మోదీకి మంత్రులు, కూటమి నేతలు స్వాగతం పలుకనున్నారు. గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 3:15 గంటలకు వెలగపూడి సచివాలయం వద్ద ఉన్న హెలిపాడ్‌కు పీఎం చేరుకుంటారు. హెలిపాడ్ వద్ద ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలకనున్నారు.

మధ్యాహ్నం 3:30 గంటలకు సభాస్థలికి చేరుకుని అమరావతి పున:ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని పాల్గొననున్నారు. రాజధాని అమరావతిలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలతో పాటు రాష్ట్రంలో వివిధ

## దక్షిణ కశ్మీర్‌లోనే టెర్రరిస్టులు?



- దక్షిణ కశ్మీర్లోనే పహల్గాం తీవ్రవాదుల మకాం?
- ఎన్టీడీవీకి వెల్లడించిన ఎన్ఐఏ దర్యాప్తు సంస్థ
- దట్టమైన అడవుల్లో తలదాచుకున్న తీవ్రవాదులు..
- నెలరోజులకు సరిపడా సరుకుల తరలింపు
- అత్యాధునిక యాప్ ఆధారిత కాల్స్ చేసుకుని రాడార్లకూ, నిఘా వర్గాలకూ అంతుబట్టకుండా సంచారం

2

**న్యూదిల్లీ-నవభూమిబ్యూరో**

కశ్మీర్లోని పహల్గాంలో తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది చనిపోయారు. ఈ ఘటన జరిగిన వెంటనే భద్రతా బలగాలు కాశ్మీర్ ను జల్లెడ పట్టడం ప్రారంభించాయి. దాదాపు వారం రోజులుగా కాశ్మీర్‌ను బలగాలు జల్లెడ పడుతూనే ఉన్నాయి. అయినా ఇంకా ఈ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు దక్షిణ కాశ్మీర్‌లోనే తలదాచుకున్నారన్న షాకింగ్ వాస్తవాన్ని ఎన్ఐఏ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇంకా వాళ్లను ఎందుకు పట్టుకోలేకపోతున్నారనే ప్రశ్నలు మొదలయ్యాయి. ఏప్రిల్ 22న దక్షిణ కాశ్మీర్ లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగింది. అయితే అప్పటి నుంచీ ఈ దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదులు పరారీలో ఉన్నారు. సైన్యం, స్థానిక పోలీసులతో కూడిన భారీ వేట నుండి వీరు తప్పించుకుని తిరుగుతున్నారు. పరారీలో ఉన్న వారు ఇప్పటికీ ఆ ప్రాంతంలోనే ఉన్నారని జాతీయ దర్యాప్తు సంస్థ వర్గాలు ఎన్టీడీవీకి వెల్లడించాయి. వారు దట్టమైన అడవుల్లో దాక్కుని ఉండొచ్చని భావిస్తున్నారు. ఉగ్రవాదులు

## ఒక్కొక్కడినీ లేపేస్తాం

- ఇది మోదీ ఇండియా.. అమిత్ షా సంచలన వ్యాఖ్యలు
- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి
- పాకిస్థాన్‌కు ఎలాంటి జవాబు ఇవ్వాలో సైన్యమే నిర్ణయిస్తుంది
- ఉగ్రవాదాన్ని అణచివేయాలన్నదే మోదీ సర్కార్ ధ్యేయం

2

**న్యూదిల్లీ-నవభూమిబ్యూరో**

జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రఘటన తర్వాత భారత్- పాకిస్థాన్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు గట్టిగా బుద్ధి చెప్పాలని యావత్ భారతావని కసిగా రగిలిపోతోంది. ఇక భారత్-పాకిస్థాన్ సరిహద్దులో యుద్ధం ఏ క్షణం ప్రారంభం అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. భారత్ ఎప్పుడు.. ఎలా.. ఎక్కడ దాడి చేస్తుందోనని కంటిమీద కునుకు లేకుండా పాకిస్థాన్ భయంతో ఉంది. ప్రస్తుతం పహల్గాం ఉగ్రవాదుల జాడను కనిపెట్టే పనిలో ఎన్ఐఏ

## 3 చోట్ల మారణకాండకు పథకం

- పహల్గాం దాడికి 2 రోజుల ముందే బైసరన్ లోయలో ఉగ్రవాదులు
- అరు వ్యాలీ, 2. ఎమ్యూజ్ మెంట్ పార్క్, 3. బేతాబ్ వ్యాలీ ప్రదేశాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు మొదట ప్రణాళిక
- ఈ ప్రాంతాల్లో భద్రతాదళాలు గస్తీలో ఉండట ప్రణాళిక విఫలం

2



**న్యూదిల్లీ-నవభూమిబ్యూరో**

పహల్గాం దాడికి రెండు రోజుల ముందు నుంచే బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని తెలుస్తోంది. వాస్తవానికి ఉగ్రవాదులు వేరే మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని నిర్ణయించుకున్నారు. అసలు.. దాడి చేయాలనుకున్నది ఈ 3 చోట్ల.. 2 రోజుల ముందే పహల్గాంకు..

## రాజ్ కేసిరెడ్డికి ఎదురుదెబ్బ



- రాజ్ కేసిరెడ్డిని ప్రశ్నించేందుకు సీఐడీకి కోర్టు అనుమతి
- ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం
- నేటి నుంచి వారం రోజుల పాటు సీఐడీకి అప్పగింత

2

**విజయవాడ-నవభూమిబ్యూరో:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కేసిరెడ్డికి బిగ్ షాక్ తగిలింది. రాజ్ కేసిరెడ్డిని సీఐడీ కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి (శుక్రవారం) నుంచి ఏడు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు రాజ్ కేసిరెడ్డి విచారణకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఈ విచారణ ద్వారా రాజ్ కేసిరెడ్డి వెనుక ఉన్న సూత్రధారుల వివరాలను రాబట్టాలని సీఐడీ అధికారులు చూస్తున్నారు.

కాగా.. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్‌కేసిరెడ్డిని ఇటీవలే పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి కేసిరెడ్డికి అనేక మార్లు సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. కాగా విచారణకు హాజరుకాకుండా కేసిరెడ్డి డుమ్మా కొడుతూ తప్పించుకుని తిరిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత అక్కడి నుంచి విజయవాడకు తీసుకువచ్చి రాత్రంతా కూడా సిట్ అధికారులు విచారణ జరిపారు. ఆపై తెల్లారి కూడా మరోసారి కేసిరెడ్డిని విచారించారు సిట్

## కొండ దిగుతున్న బంగారం ధర

- వేగంగా తగ్గుతున్న బంగారం ధరలు.. కారణాలివే!
- దేశీయ మార్కెట్‌లో బంగారం ధరల్లో భారీ తగ్గుదల
- 10 గ్రా. 24 క్యారెట్ల పసిడిపై రూ.2,180 క్షీణత
- ప్రస్తుత ధర రూ.95,730 (10 గ్రాములకు)
- గత 10 రోజుల్లో రూ.5 వేల తగ్గుదల
- అంతర్జాతీయ పరిణామాలు, డాలర్ బలోపేతం, ధరల తగ్గుదలకు కారణం

2

**ముంబై-నవభూమిబ్యూరో**

ఇటీవలి కాలంలో రికార్డు స్థాయికి చేరిన బంగారం ధరలు గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పడుతున్నాయి. ముఖ్యంగా గురువారం ఒక్కరోజే పసిడి ధరల్లో భారీ పతనం నమోదైంది. దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర ఏకంగా రూ. 2,180

## స్పోర్ట్స్ కోటాలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

- తగిన విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ఎలాంటి రాతపరీక్ష లేకుండానే ఉద్యోగాలు
- మొత్తం 421 పోస్టుల భర్తీ చేయనున్నట్టు క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడి
- ఆన్‌లైన్ దరఖాస్తులు మే 2 నుంచి ప్రారంభం..మే 31న గడువు ముగింపు

2

**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో తీపి కబురు ప్రకటించింది. క్రీడా కోటాలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. తగిన విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ఎలాంటి రాతపరీక్ష లేకుండానే ఉద్యోగాలు ఇవ్వనున్నారు. మొత్తం 421 పోస్టులను భర్తీ చేయనున్నట్టు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తులు మే 2 నుంచి ప్రారంభం కానుండగా.. మే 31తో గడువు ముగుస్తుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు మీకోసం ప్రత్యేకంగా.. సంస్థల వారీగా ఖాళీలు.. " జిల్లాల వారీగా స్పోర్ట్స్ కోటా పోస్టుల వివరాలు.. శ్రీకాకుళం జిల్లా - 16 విజయనగరం జిల్లా - 10 విశాఖపట్టణం జిల్లా - 32 కృష్ణా జిల్లా - 34

## భారత్‌కు పూర్తి మద్దతు

- జమ్మూ, కశ్మీర్ పహల్గాంలో అమాయక పౌరులను చంపడంపై యుఎస్ డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సేత్ ఖండన
- అమెరికా భారతదేశంతో సంఘీభావంగా నిలుస్తుంది
- ఉగ్రవాదంపై భారత్ పోరాటంలో అమెరికా మద్దతు






**న్యూదిల్లీ-నవభూమిబ్యూరో**

భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సేత్ గురువారం ఫోన్ చేశారు. జమ్మూ, కశ్మీర్ పహల్గాంలో అమాయక పౌరులను చంపడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారత పౌరులకు జరిగిన నష్టానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అమెరికా భారతదేశంతో సంఘీభావంగా నిలుస్తుందని చెప్పారు. భారతదేశం తనను తాను రక్షించుకునే హక్కుకు అమెరికా ఎప్పుడూ మద్దతు ఇస్తుందని కార్యదర్శి హెగ్సేత్ అన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం చేస్తున్న పోరాటంలో అమెరికా ప్రభుత్వం సంపూర్ణ మద్దతును ఆయన పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్.. పాకిస్థాన్ ఎంతో కాలంగా చేస్తున్న అకృత్యాలని పీట్ హెగ్సేత్ కు వివరించారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చే చరిత్రను కలిగి ఉందని రాజ్ నాథ్ వివరించారు. ప్రపంచ సమాజం ఇలాంటి దారుణమైన ఉగ్రవాద చర్యలను స్పష్టంగా, నిస్సందేహంగా ఖండించడం పిలుపునివ్వడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

## విజయ్ దేవరకొండపై కేసు

### ఆదివాసీయులను అవమానించారంటూ పోలీసులకు ఫిర్యాదు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

కొద్దిరోజుల క్రితం హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేజిపై విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. పలు విషయాలను ప్రస్తావించారు.

ఓ సినిమా ఫంక్షన్‌లో హీరో విజయ్ దేవరకొండ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. ఓ వర్గాన్ని ఆయన కించపరిచేలా మాట్లాడారంటూ ఓ లాయర్ పోలీసులను ఆశ్రయించాడు. విజయ్ దేవరకొండపై ఫిర్యాదు చేశాడు. ఇంతకీ సంగతేంటంటే.. కొద్దిరోజుల క్రితం హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేజిపై మాట్లాడుతూ.. పలు విషయాలను ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆదివాసీయులను అవమానించారంటూ లాయర్ కిషన్ లాల్ చౌహాన్ పోలీసులను ఆశ్రయించాడు.

విజయ్‌పై ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఆర్ నగర్ పోలీసులు కంప్లైంట్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## రూ. 10 వేల కోసం నీరు కలపకుండా 5 బాటిళ్ల మద్యం తాగి చచ్చాడు

- కర్ణాటకలోని కోలార్ జిల్లాలో ఘటన
- రా లిక్కర్ తాగిన వెంటనే అస్వస్థతకు గురైన యువకుడు
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ఆరుగురిపై కేసు.. ఇద్దరి అరెస్ట్

2



**కోలార్-నవభూమి:** కర్ణాటకలోని కోలార్ జిల్లా ములబాగిల్‌లో విషాదం చోటుచేసుకుంది. స్నేహితులతో రూ.10 వేల పందెం కాసిన ఓ యువకుడు 5 సీసాల మద్యాన్ని నీరు కలపకుండా తాగి అస్వస్థతకు గురై మరణించాడు. పోలీసుల కథనం ప్రకారం.. తాను ఐదు సీసాల మద్యాన్ని నీరు కలపకుండా తాగగలనని కార్తీక్ (21) అనే యువకుడు స్నేహితులు వెంకటరెడ్డి, సుబ్రమణితో చెప్పాడు. స్పందించిన వెంకటరెడ్డి అలా తాగితే రూ. 10 వేలు ఇస్తానని పందెం కాశాడు.

పందెం కుదరడంతో కార్తీక్ ఐదు బాటిళ్ల మద్యాన్ని నీరు కలపకుండా గడగడా తాగేశాడు. ఆ తర్వాత కొద్ది సేపటికే అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అతడిని ములబాగిల్‌లోని ఆసుపత్రికి తరలించారు.

## ప్రజలు సమయం వచ్చినప్పుడు ఫుట్‌బాల్ తన్నినట్టు తంతారు



- ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం కొనసాగింపు: వైసీపీ నేత జగన్
- అప్పుడు మామకు వెన్నుపోటు..ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు
- రాజకీయాల్లో తేడాను ప్రజలు గమనిస్తున్నారు..
- రాజకీయాలలో గెలుపోటములు సహజం
- ప్రజల గుండెల్లో ఉన్నామో లేదో చూసుకోవాలి

2

**తాడేపల్లి-నవభూమిబ్యూరో**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. దారుణమైన పాలన కొనసాగుతోందని సమయం వచ్చినప్పుడు ఏపీ ప్రజలు ఇలాంటి పాలనను ఫుట్ బాల్ తన్నినట్టు తంతారని హెచ్చరించారు. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన నేతల సమావేశంలో వ్యాఖ్యానించారు. ఈ భేటీలో కాకినాడ జిల్లా పిఠాపురం, ప్రకాశం జిల్లా మార్కాపురం.. శ్రీ సత్యసాయి జిల్లాలోని గాండ్లపెంట, చిత్తూరు జిల్లాలోని రామకుప్పం వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు. వెన్నుపోటుతో చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానం మొదలైందని జగన్ ఆరోపించారు. మామ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచారని.. ఆ తర్వాత ప్రజలను వెన్నుపోటు పొడుస్తూనే రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 నెలల చంద్రబాబు పాలనలో రాజకీయాలకు.. వైసీపీ హయాంలో రాజకీయాలకు తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని.. కానీ ఓడిపోయినా కూడా ప్రజల గుండెల్లో ఉన్నామా లేదా అన్నది చాలా ప్రాముఖ్యమన్నారు జగన్. ' వైసీపీ పాలనలో చెప్పిన ప్రతి మాట నెరవేర్చామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ కార్యకర్త ప్రతి ఇంటికి గర్వంగా పోగలుగుతాడని.. కానీ ఇవాళ చంద్రబాబు, ఆ పార్టీ కార్యకర్తలు తమ పాలనలో ఏ ఇంటికైనా వెళ్లి వాళ్ల దీవెనలు, ఆశీర్వచనాలు పొందగలరా అని ప్రశ్నించారు. ఏ ఇంటికైనా వాళ్ల కార్యకర్తలు వెళితే చిన్న పిల్లాడి దగ్గర నుంచి ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తారని విమర్శలు గుప్పించారు. చిన్న పిల్లవాడు నా రూ.15వేలు ఏమయ్యాయని.. ఓ తల్లి బయటకు వచ్చి నా రూ.18వేలు ఏమయ్యాయని అడుగుతారని

## ప్రముఖ నటిపై వైల్డ్ లైఫ్ కేసు



2

**థానే-నవభూమిబ్యూరో**

వైల్డ్ లైఫ్ చట్టాల కింద నటి ఛాయా కదమ్‌పై కేసు నమోదు అయింది. అటవీ శాఖ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు అధికారులు ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలు నిజామా.. కాదా.. అన్న దానిపై విచారణ మొదలుపెట్టారు బాలీవుడ్ దర్శక, నిర్మాత కిరణ్

# గోల్కొండ బోనాలకు డేట్ ఫిక్స్.. ఎప్పటినుంచంటే..



**హైదరాబాద్-నవభూమి:** నగరంలో నిర్వహించే బోనాల సంబరాల షెడ్యూల్‌ను దేవాదాయ శాఖ అధికా రులు విడుదల చేశారు. చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్‌దర్వాజా బోనాలు, సికింద్రాబాద్ బోనాల తేదీలను కూడా ప్రకటించారు. మరో రెండు నెలల్లో ఈ బోనాల సంబరాలు మొదలు కానున్నాయి. తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు ఒకటి.రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ తేదీలను పరిశీలిస్తే.. చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మవారి బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి. ఇక సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు జూలై 13న, లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20న జరగనున్నాయి. గతేడాది గోల్కొండ బోనాలలో 25 లక్షల మంది భక్తులు పాల్గొనగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.షెడ్యూల్ ఇదే..జూన్ 26వ తేదీ గురువారం మొదటి బోనం, 29వ తేదీ ఆదివారం రెండవ బోనం, జూలై 3వ తేదీ గురువారం మూడవ బోనం, 6వ తేదీ ఆదివారం నాల్గవ బోనం, 10వ తేదీ గురువారం ఐదవ బోనం, 13వ తేదీ ఆదివారం ఆరవ బోనం, 17వ తేదీ గురువారం ఏడవ బోనం, 20వ తేదీ ఆదివారం 8వ బోనం, 24వ తేదీ గురువారం 9వ బోనం నిర్వహించనున్నారు.




## 3.5 కిలోల బంగారం.. మొత్తం స్వాధీనం.. అంతా దుబాయ్ నుంచే..



**హైదరాబాద్-నవభూమి:** బంగారం ధరలు రోజురోజుకూ భగ్గుమంటున్నాయి. సామాన్యులకు అది కొనే ఆలోచన కూడా కష్టంగా మారుతోంది. ఈ పరిస్థితులను కొందరు అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా అంతర్జాతీయ విమానాశ్రయాలు అక్రమ బంగారు రవాణాకు అడ్డాలుగా మారుతున్నాయి. శంషాబాద్ విమానాశ్రయంలో తాజాగా జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనం. దుబాయ్ నుండి వచ్చిన ఒక ప్రయాణికుడి వద్ద దాదాపు 3.5 కిలోల బంగారాన్ని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ బంగారం రూ.3.45 కోట్లు విలువ చేస్తుందని అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించారు. నిందితుడు బంగారం రవాణాకు సంబంధించి ఎలాంటి సరైన ధ్రువపత్రాలు చూపించలేకపోయాడు.బంగారం ధరలు ప్రస్తుతం లక్ష రూపాయల సమీపంలో ఉండటంతో.. తక్కువ ధరకు లభించే దుబాయ్ వంటి ప్రాంతాల నుండి బంగారాన్ని అక్రమంగా తరలించి ఇక్కడ అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకోవాలని స్మగ్లర్లు ప్రయత్నిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అతనితో పాటు ఈ అక్రమ రవాణాలో ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఒక్క సంఘటనే కాదు.. గత కొద్ది నెలలుగా శంషాబాద్ విమానాశ్రయంలో ఇలాంటి అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. వివిధ రూపాల్లో.. చాకచక్యంగా బంగారాన్ని తరలించే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు దుస్తుల్లో దాచి తీసుకొస్తే.. మరికొందరు ఎలక్ట్రానిక్ వస్తువుల్లోనూ, ఆహార పదార్థాల్లోనూ బంగారాన్ని దాచి రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ.. నిఘా పెంచిన అధికారులు ఎప్పటికప్పుడు వారి ప్రయత్నాలను భగ్నం చేస్తున్నారు.బంగారం కేవలం ఒక లోహం కాదు.. అది ఒక విలువైన సంపద. తరతరాలుగా దానికున్న ప్రాముఖ్యత, దానికున్న ఆర్థిక స్థిరత్వం ఎంతో మందిని ఆకర్షిస్తుంది. సంప్రదాయాలు, పెట్టుబడులు ఇలా ఎన్నో రూపాల్లో బంగారం మన జీవితాల్లో ఒక భాగమైపోయింది. అయితే.. దాని విలువ పెరిగే కొద్దీ, దానిని సొంతం చేసుకోవాలనే ఆశ కొందరిని తప్పుడు దారులకు నడిపిస్తోంది. శంషాబాద్‌లో పట్టుబడిన వ్యక్తి కూడా అలాంటి ఆశతోనే అక్రమ మార్గాన్ని ఎంచుకున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశ అతన్ని చట్టానికి చిక్కేలా చేసింది.

అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ.. అక్రమ రవాణాదారుల ఆట కట్టించడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ.. స్మగ్లర్లు కొత్త కొత్త మార్గాలను అన్వేషిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ప్రయాణికులు కూడా మరింత బాధ్యతగా ఉండాలి. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలి. స్వార్థపూరితమైన కొందరి అత్యాశ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లడమే కాకుండా.. చట్టపరమైన ఇబ్బందులు కూడా తలెత్తుతాయి. కాబట్టి, బంగారాన్ని చట్టబద్ధమైన మార్గాల్లో పొందడమే సురక్షితమైన మార్గం. అక్రమ మార్గాల వెంట వెళ్తే.. చివరికి కష్టాలు తప్పవు.

## పదో తరగతిలో స్కూల్ టాపర్.. పాపం ఫలితాలు రాకముందే తీవ్ర విషాదం



**రాజన్న సిరిసిల్ల జిల్లా -నవభూమి:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ఆకుల నాగచైతన్య.. అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివింది. భవిష్యత్ మీద ఎన్నో ఆశలతో బుద్ధిగా చదువుకుంది. శ్రద్ధగా పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తుండగా.. అనుకోని ఘటన జరిగింది. తీవ్ర అనారోగ్యానికి గురై చనిపోయింది. ఏ లక్ష్యం పెట్టుకొని చదివిందో తెలియదు కానీ, తోటి విద్యార్థుల అందరి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకొని స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఎన్ని మార్కులు వస్తే ఏం లాభం.. ఆనంద పడడానికి, లక్ష్యాన్ని సాధించడానికి ఆ విద్యార్థిని ఇప్పుడు లేదు.

ఏప్రిల్ 30న విడుదలైన పదో తరగతి ఫలితాల్లో .. ఆకుల నాగ చైతన్యకు 510 మార్కులు వచ్చాయి. మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అందరి కంటే ఎక్కువ మార్కులు ఆ అమ్మాయికే వచ్చాయి. నాగ చైతన్య టెన్త్‌లో స్కూల్ టాపర్‌గా నిలిచిన విషయాన్ని ఉపాధ్యాయులు ఆమె తల్లిదండ్రులకు చెప్పారు. దీంతో తమ బిడ్డ చదివిన పాఠశాలకు వచ్చిన ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. కష్టపడి చదివి స్కూల్‌లో అందరికంటే ఫస్ట్ వచ్చిన తమ బిడ్డ.. రిజల్ట్ రాక ముందే చనిపోవడంతో వారు రోదించిన తీరు అక్కడున్న వారందర్నీ కంటతడి పెట్టించింది. మరోవైపు టీచర్లు సైతం నాగ చైతన్య మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

**పది ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత:** తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కామారెడ్డి జిల్లాకు చెందిన నిమ్మ అన్విత, నిజామాబాద్‌కు చెందిన సిర్ప క్రితి 600కి గానూ 596 మార్కులు సాధించారు. జిల్లాల వారీగా చూస్తే.. పదో తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా తొలి స్థానంలో నిలవగా.. వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచినట్లు అధికారులు తెలిపారు. లాస్ట్ ఇయర్‌తో పోలిస్తే ఉత్తీర్ణత శాతం 1.47% పెరిగింది. తెలంగాణలో జూన్ 3 నుంచి పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం.. విద్యుదాఘాతంతో తల్లికొడుకు దుర్మరణం

**తాడూర్-నవభూమి:** నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుదాఘాతంతో తల్లికొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. జిల్లాలోని తాడూర్ మండలం తుమ్మల సాగర్ గ్రామంలో గురువారం పిండి గిర్నిలో విద్యుత్ షాక్ తో జయమ్మ (38) , ఆమె కుమారుడు శ్రీకాంత్ (15) మృతి చెందారు.కుమారుడు శ్రీకాంత్ గిర్నిను స్టార్ట్ చేయగానే విద్యుత్ షాక్‌కు గురై విలవిలలాడుతుండగా తల్లి గమనించి కాపాడేందుకు వెళ్లి ఆమె కూడా విద్యుత్‌ఘాతానికి గురైంది. ఈ ఇద్దరిని దూరం నుంచి గమనించిన కూతురు వెంటనే విద్యుత్ మీటర్‌ను ఆఫ్ చేసింది .అప్పటికే తల్లి మృతి చెందగా కుమారుడు కొన ఊపిరితో కొట్టుమిట్టాడు. అంబులెన్స్‌కు వచ్చే సరికి అతడు కూడా మరణించడంతో ఆ కుటుంబంలో రోదనలు మిన్నంటాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాలను నాగర్‌కర్నూల్ జనరల్ ఆస్పత్రికి తరలించారు .

## పిల్లలమర్రికి ప్రపంచ అందగత్తెలు.. బొట్టు పెట్టి, మంగళహారతులు పట్టి..

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ మే 7 నుండి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. 120 దేశాల నుండి 140 మంది పోటీదారులు హాజరుకానున్నారు. తెలంగాణ సంస్కృతిని చాటేలా పర్యాటక ప్రాంతాల సందర్శన, విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోటీల్లో పాల్గొనే అందాల భామలను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. తొలుత 21 పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని భావించినప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహబూబ్‌నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రిని కూడా ఈ జాబితాలో చేర్చారు.హైదరాబాద్ నగరం త్వరలో అంతర్జాతీయ అందాల పోటీలకు వేదిక కానుంది. 72వ మిస్ వరల్డ్ పోటీలు మే 7వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి దాదాపు 120 దేశాల నుండి 140 మందికి పైగా పోటీదారులు.. ప్రతినిధులు హాజరుకా నున్నారు. ఈసారి పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.విదేశీ అతిథులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు పర్యాటక శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. పోటీల్లో పాల్గొనే అందాల భామలను రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. తొలుత 21 పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని భావించిన ప్పటికీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహబూబ్‌నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రిని కూడా ఈ జాబితాలో చేర్చారు. దీంతో సందర్శించే ప్రాంతాల సంఖ్య 22కు చేరుకుంది. అలాగే.. తొలుత హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించాలని అనుకున్నప్పటికీ.. దాని స్థానంలో చారిత్రాత్మక వేయి స్తంభాల గుడిని చేర్చారు. మిగిలిన 20 పర్యాటక ప్రాంతాల్లో ఎలాంటి మార్పులు లేవని అధికారులు స్పష్టం చేశారు.విమానాశ్రయంలో దిగినప్పటి నుండి అతిథులకు తెలంగాణ ఆతిథ్యం.. సంస్కృతిని పరిచయం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో తెలుగు సంప్రదాయానికి అనుగుణంగా బొట్టు పెట్టి, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలకడానికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక వేదికను ఏర్పాటు చేస్తోంది. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ , పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి స్వయంగా విమానాశ్రయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## దక్షిణ కశ్మీర్‌లోనే టెర్రరిస్టులు?

**(1వపేజీ తరువాయి)** తమ వెంట సరుకులను తీసుకువెళుతుండ వచ్చని ఎన్ఐఏ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే అడవుల్లో దాక్కుని ఉండటం వల్ల బలగాలకు దొరకడం లేదని తెలుస్తోంది. దీంతో అడవుల్లో అణువణువూ గాలించడం భద్రతా బలగాలకు ఇబ్బందికరంగా మారినట్లు సమాచారం. అయినా భద్రతా బలగాలకు తోడుగా స్థానిక పోలీసులు సైతం ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటూ ఉగ్రవాదుల జాడ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే పహల్గాం దాడిలో ఉగ్రవాదులు అత్యాధునిక యాప్ ఆధారిత కాల్స్ చేసుకుని రాడార్లకూ, నిఘా వర్గాలకూ అంతుబట్టకుండా ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఇప్పుడు తప్పించుకుని తిరగడంలోనూ ఇలాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు ఉపయోగిస్తూ ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో భద్రతా బలగాలకు ఈ వేట సవాలుగా మారుతోంది.

## హైదరాబాద్‌లో ఈ పోలీస్ స్టేషన్ల పేర్లు మార్పు..
### కొత్తగా ఒక పీఎస్ ఏర్పాటు.. మూడు ట్రాఫిక్ ఠాణాలు రద్దు




**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నగర పోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నగరంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని.. కొన్ని పోలీస్ స్టేషన్లు, డివిజన్ల పేర్లను మారుస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. నూతనంగా 72వ లా అండ్ ఆర్డర్ పీఎస్‌గా టోలిచౌకి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిలిం నగర్, గోల్కొండ, హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కొన్ని ప్రాంతాలను కలిపి టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు.అలాగే.. సెక్రటేరియట్ పోలీస్ స్టేషన్‌ను లేక్ పోలీస్ స్టేషన్‌గా, హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌గా, షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను గోషామహల్ పోలీస్ స్టేషన్‌గా పేర్లు మార్చినట్లు సీపీ ప్రకటించారు.ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల హద్దులు లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ఉండాలని నిర్ణయించడంతో హైదరాబాద్ నగరంలో మూడు ట్రాఫిక్ పోలీసు స్టేషన్లను రద్దు చేశారు. నారాయణగూడ, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి ట్రాఫిక్ పీఎస్‌లను రద్దు చేశారు. అలాగే నాంపల్లి ట్రాఫిక్ ఠాణా పేరును గాంధీనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌గా మార్చారు. అంబర్‌పేట, లంగర్‌హౌస్, బహదూర్‌పుర, నల్లకుంట ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల పేర్లను సైతం.. ఉస్మానియా యూనివర్సిటీ, కుల్సుంపుర, ఛత్రినాక, సైదాబాద్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్లుగా మార్చారు.ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో దాదాపు 35 సంవత్సరాల తర్వాత పోలీస్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ జరిగిందన్నారు. ఇప్పటి దాకా నగరంలో 71 లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్లు, 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయని సీపీ తెలిపారు.గత కొంతకాలంగా పోలీస్ స్టేషన్ల సరిహద్దుల విషయంలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని.. ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల పరిధిపై గందరగోళం నెలకొందని సీపీ ఆనంద్ తెలిపారు. ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి నివేదిక పంపించగా.. మార్పులకు ఆమోదం లభించిందన్నారు. నూతనంగా మార్చిన పోలీస్ స్టేషన్ల వివరాలను హైదరాబాద్ సిటీ పోలీస్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ స్థాయిలో పోలీస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఏకంగా 146 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను (సీఐలు) బదిలీ చేస్తూ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు పోలీస్ శాఖలో పెద్ద ఎత్తున ప్రక్షాళనగా పరిగణించబడుతున్నాయి.అంతేకాకుండా.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు 1200 మంది సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. మహిళా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఏడు ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్లను కూడా మంజూరు చేశారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణను మరింత మెరుగుపరిచేందుకు రెండు కొత్త జోన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి జోన్‌కు ఒక ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.ఈ మార్పుల అనంతరం నగరంలో మొత్తం 72 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు మరియు 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఆయా పోలీస్ స్టేషన్లకు కొత్త ఇన్‌స్పెక్టర్లను కేటాయించడంతో పాటు.. ఉన్న ఇన్‌స్పెక్టర్లను కూడా బదిలీ చేశారు. ఈ చర్యలన్నీ నగరంలో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఉద్దేశించినవిగా తెలుస్తోంది.

## కొండ దిగుతున్న బంగారం ధర

**(1వపేజీ తరువాయి)** మేర తగ్గింది. దీంతో ప్రస్తుతం తులం స్వచ్ఛమైన బంగారం ధర రూ.95,730 వద్ద కొనసాగుతోంది. గత పది రోజుల వ్యవధిలో చూసుకుంటే, బంగారం ధర దాదాపు రూ.5,000 వరకు దిగిరావడం గమనార్హం.

అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాలే దేశీయంగా ధరల తగ్గుదలకు కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలకు సంకేతాలు వెలువడటం వంటి అంశాలు పసిడిపై ప్రభావం చూపాయని వారు పేర్కొంటున్నారు.

దీనికి తోడు డాలర్ విలువ బలపడటంతో సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారానికి గిరాకీ తగ్గిందని, ఫలితంగా వరుసగా రెండో రోజు ధరలు తగ్గాయని వివరిస్తున్నారు. త్వరలో వెలువడనున్న అమెరికా ఆర్థిక గణాంకాలు కూడా బంగారం ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

అక్షయ తృతీయ సందర్భంగా విశేషమైన గిరాకీ ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన అక్షయ తృతీయ సందర్భంగా దేశీయంగా బంగారానికి విశేషమైన గిరాకీ లభించింది. ధరలు అధిక స్థాయిలో ఉన్నప్పటికీ, పవిత్రమైన రోజున పసిడి కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఆసక్తి చూపించారు.

అక్షయ తృతీయ నాడు సుమారు 12 టన్నుల బంగారం (విలువ రూ.12,000 కోట్లు), రూ.4,000 కోట్ల విలువైన వెండి అమ్ముడయ్యాయని, మొత్తం విక్రయాలు రూ.16,000 కోట్లకు చేరి ఉండవచ్చని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

## ప్రముఖ నటిపై వైల్డ్ లైఫ్ కేసు

**(1వపేజీ తరువాయి)** రావు దర్శకత్వం వహించిన ' లా పతా లేడీస్' సినిమాతో ' ఛాయా కదమ్' దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమాలో ఆమె నటనకు గాను ప్రముఖులనుంచి ప్రశంసలు సైతం అందుకుంది. ఒక్క సినిమాతో ఛాయా కదమ్ సినిమా కెరీర్ మారిపోయింది. ప్రస్తుతం మంచి మంచి అవకాశాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఆమెపై ఓ కేసు నమోదైంది. అది కూడా వైల్డ్ లైఫ్ చట్టాల కింద ఆమెపై కేసు నమోదు అయింది. కొద్దిరోజుల క్రితం ఆమె మాట్లాడుతూ.. తాను జింక, కుందేళ్లు, అడవి పంది, మానిటర్ లిజర్డ్, ముళ్ల పంది మాంసాలను తిన్నట్లు తెలిపింది. ఇదే ఆమె కొంప ముంచింది.

ఆమె చెప్పిన అన్ని వన్య ప్రాణులు వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 కింద రక్షణ పొందుతున్నాయి. వాటిని వేటాడటం, హాని కలిగించటం లేదా తినటం వంటివి చట్ట విరుద్ధం. తాను ఆ జీవులన్నింటిని తిన్నానని ఆమె చెప్పటంతో .. ది ప్లాంట్ అండ్ అనిమల్ వెల్ఫేర్ సొసైటీ ( పా) ఆగ్రహించింది. థానే చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ ది డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్‌కు పా సభ్యులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న అటవీ శాఖ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు అధికారులు ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలు నిజామా.. కాదా.. అన్న దానిపై విచారణ మొదలుపెట్టారు. ఆమెకు సహకరించిన వేటగాళ్ల గురించి కూడా టీం ఆరా తీస్తోంది.

ఇక, ఈ కేసుపై ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రాకేష్ భోయర్ మాట్లాడుతూ.. ' మేము కదమ్‌తో ఫోనులో టచ్‌లో ఉన్నాము. ఆమె ప్రస్తుతం సినిమా షూటింగు కోసం వేరే సిటీకి వెళ్లిందట. నాలుగు రోజుల తర్వాత వస్తుందట. తను లాయర్ సలహా తీసుకున్న తర్వాత విచారణకు హాజరవుతానని చెప్పింది. మేము వన్య ప్రాణులను వేటాడి చంపి, మాంసం అమ్మిన వారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాము. తప్పు చేసిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయి' అని స్పష్టం చేశారు. కదమ్‌పై వైల్డ్ లైఫ్ కేసు నమోదు కావటం బాలీవుడ్ సర్కిల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఒక వేళ కదమ్ వన్య ప్రాణుల మాంసం తిన్నట్లు రిజువైతే.. ఆమెకు జైలు శిక్షతో పాటు జరిమానా కూడా పడే అవకాశం ఉంది.

### 3 చోట్ల మారణకాండకు పథకం

**(1వపేజీ తరువాయి)** ఏప్రిల్ 22న, జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించి సంచలన విషయాలు ఒక్కక్కటిగా వెలుగులోకి వస్తున్నా యి. ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డ పహల్గాం లోని బైసరన్ లోయకు రెండు రోజుల ముందే చేరుకున్నట్టు తెలుస్తోంది.

ఏప్రిల్ 22 దాడికి రెండు రోజుల ముందు బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని కూడా నివేదిక పేర్కొంది.

## ప్రధాని మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారు

**(1వపేజీ తరువాయి)** ప్రాంతాల్లో కేంద్రం చేపట్టిన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఒక గంటా 15 నిమిషాల పాటు ప్రధాని మోదీ సభలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 4:55 గంటలకు తిరిగి హెలికాప్టర్ ద్వారా గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు మోదీ. అక్కడి నుంచి విమానం ద్వారా ఢిల్లీకి వెళ్లనున్నారు.

కాగా.. ప్రధాని కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే సచివాలయం వెనక ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లు అన్నీ పూర్తి అయ్యాయి. మంత్రులు స్వయంగా అక్కడకు చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. సభా ప్రాంగణంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. సభా ప్రాంగణం అంతా సిద్ధం అయినట్లే చెప్పారు. పార్కింగ్ వద్ద కూడా ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు మంత్రులు చెబుతున్నారు. సభా ప్రాంగణానికి పెద్ద మొత్తం జనసమీకరణ జరిగేలా కూటమి నేతలు చూస్తున్నారు. ఈ సభకు 29 గ్రామాల ప్రజలు, రైతులను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించినట్లు చెప్పారు. ప్రధాని సభకు దాదాపు 5 లక్షల మంది వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రాజధాని ప్రజల కోసం ఎనిమిది వేల బస్సు.. రాజధాని చుట్టుపక్కల గ్రామాల ప్రజల కోసం ఆరువేలకుపైగా బస్సులను సిద్ధం చేశారు.

## ఒక్కొక్కడినీ లేపేస్తాం

**(1వపేజీ తరువాయి)** నిమగ్నమైంది. ఈ క్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో టెర్రరిజంను అంతం చేయాలని ప్రధాని మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ఉగ్రవాదులు విజయం సాధించామని అనుకోవద్దని హెచ్చరించారు. ఇది ప్రధాని మోదీ ఇండియా.. ఒక్కొక్కడినీ లేపేస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి ఓ పిరికిపంద చర్య అని.. దీన్ని విజయంగా భావించే ఉగ్రమూకలను ఏరిపారేస్తామన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని అణచివేస్తామని స్పష్టం చేశారు. 'దేశంలోని 140 కోట్లమంది భారతీయులు మాత్రమే కాదు. ప్రపంచం మొత్తం భారత్ వెంటే ఉంది. అన్ని దేశాలు ఉగ్రవాదంపై పోరాడుతున్నాయి. టెర్రరిజాన్ని అంతం చేసేంత వరకూ మా పోరాటం ఆగదు' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటికే త్రివిధ దళాలతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం నిర్వహించారు. త్రివిధ దళాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. టైమ్, డేట్ మీరే ఫిక్స్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. పాకిస్థాన్ కు ఎలాంటి జవాబు ఇవ్వాలో సైన్యమే నిర్ణయిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలన్నదే తమ ధ్యేయమని తెలిపారు. ఈ సమావేశం దాదాపు గంటన్నర పాటు జరిగింది. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

## రాజ్ కేసిరెడ్డికి ఎదురుదెబ్బ

**(1వపేజీ తరువాయి)** అధికారులు. ఈ సందర్భంగా పలు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది.

ఈ కేసులో సిట్ సేకరించిన పలు ఆధారాలు, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి విచారణలో చెప్పిన సమాచారంతో సిట్ అధికారులు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. అయితే తొలుత అధికారులకు కేసిరెడ్డి సహకరించలేదని తెలుస్తోంది. రెండో విడత విచారణలో కొన్ని ఆధారాలతో సిట్ అధికారులు ప్రశ్నించగా.. కొన్నింటికి సమాధానాలు చెప్పగా.. మరికొన్నింటికి తనకు సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. సిట్ విచారణ అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో కేసిరెడ్డి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కేసిరెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది కోర్టు. మరోవైపు ఈకేసులో ముందస్తు బెయిల్ కోసం రాజ్ కేసిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. కేసిరెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

## రూ. 10 వేల కోసం నీరు కలపకుండా 5 బాటిళ్ల మద్యం తాగి చచ్చాడు

**(1వపేజీ తరువాయి)** అక్కడ చికిత్స పొందుతూ కార్తీక్ ప్రాణాలు కోల్పోయాడు. కార్తీక్‌కు ఏడాది క్రితమే వివాహమైంది. అతడి భార్య వారం రోజుల క్రితమే బిడ్డకు జన్మనిచ్చింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంకటరెడ్డి, సుబ్రమణి సహా ఆరుగురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు.

## ప్రజలు సమయం వచ్చినప్పుడు ఫుట్‌బాల్ తన్నినట్టు తంతారు

**(1వపేజీ తరువాయి)** అన్నారు. చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికి ఎగిరిపోయాయని మండిపడ్డా రు. చివరికి చిన్న, చిన్న హామీలైన ఉచిత బస్సు లాంటివి కూడా గాలికి ఎగిరిపోయాయని వాపోయా రు. ప్రజలు ఆ హామీలు ఏమయ్యాయని అడుగుతు న్నారని.. ఉచిత బస్సు ఉంటే కడప నుంచి విశాఖ పట్నం.. కర్నూలు నుంచి అమరావతి వెళ్లి వద్దామ నుకున్నాం.. అవి ఏమయ్యాయని అడుగుతున్నారన్నా రు. స్కూళ్లలో నాడు-నేడు ఆగిపోయిందని.. గోరుముద్ద నాణ్యత లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మీడియం పక్కకు పోయిందని.. ఎనిమిదో తరగతికి వచ్చే సరికి ప్రతి పిల్లవాడికి ట్యాబులు ఇచ్చే స్కీం కూడా అటకెక్కిం చేశారని వైసీపీ అధినేత అసహనం వ్యక్తం చేశారు. చంద్రబాబు పుణ్యమా అని విద్యాదీవెన, వసతి దీవెన గాలికెగిరిపోయాయన్నారు. పేదవాడు ఏ కార్పోరేట్ ఆసుపత్రికైనా వెళ్లి ఉచితంగా రూ.25 లక్షల వరకు చికిత్స చేయించుకునే పరిస్థితి వైసీపీ పాలనలో ఉండేదని.. ఇప్పుడు 11 నెలల టీడీపీ పాలనలో ఆరోగ్యశ్రీ నాశనమైందన్నారు. నెలకి రూ.300 కోట్లు చొప్పున ఏడాదికి దాదాపు రూ.3500 కోట్లు సుమారుగా బకాయిలు పెట్టారన్నారు. వచ్చే జగన్ 2.0 లో కార్యకర్తకు పెద్ద పీట వేస్తామని.. రాత్రి వచ్చిన తర్వాత పగలు రాక తప్పదని చెప్పారు. కష్టాలు వచ్చిన తర్వాత మంచి రోజులు కూడా వస్తాయని వైఎస్ జగన్ గుర్తు చేశారు.

## స్పోర్ట్స్ కోటాలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

**(1వపేజీ తరువాయి)** గుంటూరు జిల్లా - 33 “‘ ప్రకాశం జిల్లా - 20 నెల్లూరు జిల్లా - 17 తూర్పుగోదావరి జిల్లా - 38 పశ్చిమగోదావరి జిల్లా - 29 వైఎస్ఆర్ కడప జిల్లా - 20 కర్నూలు జిల్లా - 73 చిత్తూరు జిల్లా - 41 అనంతపురం జిల్లా - 22 రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవగా.. ఈ నెల 15 వరకు దరఖాస్తులు కొనసాగనున్నాయి. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ పోస్టులకు కూడా అప్లై చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.



## మార్కో రుబియో ఫోన్ కాల్‌పై ఎస్ జయశంకర్ ఎమన్నారంటే..



**న్యూఢిల్లీ**అమెరికా విదేశాంగ మంత్రిమార్కో రుబియో ఫోన్ కాల్ పై భారత విదేశాంగశాఖ మంత్రి జయశంకర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు పహెల్గాం దాడికి సీమాంతర ఉగ్రవాదమే కారణమని ఇందుకు బాధ్యులైన వారందరికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ దాడి జరిపినవారు, వారికి మద్దతు ఇచ్చినవారితోపాటు కుట్ర దాడులను ప్రపంచం ముందుకు తీసుకువస్తామన్నారు.భారత్‌కు అండగా అమెరికా..ఉగ్రవాదం పోరులో భారత్‌కు అండగా ఉంటామని అమెరికా మరోసారి స్పష్టం చేసింది. భారత్,పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఇరుదేశాల ప్రతినిధులతో ఫోన్‌లో మాట్లాడారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టే చర్యలకు సహకారం అందిస్తామన్నారు. ఇక పహెల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత విదేశీ వ్యవహారాల మంత్రి జయశంకర్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు మార్కో రుబియో ఫోన్‌లో మాట్లాడారు. ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ఇరు దేశాలను కోరారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేపట్టే ఎలాంటి చర్యలకైనా తమ సహకారం కొనసాగిద్దామని జయశంకర్‌కు మార్కో రుబియో భరోసా ఇచ్చారు. అదే సమయంలో ఉద్రిక్తతలు తగ్గించుకుని దక్షిణాసియాలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేయాలని కోరారు. ఇక పాక్ ప్రధానితో మాట్లాడిన రుబియో పహెల్గాం ఉగ్రదాడిని ఖండించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

## పెహల్గామ్ దాడి ఘటనపై దర్యాప్తు.. పిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ–నవభూమి:**పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై రిటైర్డ్ జడ్జీతో న్యాయ విచారణ చేపట్టాలని దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ సూర్య కాంత్, ఎన్కే సింగ్‌తో కూడిన ధర్మాసనం ఆ పిటీషన్‌ను తిరస్కరించింది. ఫతేష్ సాహూ అనే వ్యక్తి పిటీషన్ దాఖలు చేశారు. ఇలాంటి సమయంలో సైనిక బలగాలను నిర్వీర్యం చేయరాదు అని కోర్టు అభిప్రాయపడింది. ఉగ్రవాదంపై పోరాటం చేసేందుకు ప్రతి ఒక్క భారతీయుడు చేయి చేయి కలిపిన కీలకమైన సమయమిదని, ఇలాంటి సందర్భంలో సైనిక దళాల మనోస్థైర్యాన్ని దెబ్బతీయరాదు అని, ఆ అంశంలో ఉన్న సున్నితత్వాన్ని అర్థం చేసుకోవాలని ధర్మాసనం పేర్కొన్నది.సమస్యలను పరిష్కరించడమే జడ్జీల టాస్క్ అని, దర్యాప్తులు చేపట్టడం తమ పని కాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. బాధ్యతాయుతమైన వ్యక్తిగా వ్యవహరించాలని, భద్రతా దళాలను ఇలాగే నిర్వీర్యం చేస్తారా అని, ఎప్పటి నుంచి హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీలు దర్యాప్తుల్లో నిపుణులు అయ్యారని కోర్టు ప్రశ్నించింది. తాము కేవలం వివాదాలను పరిష్కరిస్తామని ధర్మాసనం తెలిపింది.సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో దర్యాప్తు చేపట్టాలని దాఖలు చేసిన పిటీషన్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు పిటీషనర్ తెలిపారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హైకోర్టును ఆశ్రయించేందుకు ఆ పిటీషనర్‌కు కోర్టు అనుమతి ఇచ్చింది.

## వరకట్న వేధింపులు.. ఫోన్‌లో ట్రిపుల్ తలాక్.. మహిళ ఆత్మహత్య.. ఎస్సైపై వేటు




**గోరఖ్‌పూర్–నవభూమి:**వరకట్న వేధింపులకు ఓ మహిళ బలైంది. యూపీలోని గోరఖ్‌పూర్‌లో ఆమె సూసైడ్ చేసుకున్నది. ఫోన్‌లో భర్త ట్రిపుల్ తలాక్ చెప్పడంతో ఆమె బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనలో పోలీసు శాఖకు చెందిన ఎస్సైని సస్పెండ్ చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల్లోకి వెళ్తే.. సానియా అనే మహిళ సోమవారం రాత్రి సూసైడ్ చేసుకున్నది. భర్త నుంచి ఫోన్ కాల్ వచ్చిన తర్వాత ఆమె ఆ అఘాయిత్యానికి పాల్పడింది. ఏప్రిల్ 26వ తేదీన మహారాష్ట్ర నుంచి గోరఖ్‌పూర్ చేరుకుందామె. వరకట్న వేధింపుల గురించి ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. ఈ కేసులో సబ్ ఇన్‌స్పెక్టర్ జయ ప్రకాశ్ సింగ్‌ను సస్పెండ్ చేసినట్లు సీనియర్ ఎస్సీ గౌరవ్ గ్రోవర్ తెలిపారు. సానియా తల్లి ఆసియా .. స్థానిక చౌరీ చౌరా పోలీసు స్టేషన్‌లో వరకట్న వేధింపుల గురించి ఫిర్యాదు చేసింది. కానీ ఆ ఫిర్యాదును ఎస్సై తోసిపుచ్చాడు. కేసు రిజిస్టర్ చేసేందుకు నిరాకరించాడు. కేసు నమోదు చేయకపోవడాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసు ఉన్నతాధికారులు.. డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ చేశారు. ఈ కేసులో మొత్తం 8 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాడు.సానియా భర్త సలావుద్దిన్‌పై కేసుబుక్ చేశారు. సోమవారం సాయంత్రం ఫోన్‌లో అతను ట్రిపుల్ తలాక్ చెప్పినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.2023, ఆగస్టు 7వ తేదీన సలావుద్దిన్‌ను సానియా పెళ్లి చేసుకున్నది. ఫ్యామిలీ డిమాండ్ ప్రకారం వరకట్నం ఇచ్చారు. సానియా భర్త, అత్తింటివారు అదనపు కట్నం కోసం వేధించారు. సమస్యను పరిష్కరించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా.. వేధింపులు కొనసాగాయి. మనోవేదనకు గురైన సానియా స్వంత ఇంటికి వెళ్లింది. అయితే ఫోన్‌లో భర్త ట్రిపుల్ తలాక్ చెప్పడంతో ఆమె ఆత్మహత్య చేసుకున్నది.

## ప్రాణం తీసిన పందెం.. 10,000 కోసం యువకుడు ఏం చేశాడంటే..



**న్యూఢిల్లీ–నవభూమి:**మద్యం ఆరోగ్యానికి హానికరం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రెగ్యులర్‌గా తాగితే లివర్ డామేజ్ అవ్వడంతో పాటు, హార్ట్ ఫెయిల్ అవుతుందని తెలిసినా కూడా కొంతమంది తాగేవాళ్లు ఉన్నారు. ఇక, స్పీడుగా మద్యం తాగితే ఉన్నపళంగా ప్రాణాలే పోతాయి. అయితే, ఈ విషయం తెలియక కర్నాటకలోని కోలార్ జిల్లా పూజారహళి గ్రామానికి చెందిన ఓ యువకుడు తన ప్రాణం కోల్పోయాడు. **వివరాల్లోకి వెళ్తే..**కార్తీక్ అనే 21 ఏళ్ల యువకుడు నీళ్లు కలపకుండా 5 క్వార్టర్ల మద్యం బాటిల్లు తాగుతానంటూ తన స్నేహితులతో పందెం వేశాడు. ఓడిపోతే తాను రూ. 10 వేలు ఇస్తానని వెంకట రెడ్డి అనే వ్యక్తితో సవాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. పందెం కుదరడంతో కార్తీక్ తన దగ్గర ఉన్న డబ్బుతో ఐదు బాటిళ్ల మద్యాన్ని తెచ్చుకున్నాడు. ఒక్క చుక్క నీరు కూడా కలపకుండా ఏకంగా 5 బాటిళ్ల మద్యాన్ని గడగడా తాగేశాడు. ఆ ఆల్కహాల్ అతని శరీరంలోకి చేరడంతో కార్తీక్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. వెంటనే అతడిని కోలార్ జిల్లాలోని ముల్బాగల్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ కార్తీక్ చికిత్స పొందుతూ తన ప్రాణాలు కోల్పోయాడు.కాగా, కార్తీక్‌కు వివాహం జరిగి ఒక సంవత్సరం అయింది. అతని భార్య ఎనిమిది రోజుల క్రితమే ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంకట రెడ్డి సహా ఆరుగురు వ్యక్తులపై నంగలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వారిలో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు మిగిత నిందితుల కోసం వెతుకుతున్నారు.

## ఆ ఆటోలు పురుషులు నడిపితే స్వాధీనం చేసుకుంటాం..



**చెన్నై–నవభూమి:** పురుషులు 'పింక్' ఆటోలు నడిపితే స్వాధీనం చేసుకుంటామని చెన్నై జిల్లా కలెక్టర్ రష్మి సిద్ధార్థ్ హెచ్చరించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో... రాజధాని నగరంలో మహిళలు, పిల్లల భద్రత దృష్ట్యా జీపీఎస్, క్యూ ఆర్ కోడ్ తదితర వసతులతో కూడిన 'పింక్' ఆటోలను ప్రభుత్వం పరిచయం చేసిందన్నారు. ఆటో కొనుగోలులో రూ.లక్ష సబ్సిడీ, బ్యాంకుల నుండి రుణం మంజూరుతో మార్చి 8వ తేది ముఖ్యమంత్రి స్టాలిన్( ఈ పథకం ప్రారంభించారు.తమిళనాడు మోటారు వాహన చట్టం ప్రకారం, పింక్ ఆటోలు మహిళలే నడపాల్సి ఉందన్నారు. కానీ, నగరంలో అధిక శాతం పింక్ ఆటోలు పురుషులు నడుపుతున్నారని ఫిర్యాదులందాయని తెలిపారు. ఈ విషయమై సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టి, పింక్ ఆటోలు పురుషులు నడిపితే, వాటిని స్వాధీనం చేసుకుంటారని కలెక్టర్ తెలిపారు.

## కేంద్ర ఎన్నికల సంఘం బిగ్ న్యూస్.. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా లింక్




**న్యూఢిల్లీ**ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఇందుకోసం జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) నుంచి మరణాల సమాచారన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీస్నుకుంటామని పేర్కొంది. దీని ద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలు ఉంటుందని వెల్లడించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. మార్చిలో జరిగిన ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశం తర్వాత.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్ బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమక్షంలో ఈ సంస్కరణలను ప్రకటించారు. ముఖ్యంగా పత్రికా ప్రకటన ద్వారా గురువారం రోజు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.
నమోదిత మరణాలకు సంబంధించి సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ) సకాలంలో పొందే వీలు ఉంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంత వరకు వేచి చూడకుండా.. ఆర్‌జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు వారి గ్రామాల్లోకి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించుకుంటారని ఎన్నికల సంఘం వెల్లడించింది. దీని వల్ల మరణించిన వ్యక్తుల పేర్లను వెంటనే తొలగించడం ద్వారా ఓటర్ల జాబితా యొక్క సమగ్రతను గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు. ఎన్నికల నింబధనలు 1960, జనన, మరణాల నమోదు చట్టం 1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది.ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా..!
ఇది మాత్రమే కాకుండా ఓటింగ్ అనుభవాన్ని మెరుగు పరచడానికి, కమిషన్ ఓటరు సమాచార చీటీని మరింత ఫ్రెండ్లీగా మార్చడానికి పునఃరూపకల్పన చేసింది. ముఖ్యంగా ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్ ను మార్చాలని కూడా ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు కూడా తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతో పాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలు ఉంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

### పహల్గాం దాడి వేళ.. భారత్-పాక్ సరహద్దులో
## ఉగ్రకుట్ర, భగ్నం చేసిన బలగాలు



**న్యూఢిల్లీ**భారత్–పాకిస్థాన్ సరిహద్దు అమృత్‌సర్‌లో ఉగ్రకుట్ర ప్లాన్ చేశారు. అయితే అదృష్ట వశాత్తు బీఎస్ఎఫ్ బలగాలు, పంజాబ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఈ కుట్ర భగ్నం అయింది. ముఖ్యంగా అక్కడ పెద్ద ఎత్తున ఆయుధాలు పట్టుబడ్డాయి. వీటిలో తుపాకులు, గ్రనేడ్లు కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇలాంటి సమయంలోనే సరిహద్దులో ఉగ్రకుట్ర భగ్నమై, భారీ ఎత్తున ఆయుధాలు పట్టుబడడంతో కలకలం రేగుతోంది.ఏప్రిల్ 22వ తేదీన జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పదే పది నిమిషాల్లో ముస్లిం కాని, కేవలం పురుషులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. అతి తక్కువ సమయంలోనే పాతిక మందికిపైగా ప్రాణాలు తీసి, మరెందరినో గాయ పరిచి ఆపై అడువల్లోకి పారిపోయారు. ఇక అప్పటి నుంచి స్థానిక పోలీసులు, భద్రతా బలగాలు ముష్కరులను పట్టుకునేందుకు తీవ్రంగా గాలిస్తున్నారు. వారు ఎక్కడ ఉన్నారో క్షణ క్షణం ట్రాక్ చేస్తూ వెళ్తున్నారు. ఇప్పటికే నాలుగు సార్లు చిక్కినట్లే చిక్కిన ఉగ్రవాదులు తప్పించుకున్నారు.
మరోవైపు పాకిస్థాన్.. సరిహద్దు వద్ద కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. భారత్ వద్దని హెచ్చరించినా వినకుండా వారికి నచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారు. కానీ భారత్ మాత్రం కాల్పులు జరపడం లేదు. ఓవైపు 26 మందిని చంపిన ఉగ్రవాదులను పట్టుకోవడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తూ.. మరోవైపు పాక్ ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తోంది. సింధు నదీ జాలల ఒప్పందం రద్దు సహా పాక్ పౌరులను వారి దేశాలకు పంపిస్తోంది. అలాగే సరిహద్దు ప్రాంతంలో ఎప్పుడు ఎలాంటి దాడైనా జరగొచ్చనే ఉద్దేశ్యంతో జాగ్రత్తలు తీసుకుంటూ ఆపరేషన్లు నిర్వహిస్తోంది.అయితే ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం బీఎస్ఎఫ్ ఇంటెలిజెన్స్ వింగ్ సమాచారం మేరకు పంజాబ్ పోలీసులు, బీఎస్ఎఫ్ బలాగలు ఆపరేషన్ నిర్వహించాయి. దానిలో భాగంగానే ఉగ్రకుట్నను భగ్నం చేశాయి. అక్కడే వీరికి పెద్ద ఎత్తున ఆయుధాలు దొరికాయి. దీంతో వాటిని స్వాధీనం చేసుకున్న అధికారులు పోలీసులకు అప్పగించారు. దీనిపై తదుపరి దర్యాప్తు నిర్వహించబోతున్నారు. అయితే బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు అత్యంత వేగవంతంగా, సమన్వయంతో వ్యవహరించడం వల్ల ఈ ఉగ్రకుట్ర భగ్నం అయినట్లు తెలుస్తోంది.

## మరో పాక్ నేత వాచాలత.. కొత్త బాబ్రీ మసీదు తొలి ఇటుక పేర్చేది తమ సైనికులేనంటూ కామెంట్



**న్యూఢిల్లీ–నవభూమి:** పాక్ నేతలు నోటికి అడ్డు అదుపూ లేకుండా పోతోంది. తాజాగా పాక్ సెనెటర్ పల్వాషా మొహమ్మద్ జాయ్ ఖాన్.. మరిన్ని వివాదాస్పద వ్యాఖ్యలకు తెరతీశారు. అయోధ్యలో కొత్త బాబ్రీ మసీదు నిర్మాణానికి పాక్ సైనికులే తొలి పునాది రాయి వేస్తారని వ్యాఖ్యానించారు. పాక్ ఎగువ సభలో ఆమె చేసిన వ్యాఖ్యల తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.కొత్త బాబ్రీ మసీదు పునాది రాయిని పాక్ సైనికులు వేస్తారని అన్న ఆమె.. అక్కడ తొలి ప్రార్థనను ఆర్మీ చీఫ్ మునీర్ స్వయంగా చేస్తారని చెప్పుకొచ్చారు. తామేమీ చేతులకు గాజులు తొడుక్కుని కూర్చోలేదని కూడా అన్నారు. భారత్‌తో యుద్ధం జరిగితే సిక్కు సైనికులు పాక్‌పై దాడి చేయరని కూడా అన్నారు. "పాక్ అంటే గురునానక్‌కు చెందిన భూమి. సిక్కు సైనికులు దాడి చేయరు. పాక్‌ను బెదిరించే వారికి ఈ విషయం చెప్పిండి" అంటూ నోటికొచ్చినట్టు వ్యాఖ్యానించారు.అంతకుమునుపు, పాక్ నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సింధూ నది ఒప్పందం నిలుపుదలపై ఓ బహిరంగ ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన వివాదాస్పద వ్యా?్యలు చేశారు. సింధూ నదిలో తమ నీరు నిలిచిపోతే వారి రక్తం ప్రవహిస్తుందంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఇక పాక్ మాజీ ప్రధాని, ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న ఇమ్రాన్ ఖాన్ కూడా భారత్‌తో ఉద్రిక్తతలపై స్పందించారు. తాము శాంతినే కోరుతున్నామని, కానీ తమ సహనాన్ని బలహీనతగా భావించొద్దని అన్నారు.ఇదిలా ఉంటే.. పాక్‌పై ఇప్పటికే భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. పాక్ విమానాలకు భారత గగన తలాన్ని మూసివేసింది. అయితే, భారత్‌లోని పాకిస్థానీలకు మాత్రం స్వల్ప ఊరటనిచ్చే ఆదేశాలను జారీ చేసింది. అట్టారీ వాఘా బార్డర్ మీదుగా దేశాన్ని వీడేందుకు అనుమతించింది. పహల్గాం దాడి తరువాత భారత్ ఈ సరిహద్దును మూసేసిన విషయం తెలిసిందే. అయితే, తాజా పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సడలింపులు ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## పహల్గాంకు ముందు మరోచోట ఉగ్రవాదుల దాడి..




**న్యూఢిల్లీ–నవభూమి:**జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22వ తేదీన ఉగ్రదాడి జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు మొత్తంగా 26 మంది ప్రామాలు తీశారు. అయితే ఈ దాడికి ముందే నిందితులు మరోచోట కూడా దాడికి పాల్పడ్డట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా గతేడాది అక్టోబర్ నెలలో గండేర్‌బాల్ జిల్లా టన్నెల్‌లో ఆరుగురు కార్మికులు, ఓ వైద్యుడిపై కాల్పులు జరిపి చంపినట్లు తెలుసుకున్నారు. ఆ పూర్తి
పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరులు గతంలో మరో చోట దాడికి పాల్పడ్డారని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా 2024వ సంవత్సరం అక్టోబర్ నెలలో జమ్ము కశ్మీర్‌లోని గండేర్‌బాల్ జిల్లా సోన్‌మార్గ్‌లోని జెడ్‌మోర్ సొరంగం ప్రాజెక్టు వద్ద ఉగ్రదాడి జరిగిందని చెప్పారు. ప్రైవేట్ నిర్మాణ సంస్థ నిర్వహిస్తున్న ఈ కార్మిక శిబిరంపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారని వివరించారు. ఈ ఘటనలో ఓ డాక్టర్ సహా ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఆ కంపెనీకి చెందిన రెండు వాహనాలను కూడా ఉగ్రవాదులు తగుల బెట్టినట్లు స్పష్టం చేశారు.
దాడి అనంతరం ఉగ్రవాదులకు సంబంధించిన ఓ ఇన్‌సాస్ రైఫిల్‌ను సంఘటనా స్థలంలోనే వదిలి వెళ్లినట్లు కూడా నిఘా వర్గాలు వివరించాయి. ముఖ్యంగా ఈ ఘటనలో మొత్తంగా నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నారని.. అయితే ఇందులో ఒకడైన జునైద్ అహ్మద్ భట్‌ను అదే ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చంపినట్లు అధికారులు వెల్లడించారు. ఆ గ్రూపునకు చెందిన మరో ఇద్దరు ఉగ్రవాదులను కూడా ఆ తర్వాత కొంత కాలానికే హతమార్చినట్లు స్పష్టం చేశారు. అయితే ఒకడు మాత్రం అప్పుడు తప్పించుకున్నాడని.. అతడి పేరే హాషీం ముసా అలియాస్ సులేమాన్ అని చెప్పారు.లష్కరే తోయిబా గ్రూపునకు చెందిన ఉగ్రవాది హాషీం ముసా అలియాస్ సులేమాన్.. టన్నెల్‌లో జరిగిన ఉగ్రదాడిలో కీలక పాత్ర పోషించినట్లు నిఘా వర్గాలు తెలుసుకున్నాయి. అలాగే ఇప్పుడు పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలోనూ ఈయన కీలక వ్యక్తిగా ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా పహల్గాం దాడి తర్వాత ముష్కరుల ఊహా చిత్రాలు విడుదల చేసి వారి హిస్టరీని బయటకు తీస్తుండగా.. రోజుకో రకమైన విషయం వెలుగులోకి వస్తోంది. చూడాలి మరి ఇంకా వీరు చేసిన ఎన్నెన్ని అరాచకాలు బయటకు వస్తాయనేది. ఎప్పుడు భారత బలగాలకు పట్టుబడి ప్రాణాలు కోల్పోతారనేది.

## భారత్‌లోని పాకిస్థానీలకు కేంద్రం గుడ్ న్యూస్



**న్యూఢిల్లీ–నవభూమి:**పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థానీయులంతా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 30వ తేదీ లోపు వారంతా భారత్ విడిచి వెళ్లాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై భారత్ కాస్త వెనక్కి తగ్గింది. ఆ క్రమంలో పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలంటూ జారీ చేసిన ఆదేశాలను కేంద్రం గురువారం సవరించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. వాఘా అట్టారీ సరిహద్దు నుంచి పాకిస్థానీలు.. స్వదేశానికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.
ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. సరిహద్దులోని అట్టారీ, వాఘా సరిహద్దును సైతం మూసి వేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది.

## 11 ఏళ్ల విద్యార్థితో పారిపోయిన పంతులమ్మ..



**న్యూఢిల్లీ–నవభూమి:**23 ఏళ్ల వయసు కల్గిన ఓ అమ్మాయి.. తానుంటున్న అపార్ట్‌మెంట్‌లోని పిల్లలకు ట్యూషన్లు చెబుతూ వస్తోంది. అయితే చాలా సంవత్సరాలుగానే ఈమె పాఠాలు చెబుతుండగా.. గత మూడేళ్లుగా ఆమె వద్దకు వస్తున్న ఓ 11 ఏళ్ల బాలుడితో స్నేహం ఏర్పడింది. వీరిద్దరూ ఎప్పుడూ చాలా క్లోజ్‌గా ఉండేవాళ్లు. అయితే ఏమైందో తెలియదు కానీ ఉన్నట్టుండి వీరిద్దరూ ఇళ్లు, తల్లిదండ్రులను వదిలిపెట్టి పారిపోయారు. ముఖ్యంగా టీచరమ్మ బాలుడిని తీసుకుని 4 రాష్ట్రాలు తిప్పింది. పోలీసులకు, తల్లిదండ్రులకు చిక్కకుండా ఉండేందుకు విపరీతంగా కృషి చేసింది. కానీ చివరకు ఓ బస్సులో ప్రయాణిస్తూ పట్టుబడింది.

**ఆపై ఏం జరిగిందంటే..?**

గుజరాత్‌లోని సూరత్ నగరానికి చెందిన 23 ఏళ్ల ఉపాధ్యాయురాలు.. తన తల్లిదండ్రులతో కలిసి పునా పోలీస్ స్టేషన్ పరిధిలోని మాగోబ్ ప్రాంతంలోని ఓ హౌసింగ్ సొసైటీలో నివాసం ఉంటోంది. అక్కడున్న పిల్లలకు చాలా ఏళ్లుగా ఈమె ట్యూషన్లు కూడా చెబుతూ వస్తోంది. అయితే ఈమె 3వ అంతస్తులో ఉండగా.. కింది అంతస్తులో ఉండే ఓ కుటుంబం తమ 11, 7 ఏళ్ల కుమారులను కూడా ట్యూషన్‌కు పంపిస్తున్నారు. అయితే పెద్ద కుమారుడు గత మూడేళ్లుగా వెళ్తుండగా.. చిన్నబ్బాయి రెండు సంవత్సరాల నుంచి సోదరుడితో కలిసి ట్యూషన్‌కు వస్తున్నాడు.
స్నేహం ఏర్పడింది. ఇద్దరూ చాలా క్లోజ్‌గా ఉండే వాళ్లు. అయితే 10 రోజులుగా బడి బంద్ కావడంతో.. మరింత ఎక్కువ సేపు ట్యూషన్ క్లాసులోనే ఉంచుతున్నారు. ఇలా రోజూలాగే శుక్రవారం వెళ్లిన బాబు ఎంతకూ ఇంటికి తిరిగిరాలేదు. దీంతో వారు పైఅంతస్తుకి వెళ్లి ఆరా తీశారు. కానీ ట్యూషన్ టీచర్ కూడా కనిపించలేదు. ఆపై సీసీటీవీ కెమెరాలు చెక్ చేయగా.. వీరిద్దరూ కలిసే పారిపోయినట్లు గుర్తించారు. దీంతో బాలుడి తండ్రి వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. తన కుమారుడిని ట్యూషన్ టీచర్ కిడ్నాప్ చేసిందని ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.
శని, ఆది, సోమ, మంగళ.. ఇలా రోజులు గడుస్తున్నాయే తప్ప వీరిద్దరి ఆచూకీ లభించలేదు. ముఖ్యంగా టీచరమ్మ బాలుడితో పారిపోయేందుకు నాలుగు రాష్ట్రాలు తరిగింది. కానీ బుధవారం రోజు వేకువజామున రాజస్థాన్ సరిహద్దులోని ఓ ప్రైవేటు బస్సులో పట్టుబడింది. దీంతో పోలీసులు వారిద్దరినీ తీసుకుని సూరత్‌కు తరలించారు. ప్రస్తుతం బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు టీచరమ్మను మాత్రం అదుపులోకి తీసుకున్నారు. అయితే విచారణలో టీచర్.. తమ తమ ఇళ్లలో కుటుంబ సభ్యులతో తిట్లు పడలేక వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పింది. మరోవైపు బాలుడికి 11 ఏళ్ల కంటే ఎక్కువ వయసే ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అసలి వీరిద్దరి మధ్య బంధం ఏంటనేది తెలుసుకునేందుకు అనేక చర్యలు చేపడుతున్నారు.

## బంగ్లాదేశ్ సరిహద్దుల్లో హై అలర్ట్.. ఎందుకంటే..



**న్యూఢిల్లీ–నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మరిన్ని అలజడులు సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నించే అవకాశాలున్నాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆ క్రమంలో పొరుగునున్న బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద సైతం భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి.బంగ్లాదేశ్‌లో కొలువు తీరిన మహ్మద్ యూనస్ సర్కార్.. పాకిస్థాన్‌తో స్నేహ సంబంధాలను కొనసాగిస్తోంది. అదీకాక బంగ్లాదేశ్‌లోని తీవ్రవాద వర్గాలతో సంబంధాలు బలోపేతం చేసుకొనేందుకు పాకిస్థాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని స్పష్టం చేశాయి. దీంతో బంగ్లాదేశ్‌ను స్థావరంగా చేసుకొని ఈ తీవ్రవాద గ్రూప్‌ల ద్వారా భారత్‌లో అలజడులు రేపే అవకాశముందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ సరిహద్దు ప్రాంతంలో గస్తీని మరింత పెంచాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు సూచించాయి.అదీకాక భారత్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందింది. సదరు బిల్లు ఆమోదాన్ని పొందడాన్ని వ్యతిరేకిస్తూ.. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు.. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో పలు హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ముగ్గురు మరణించగా.. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. మర్షిదాబాద్ జిల్లాలో ఈ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడానికి బంగ్లాదేశ్‌లోని దుండగులు కారణమంటూ కేంద్రానికి నిఘా వర్గాలు ఇప్పటికే నివేదిక అందించింది. ఇదే విషయాన్ని ఆర్మీ అధికారులకు నిఘా వర్గాలు తాజాగా వివరించాయి.ఈ నేపథ్యంలో భారత్‌లో మళ్లీ అలజడులు జరిగే అవకాశముందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలతో సరిహద్దులుగా ఉన్న భారత్ భూభాగంగా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇక ఏప్రిల్ 22వ తేదీన పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. దాంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉందంటూ అందుకు సంబంధించిన సాక్ష్యాధారాల ద్వారా ప్రపంచానికి బహిర్గతం చేసింది.

## జమ్ము కశ్మీర్‌లోనే పెహల్‌గామ్ ఉగ్రవాదులు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** గత వారం పెహల్‌గామ్‌లోని మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా జమ్ము కశ్మీర్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్రఘటన జరిగి వారం రోజులు గడిచినా దాడికి పాల్పడిన ముష్కరులు మాత్రం ఇంకా కశ్మీర్‌లోనే దాగి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్ఐఏవర్గాలు తాజాగా వెల్లడించాయి.ముష్కరులు దక్షిణ కశ్మీర్ లో తలదాచుకున్నట్లు ఎన్ఐఏ వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్నట్లు తాజాగా వెల్లడించాయి. ఒకవేళ భద్రతా బలగాలు వారిని గుర్తించి కాల్పులు జరిపితే.. కవర్ ఫైర్ చేసేలా మరింతమంది ముష్కరులను వీరికి బ్యాకప్‌గా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ ఉనికి బయటపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు సదరు వర్గాలు గుర్తించాయి. ఆహార సామగ్రితోపాటు ఇతర ముఖ్యమైన వస్తువులను తమవెంట తీసుకెళ్లినట్లు గుర్తించామని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. అటవీ ప్రాంతంలో ఎక్కువ కాలం గడిపినా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లూ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు దక్షిణ కశ్మీర్ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## గిగ్ వర్కర్లకు భరోసా, భద్రత!

ఎండా, వానా, చలీ అనుకోకుండా రద్దీ ట్రాఫిక్‌లో వేగవంతమైన బైక్ ప్రయాణంతో ఎక్కే గడపా దిగే గడపాగా జీవనోపాధి ఎంచుకున్న వీళ్ళు ఎవరసలు? మన జీవితంలో ఎలా భాగమయ్యారు? వాళ్ళ జీవితాలేమిటి? వాళ్ళ ఆదాయాలేమిటి? వాళ్లకున్న సమస్యలేమిటి? వారికున్న హక్కులేమిటి? మనం ఎప్పుడైనా ఆలోచించామా?సాధారణంగా వీళ్ళను గిగ్ లేదా ప్లాట్‌ఫామ్ కార్మికులంటారు. అమెరికా, యూరప్‌లలో '%స్త్రఅస్త్ర%' అంటే, డిక్షనరీ అర్థం ప్రకారం, చిన్న స్వతంత్ర పని లేదా ఒప్పంద ఆధారిత ఉద్యోగం. నిజానికి భారత దేశంలో %ఖుజూజూ% (ఏప్) ఆధారితంగా జరుగుతున్న పనులను అంతా తాత్కాలిక ప్రాతిపదికన ఎవరూ ఎంచుకోవడం లేదు. ఎక్కువమంది ఈ కార్మికులు రోజుకు 12 నుండీ 14 గంటల పాటు పని చేస్తున్నారు. కొన్ని ఏప్ ఆధారిత కంపనీలు, "రోజుకు 14 గంటలు పని చేయండి, కేవలం 6 గంటలు నిద్రపోండి, నెలకు యాభై వేలు సంపాదించండి" లాంటి వాణిజ్య ప్రకటనలను అధికారికంగానే విడుదల చేస్తున్నాయి. వీరి విషయంలో 8 గంటల పని దినం అనేది అసలు లేకుండా పోయింది.ప్లాట్‌ఫామ్ అంటే, ఏదో ఒక ఏప్ ఆధారంగా పని చేయడం. ఇప్పటికే తెలంగాణలో ఏప్ ఆధారిత ప్రధాన కంపనీలు పదికి పైగా ఉన్నాయి. ముఖ్యంగా ఫుడ్ డెలివరీ రంగంలో స్విగ్గి, జొమాటోబీ రైడ్ షేరింగ్ రంగంలో ఓలా, ఉబర్, రాపిడో, పోర్టర్, ఇతర ఈకామర్స్‌బీ గ్రాసరీ డెలివరీ రంగంలో అమెజాన్, బిగ్ బాస్కెట్, బ్లింక్ ఇట్, ఫ్లిప్‌కార్ట్, మంత్రబీ ఇతర సర్వీసుల రంగంలో అర్బన్ కంపెనీ లాంటి పెద్ద కంపెనీలు ఉన్నాయి. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా కొన్ని కంపెనీలు, కొన్ని టూటైర్ సిటీలకు కూడా తమ వ్యాపార సేవలను విస్తరించాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇలా ఏప్ ఆధారిత పనులు చేసు కుంటున్న వారి సంఖ్య 4,20,000 వరకూ ఉంటుందని ఒక అంచనా.ఎంత పని చేసినా, ఈ సేవల కార్మికులు రూ.15వేల నుంచి 18 వేల దాకా, రైడ్ షేరింగ్ కార్మికుల విషయంలో రూ.20వేల నుంచి 25వేల దాకా సంపాదించడం గగనంగా మారింది. వీరికి నిర్దిష్ట వేతనాలు లేవు. కనీస ఆదాయానికి గ్యారంటీ లేదు.

కంపెనీలు ఈ డెలివరీ బాయ్స్‌ను కార్మికులుగా గుర్తించవు కాబట్టి, ఇతర రంగాల కార్మికుల కోసం దశాబ్దాలుగా పని చేస్తున్న కార్మిక సంఘాలు కూడా వీరిని గుర్తించటం లేదు, వీరికోసం పని చేయడం లేదు. కానీ, ఒక హైదరాబాద్ కుర్రాడు మూడేళ్ల పాటు వీరి జీవితాలను పరిశీలించాడు. తెలంగాణ రాష్ట్రంలో వీళ్ళ కోసం ఒక సంఘమే పెట్టాడు. ఆ కుర్రాడే షేక్ సలావుద్దీన్. తాను పెట్టిన సంఘమే 'తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్'. హిందీలో, తెలుగులో గలగలా మాట్లాడే ఈ కుర్రాడు ఇప్పుడు దేశంలో, రాష్ట్రంలో గిగ్ అండ్ ప్లాట్ ఫారం వర్కర్స్ సమస్యలపై గొంతెత్తి మాట్లాడుతున్నాడు.రాహుల్‌గాంధీ సాగించిన భారత్ జోడో యాత్రలో కూడా అతను భాగస్వామిగా చేరి, ఈ కార్మికుల సమస్యలు అర్థమయ్యేలా వివరించాడు. కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోయినా, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న చోట ఈ కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. పదివేల మంది సభ్యత్వం కలిగిన ఈ యూనియన్ రాజకీయ నాయకులతో లాబీ చేయడమే కాదు, అనేక ఆందోళనలు, ధర్నాలు కూడా చేసి ఈ కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తెచ్చింది.ఈ సందర్భంగా రవాణా, ఆహారం, కొరియర్ డెలివరీ, లాజిస్టిక్స్, గృహ ఆధారిత సేవలు, వృత్తిపరమైన సేవలు, ఆరోగ్య సంరక్షణ వంటి అన్ని రంగాలలోని గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ కార్మికుల హక్కులను రక్షించాలనిబీ ఈ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర కూడా నమోదు చేసుకునే అవకాశం ఉండాలనిబీ ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఐడీ ఇవ్వాలనిబీ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు, సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలనిబీ ఈ బోర్డు ద్వారా, కార్మికులు సామాజిక భద్రతా పథకాలను పొందే వీలుండాలనిబీ అగ్రిగేటర్లు, ప్లాట్‌ఫామ్ సంస్థలు కార్మికుల వర్గీకరణకై ఉపయోగించే అల్గారిథం మేనేజ్‌మెంట్‌లో పారదర్శకత ఉండాలనిబీ ఈ సమాచారాన్ని, అగ్రిగేటర్లు సేకరించిన కార్మికుల వ్యక్తిగత సమాచారాన్ని కార్మికులు యాక్సెస్ చేయగలగాలని యూనియన్ కోరుతున్నది.కార్మికులు సురక్షితమైన పని వాతావరణాన్ని కలిగి ఉండాలనిబీ అగ్రిగేటర్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యాలయ భద్రత, ఆరోగ్య ప్రమాణాలను పాటించాలని యూనియన్ కోరింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం పొందే హక్కు కార్మికులందరికీ ఉండాలనిబీ ఏప్ ఆధారిత డ్రైవర్స్‌కు ఏకరూప చార్జీల వంటి చర్యల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ భద్రతను నిర్ధారించాలనిబీ ఫిర్యాదులను నివేదించడం, పరిష్కరించడం కోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనిబీ దాని ముందుకు వెళ్ళే హక్కు కార్మికులందరికీ ఉండాలనిబీ కార్మికులు ఆన్‌లైన్‌లో, లేదా నిర్దేశిత అధికారి ముందు ఫిర్యాదు చేసే అవకాశం ఉండాలనిబీ పారిశ్రామిక వివాదాల చట్టం 1947 కింద కార్మికులు పరిష్కారాన్ని పొందగలగాలని యూనియన్ కోరుతున్నది. అగ్రిగేటర్లు సరైన కారణాలను లిఖితపూర్వకంగా ఇవ్వకుండా, పద్నాలుగు రోజుల ముందు నోటీసు ఇవ్వకుండా కార్మికుడిని తొలగించకూడదనిబీ కార్మికులందరికీ న్యాయమైన పని నిబంధనలు, షరతులు ఉండాలనిబీ అగ్రిగేటర్లు కాంట్రాక్టులో ఏవైనా మార్పులు చేయడానికి కనీసం 14 రోజుల ముందు కార్మికులకు తెలియచేయాలని కూడా యూనియన్ కోరుతున్నది.

రాజస్థాన్‌లో ఎమ్‌కెఎస్‌ఎస్ సంస్థ బాధ్యులుగా ఉన్న సామాజిక కార్యకర్త నిఖిల్‌డే బృందంతో కలసి సలావుద్దీన్ అక్కడి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, ఒక చట్టాన్ని ఆమోదించేలా చేశారు. దేశం మొత్తంలోనే గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ కార్మికుల కోసం వచ్చిన మొదటి చట్టం ఇది. తాజాగా రాహుల్‌గాంధీ సహకారంతో, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, ఈ కార్మికుల కోసం ఒక ఆర్డినెన్స్ తెచ్చేలా విజయం సాధించారు. తన స్వంత రాష్ట్రం తెలంగాణలో కూడా ఇతర రాష్ట్రాలకు మించి గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ కార్మికుల కోసం ఒక మంచి చట్టం తేవడానికి సలావుద్దీన్, ఇతర సామాజిక కార్యకర్తలతో కలసి చేసిన కృషి కూడా ఒక రూపం దాల్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ముసాయిదా చట్టాన్ని రూపొందించి, ప్రజల అభిప్రాయాల కోసం పబ్లిక్ డొమైన్‌లో ఉంచింది.

మే 1 నుండీ కొత్త చట్టాన్ని అమలు చేయాలనే ప్రయత్నంలో ప్రభుత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. చివరి దశలో యాజమాన్యాలు అడ్డుపడకుండా ఉంటే, చట్టంతో పాటు, ఈ కార్మికుల కోసం ఒక సంక్షేమ బోర్డు కూడా ఉనికిలోకి వచ్చే అవకాశం ఉంది. లక్షలాది మంది గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడే చట్టం, సంక్షేమ బోర్డు అమలులోకి రావాలనీ, షేక్ సలావుద్దీన్ లాంటి సామాజిక కార్యకర్తల కల నెరవేరాలనీ కోరుకుందాం. రాష్ట్రంలో ఉన్న ఇతర కార్మిక సంఘాలు కోల్పోతున్న కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి ఈ కృషిని, చట్టాన్ని స్ఫూర్తిగా తీసుకుంటాయని ఆశిద్దాం.

# ఆపరేషన్ కాగర్ ఆపాలి

### ఐటిడిఏ లో 29 శాఖలలో రిజర్వేషన్ల అమలుకు చట్టం చేయాలి



భారత రాజ్యాంగం ఏంతో మంది త్యాగ దనుల కష్ట ఫలితం, భారత ప్రజల బంగారు బౌష్యత్తు కోసం ప్రజలు తమకు తాము ఏలుకోవడం కోసం రాసుకున్న గ్రంథం భగవత్ గీత, కురాన్, బైబిల్ కంటే గొప్ప గ్రంథంగా భారత ప్రజలు భావిస్తున్నారు. ప్రపంచంలో గొప్పగా పేరుగాంచిన మానవ భారత రాజ్యాంగము అమలులో ఉన్న 5వ షెడ్యూల్ భూభాగంలో విశేష హక్కులు, చట్టాలు, విధులు అధికారాలు అక్కడ ప్రజలకు రాజ్యాంగము కల్పించిన వరంగా ఆ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. భరత రాజ్యాంగము 5వ షెడ్యూల్ అమలులో అన్నా ప్రాంతంలో రాజ్యాంగ హక్కులను ఉల్లంఘన చేస్తుంటే అక్కడ ప్రజలు హక్కుల ఉద్యమాలు చేస్తున్నారు. గతంలో జరిగిన ఆపరేషన్ గ్రీన్ హంట్, ఇప్పుడు అమలు చేస్తున్న ఆపరేషన్ ఖగార్ 5వ షెడ్యూల్ భూభాగంలో అమలు చేయడం పట్ల అక్కడ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. 78వ స్వాతంత్ర్య దేశంలో ఎందుకు మధ్య భారతదేశంలో ప్రజలకు దగ్గర కాలేక పోతున్నారు. ప్రభుత్వ పథకాలు, సహకారం అందకనే అక్కడ ప్రజలు గెరిల్లా పోరాట పంథా ఎంచుకున్నారని గుర్తించలేక పోతున్నారు.

5వ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీ ప్రజలు అశాంతితో ఉన్నారనే అంశం పట్ల ప్రభుత్వాలు, విప్లవ గ్రూపులు అర్థం చేసుకోవడంలో విఫలం అయ్యారని భావిస్తున్నాం. పీసా చట్టం 1996 తీసుకువచ్చి అధి అమల కాకుండా 2001లో చట్టాన్ని బలహీన పరుస్తూ సవరణలు చేసి నీరుగార్చారు. 1బై 70 చట్టానికి తూట్లు పొడిచారు. ఐటీడీఏ లలో 29 శాఖలలో ఉన్న రిజర్వేషన్ ఎత్తి వేశారు. జిఓ 3 తొలగించారు. అడవి, వనరులు, భూములు, నీరు దోచి పెట్టడానికే అదికారులు, ఎన్నుకోబడ్డ బూర్జువా ప్రజాప్రతినిధులు విధానాలతో ప్రజలు అబివృద్ధికి దూరమౌతున్నారు. అసహనం చెందిన ఆదివాసీ యువకులు గెరిల్లా పోరాట మార్గాన్ని ఎంచుకుంటున్నారన్న విషయం ప్రభుత్వాలు గుర్తుచేసుకోవాలి. ఆపరేషన్ ఖాగార్ లు కాదు మాకు విధ్య, ఉపాధి అవకాశాలను కావాలి. ఐటిడిఎ ద్వార 29 శాఖలో రిజర్వేషన్ కావాలి, ఏజన్సీ ఉద్యోగాల నోటిఫికేషన్ లు కావాలని అడుగుతున్నారు. మా ప్రాంతంలో మేమే పాలించుకునే హక్కులు అమలు కావాలి అంటున్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు శాసనసభలో చర్చ జరపాలి. 5వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న ఆదివాసీ ప్రజలకు ఏమి కావాలి, ఎలా అబివృద్ధి చెయాలని చట్టాలు చేసి వాటిని అమలుకు చిత్త శుద్ధితో పనిచేసినప్పుడు మాత్రమే నక్సలిజం సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఇప్పటికే ఆదివాసీ చట్టాలు, హక్కులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన నుండి ఉల్లంఘనలు జరగుతున్న విషయం గుర్తుచేసుకుంటున్నాము. ప్రభుత్వం మారితే ఆదివాసీ బ్రతుకులు మారతాయి, 5వ షెడ్యూల్ లో హక్కులు అమలు జరుగుతావి, ఐటిడిఎ ల ద్వారా రిజర్వేషన్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగు పడుతాయని ఆశించిన ఆదివాసీ ప్రజలకు న్యాయం జరగలేదు కదా కనీసం ఆ దిశగా కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. హై లెవెల్ కమిటీ పేరుతో మభ్యపెట్టారు. ప్రతి గూడెంలో చదువుకున్న యువకులు డిగ్రీలు చేత పట్టుకొని ఏజన్సీ ప్రాంతంలో ప్రత్యేక ఉద్యోగ అవకాశాల కోసం నోటిఫికేషన్ లో రిజర్వేషన్లు అమలు కోసం ఎదురు చూస్తున్నారు. ఈ పరిపాలన, ఈ ప్రభుత్వం ఇలాగే చెస్తే ఆదివాసీ యువకులు గెరిల్లా పోరాటల వైపు అడుగులు వేస్తారన్న ప్రమాదాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి.

ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ ఖగర్ ఆపాలి. 5వ షెడ్యూల్ భూభాగం లో ఆదివాసీ ప్రజలకు అబివృద్ధి కోసం ఐటిడిఎ లను బలోపేతం చేస్తే 29 శాఖలలో రిజర్వేషన్ల అమలు చేస్తూ ఏజన్సీ ఉద్యోగాల నోటిఫికేషన్ లు విడుదల చేయాలి, ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని కోరుకుంటున్నారు. ఆదివాసీ ఎంఎల్ఏ లు ట్రైబల్ అడ్వైజరీ కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఆపరేషన్ కాగర్ పై, ఐటిడిఎ లో రిజర్వేషన్ పై తీర్మానం చేయాలని అడుగుతున్నాం. ఆదివాసీ యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు పోరాటాలు వైపు అడుగుల వేస్తున్నారు. తమ 5వ షెడ్యూల్ హక్కుల రక్షణను తామే రక్షించికునే ప్రణాళికలు చేసుకుంటాం అనుకుంటున్నారు. ఆదివాసీ లిబరేషన్ పోరాటాలు అధ్యయనం చేస్తున్నారు.

డాక్టర్ సంతోష్ కుమార్ మైపతి
ఇంటర్నేషనల్ స్కాలర్
సెల్: 86392 76221



# సమాచార హక్కు చట్టం: ప్రజాస్వామ్య బలోపేతానికి శక్తివంతమైన సాధనం







భారతదేశం, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, పౌరులకు పరిపాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని నిర్ధారించే లక్ష్యంతో 2005లో సమాచార హక్కు చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఈ చట్టం పౌరులకు ప్రభుత్వ వ్యవహారాలపై సమాచారం పొందే హక్కును కల్పిస్తూ, అవినీతిని అరికట్టడానికి, పరిపాలనలో సమర్థతను పెంపొందించడానికి, ప్రజలను నిర్ణయాల్లో భాగస్వాములను చేయడానికి శక్తివంతమైన సాధనంగా నిలుస్తోంది.

**చట్టం నేపథ్యం:**

బ్రిటిష్ పాలనా కాలంలో 1923లో ప్రవేశపెట్టిన అధికార రహస్యాల చట్టం ప్రభుత్వ సమాచారాన్ని రహస్యంగా ఉంచడానికి ఉద్దేశించినది. స్వాతంత్ర్యం తర్వాత కూడా ఈ చట్టం కొనసాగడంతో, అవినీతి, జాప్యం, బాధ్యతారాహిత్యం పెరిగాయి. 1990లలో రాజస్థాన్‌లోని మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్, అరుణా రాయ్ వంటి కార్యకర్తలు సమాచార హక్కు కోసం ఉద్యమాలు నడిపారు. 2002లో సమాచార స్వేచ్ఛా చట్టం ప్రవేశపెట్టబడినప్పటికీ, దానిలోని పరిమితుల కారణంగా, 1996లో జస్టిస్ పి.బి. సావంత్ కమిటీ, 1997లో ఎన్ఐఆర్‌డీ స్టడీ టీం నివేదికల ఆధారంగా 2005లో సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది.

**చట్టం పరిధిలోకి వచ్చే అంశాలు:**

సమాచార హక్కు చట్టం కింది సంస్థలు, విషయాలను కవర్ చేస్తుంది:
రాజ్యాంగబద్ధ సంస్థలు (పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, కార్యనిర్వాహక శాఖలు).కేంద్ర, రాష్ట్ర స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖలు.
ప్రభుత్వ నిధులు పొందే సంస్థలు, ప్రైవేట్ సంస్థలతో సహా.
95% కంటే ఎక్కువ నిధులను ప్రభుత్వం నుంచి పొందే ప్రైవేట్ సంస్థలు, ఎన్‌జీఓలు (సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం).

**చట్టం పరిధిలోకి రాని అంశాలు:**

కొన్ని సున్నితమైన విషయాలు ఈ చట్టం పరిధిలోకి రావు:
దేశ సార్వభౌమత్వం, భద్రతకు సంబంధించిన సమాచారం.
గూఢచార సంస్థల సమాచారం.
న్యాయ విచారణలో ఉన్న కేసుల వివరాలు.
కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి/గవర్నర్‌కు ఇచ్చే సలహాలు.

**దరఖాస్తు చేసుకునే విధానం:**

పౌరులు సమాచారం కోసం లిఖిత దరఖాస్తు సమర్పించాలి. దరఖాస్తులో కోరే సమాచారం యొక్క స్పష్టమైన వివరాలు, దరఖాస్తుదారు వివరాలు (పేరు, చిరునామా) ఉండాలి. దరఖాస్తును సంబంధిత ప్రభుత్వ కార్యాలయంలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పీఐఓ)కి సమర్పించాలి. దరఖాస్తు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ రూపంలో సమర్పించవచ్చు. ఫీజు: గ్రామీణ సమాచారం ఉచితం, మండల స్థాయిలో రూ. 5, జిల్లా/రాష్ట్ర/కేంద్ర స్థాయిలో రూ. 10.సమాచారం అందించే పద్ధతులు:

సమాచారం కింది రూపాల్లో అందించబడుతుంది:
రికార్డులు, జిరాక్స్ కాపీలు.
సీడీలు, డిజిటల్ ఫైల్స్.
ఫొటోలు, వీడియో టేపులు.
వ్యక్తిగత పరిశీలన (అవసరమైతే సంబంధిత కార్యాలయంలో).
కాల పరిమితి
సాధారణ సమాచారం: 30 రోజుల్లో అందించాలి.
ప్రాణం/స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం: 48 గంటల్లో అందించాలి.
దరఖాస్తు మరొక సంస్థకు బదిలీ అయితే, 5 రోజుల్లో బదిలీ చేయాలి, సమాచారం 35 రోజుల్లో అందించాలి.

**అప్పీళ్ల చేసుకునే విధానం:**

సమాచారం అందకపోతే లేదా అసంతృప్తి కలిగితే:
మొదటి అప్పీల్: పీఐఓ నిర్ణయంపై 30 రోజులలోపు సీనియర్ అధికారికి (ఫస్ట్ అప్పీలేట్ అథారిటీ) అప్పీల్ చేయవచ్చు. నిర్ణయం 45 రోజులలోపు రావాలి.రెండవ అప్పీల్: మొదటి అప్పీల్‌లో సంతృప్తి కలగకపోతే, 90 రోజులలోపు కేంద్ర/రాష్ట్ర సమాచార కమిషన్‌కు అప్పీల్ చేయవచ్చు.
సమాచార కమిషన్ యొక్క పాత్ర:

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్ర సమాచార కమిషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కమిషన్లు చట్టం అమలును పర్యవేక్షిస్తాయి, అప్పీళ్లను పరిష్కరిస్తాయి. కమిషన్ ఒక చీఫ్ కమిషనర్, 10 మంది కమిషనర్లతో నిర్మితమై ఉంటుంది. నియామకాలు ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, కేబినెట్ మంత్రితో కూడిన కమిటీ సిఫారసు మేరకు జరుగుతాయి. పదవీ కాలం 3 సంవత్సరాలు లేదా 65 ఏళ్ల వయస్సు.

**తాజా నియామకాలు:**

కేంద్ర సమాచార కమిషన్‌లో హీరాలాల్ సమరియా (2023 నవంబర్ 6 నుంచి చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్), 1985 బ్యాచ్ తెలంగాణ ఐఏఎస్ అధికారి. ఇతర కమిషనర్లు: ఆనంది రామలింగం, వి.కె. తివారీ (2023 నవంబర్ 6 నియామకం). కమిషన్‌లో 8 కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణలో చంద్రశేఖర్ రెడ్డి (ఐఎఫ్ఎస్) చీఫ్ కమిషనర్‌గా, పీవీ శ్రీనివాస్ రావుతో సహా 7 మంది కమిషనర్లు నియమితులయ్యారు, వివరాలు గవర్నర్ ఆమోదం తర్వాత వెల్లడవుతాయి.
సమాచార హక్కు చట్టం యొక్క విజయ గాథలు:

ఆదర్శ్ హౌసింగ్ కుంభకోణం (2008): మహారాష్ట్రలో యుద్ధ వీరుల కోసం నిర్మించాల్సిన 31 అంతస్తుల భవనం రాజకీయ నాయకులు, అధికారులకు అక్రమంగా కేటాయించబడింది. సమాచార హక్కు కార్యకర్తలు యోగాచార్య ఆనంద్‌జీ, సింప్రీత్ సింగ్ దరఖాస్తుల ద్వారా ఈ కుంభకోణాన్ని బయటపెట్టారు, దీంతో ముఖ్యమంత్రి అశోక్ చవాన్ రాజీనామా చేశారు.
ఎంజీఎన్ఆర్ఇజీఏ అవినీతి బహిర్గతం: రాజస్థాన్‌లో ఎంజీఎన్ఆర్ఇజీఏ కింద నకిలీ రికార్డులతో నిధుల దుర్వినియోగం జరిగినట్లు సమాచార హక్కు దరఖాస్తుల ద్వారా బయటపడింది. ఈ సమాచారం ఆధారంగా కార్మికులకు వేతనాలు అందాయి, పరిపాలన సరిదిద్దు చర్యలు తీసుకుంది.


**చట్టం యొక్క ప్రాముఖ్యత:**

సమాచార హక్కు చట్టం పౌరులను సాధికారత కల్పిస్తూ, అవినీతిని నిరోధిస్తుంది, పారదర్శకతను పెంచుతుంది. ఈ చట్టం ద్వారా పౌరులు తమ హక్కులను కాపాడుకుంటూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయగలరు.సమాచార హక్కు చట్టం భారత ప్రజాస్వామ్యానికి వరంగా నిలుస్తోంది. దీనిని సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా, పౌరులు అవినీతి రహిత, సమర్థవంతమైన పరిపాలనను నిర్ధారించగలరు. సమాచారం అనేది ప్రజాస్వామ్య శక్తి, ఈ చట్టం దానిని ప్రతి పౌరుడి చేతిలో అందించింది.

-మహమ్మద్ అక్బర్
జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక
మహబూబాబాబాద్‌జి

భక్తి

# శత్రువుని ఓడించడానికి బలహీనతపై దృష్టి పెట్టాలి.. యుద్ధం చివరి ఆప్షన్ అన్న చాణక్య..



ఆచార్య చాణక్యుడు మంచి రాజకీయ వ్యూహకర్త, ఆర్థికవేత్త, నిపుణుడు. ఆయన రాసిన 'నీతిశాస్త్రం' పుస్తకం ప్రజల్లో మంచి ప్రాచుర్యం పొందింది. జీవితానికి సంబంధించిన అన్ని అంశాలు చాణక్య నీతిలో వివరించాడు. మనిషి జీవితం గురించి మాత్రమే కాదు పాలనకు సంబందించిన విషయాలను, యుద్ధ విధానం గురించి కూడా చాణక్య నీతిలో వివరించాడు. ఈ రోజు యుద్ధ విధానం గురించి చాణక్య నీతి ఏమి చెబుతుందో తెలుసుకుందాం.

చాణక్యుడి విధానం గురించి తెలిసిందే.. మానవ జీవన విధానంతో పాటు రాష్ట్ర విధానాలు, పరిపాలనను సమర్ధవంతంగా నిర్వహించడం కోసం చాణక్యుడు కొత్త దృక్పథంతో ఆలోచించేవాడు. చాణక్యుడు అలెగ్జాండర్ యుద్ధ వ్యూహాన్ని లోతుగా అధ్యయనం చేశాడు. చాణక్యుడు ఒక భారతీయ దౌత్యవేత్త, వ్యూహకర్త. చాణక్యుడిని విష్ణు శర్మ, కౌటిల్యుడని కూడా పిలుస్తారు. చాణక్యుడి విధానాలు, ఆలోచనలు, జ్ఞానం, దౌత్యం, ప్రణాళికా శక్తి ఇప్పటికీ ప్రజలకు జ్ఞానానికి సంబంధించిన అంశాలు.

చాణక్యుడు శారీరక బలం, సైనిక శక్తిపై మాత్రమే దృష్టి పెట్టలేదు. వ్యూహాలు, దౌత్యం, ప్రణాళికలను కలిపి యుద్ధ వ్యూహాన్ని నిర్ణయించేవాడు. అందుకే నేడు ప్రజలు చాణక్యుడి విధానాలు, ఆలోచనలను అధ్యయనం చేసి వాటిని మార్గదర్శకత్వంగా తీసుకుంటారు. కనుక యుద్ధం నీతిని గురించి చాణక్య నీతి ఏమి చెబుతుందో తెలుసుకుందాం.

శత్రువును తక్కువ అంచనా వేయకండి: ఎవరైనా సరే శత్రువును ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదు లేదా అతన్ని బలహీనుడిగా భావించే పొరపాటు చేయవద్దు. శత్రువు గురించి ప్రతి విషయం, ప్రతి బలం, ప్రతి బలహీనత గురించి మీరు తెలుసుకోవాలి. తద్వారా శత్రువుని సులభంగా ఓడించవచ్చు.

శత్రువుల ప్రతి కదలికపై నిఘా: మీ శత్రువు కార్యకలాపాలను ఎటువంటి సమయంలో కూడా ఎప్పుడూ విస్మరించవద్దని.. ఎల్లప్పుడూ శత్రువుపై నిఘా ఉంచాలని ఆచార్య చాణక్యుడు చెబుతున్నాడు.

తెలివితేటలతో శత్రువును ఓడించండి: మీ శత్రువు మీ కంటే బలవంతుడు అయితే ఆ విషయం మీకు తెలిస్తే.. అప్పుడు బలప్రదర్శనతో కాకుండా.. అతడిని తెలివితేటలతో ఓడించాలి.

శత్రువు మీకంటే బలవంతుడైతే.. అప్పుడు కొంత సమయం సిద్ధమైన తర్వాత శత్రువుని ఓడించడానికి ప్రతిస్పందించడం సముచితం.

సరైన సమయం కోసం వేచి ఉండండి: చాణక్యుడి ప్రకారం శత్రువు బలహీనతను సరైన సమయంలో సద్వినియోగం చేసుకోవాలి. యుద్ధానికి ముందు చాలా ఓపిక ఉండాలి.

సామ, దాన, భేద, దండోపాయాలు: శత్రువు మీద యుద్ధానికి వెళ్ళే ముందు ఈ నాలుగు పద్ధతులను అవలంబించాలని చాణక్యుడు చెప్పాడు.

"సామ" ప్రశాంతంగా మాట్లాడటం.. మంచి మాటలతో చక్కగా చెప్పు%ొ% మారకపోతే దాన- ఏదైనా ఇచ్చి చెప్పు అప్పుడు కూడా మారకపోతే బేధ గొడవపడి చెప్పు.. ఇపుడు కూడా మారకపోతే దండం- ఎంత మంచిగా చెప్పినా మారకపోతే చివరికి బలప్రయోగం అంటే కొట్టి చెప్పు

అంటే యుద్ధం చివరి ఎంపిక: యుద్ధం ఎల్లప్పుడూ చివరి ఎంపిక అని చాణక్యుడు నమ్మాడు. శాంతి, దౌత్యం , సంభాషణలు పనిచేయనప్పుడు యుద్ధం చివరి ప్రయత్నంగా ఉండాలని రాజనీతిలో సూచించాడు.



కొందరు రాత్రిపూట గదిలో లైట్ వేసుకుని పడుకుంటారు. దీనివల్ల శరీరంలో జీవక్రియల పనితీరు, హార్మోన్ల ఉత్పత్తి ప్రభావితమై పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. గదిలో వెలుతురు ఉండ డం వల్ల శరీరంలో... నిద్రించడానికి తోడ్పడే మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తి శాతం తగ్గుతుంది. దీంతో గాఢనిద్రలోకి జారుకోవడం సాధ్యం కాదు. ఫలితంగా ఒత్తిడి, అలసటల నుంచి శరీరానికి విశ్రాంతి లభించదు.



## లైట్ వేసుకొని పడుకొంటున్నారా

లైట్ వేసుకుని పడుకోవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ పనితీరు మందగిస్తుంది. దీంతో శరీరం సరైన మోతాదులో గ్లూకోజ్‌ను శోషించుకోలేదు. ఫలితంగా టైప్ 2 మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది. రక్తంలోని చక్కెర స్థాయిలో భారీగా హెచ్చుతగ్గులు ఏర్పడతాయి.నిద్రించేటప్పుడు చుట్టూ వెలుతురు ఉంటే గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ఒత్తిడి పెరిగి పలు గుండె జబ్బులు రావచ్చు.
లైట్ వెలుతురులో పడుకోవడం వల్ల నిరాశ, మానసిక అశాంతి, చిరాకు, కోపం, తలనొప్పి, ఊబకాయం లాంటి సమస్యలు వస్తాయి. మెదడులోని న్యూరోట్రాన్స్‌మీటర్లు సమతుల్యతను కోల్పోతాయి. భావోద్వేగాల నియంత్రణ సామర్థ్యం, ఆలోచన శక్తి తగ్గుతాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్
శుక్రవారం
02 । మే । 2025

# తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు
## పొందాలంటే ఇవి తినాల్సిందే




వేరుశనగ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా మెదడు ఆరోగ్యానికి ఇది చాలా ఉపయోగకరం. వేరుశనగలో విటమిన్ %జు% ఉంటుంది. ఇది మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ మెదడు పనితీరు తక్కువవుతుంది. అలాంటి సమయంలో వేరుశనగ తినడం వల్ల మెదడులో సమస్యలు తక్కువగా ఉంటాయి. అలసట, మతిమరుపు వంటి సమస్యల్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది.
ఉడికించిన వేరుశనగను సాయంత్రం సమయంలో స్నాక్స్‌గా తినడం మంచిది. ఇవి ఆకలిని తీర్చడంతో పాటు శరీరానికి తేలికగా ఉంటుంది. చిన్నపిల్లలు, పెద్దవారు అందరూ ఈ వేరుశనగను సులభంగా తినవచ్చు. ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం ఇచ్చే ఆహారంగా చెప్పవచ్చు.
ఉడికించిన వేరుశనగలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. ప్రోటీన్ శరీర నిర్మాణానికి అవసరం. ఇది కండరాలను బలోపేతం చేస్తుంది. ఫైబర్ జీర్ణక్రియ బాగుండేందుకు అవసరం. ఇది జీర్ణ సమస్యలు తగ్గిస్తుంది. విటమిన్లు శరీర వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఖనిజాలు ఎముకలకు బలం ఇస్తాయి, శక్తిని అందిస్తాయి.
వేరుశనగలో మోనో అన్ శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. అధిక కొవ్వులు గుండెకు హానికరం. కానీ వేరుశనగలో ఉండే మంచి కొవ్వులు గుండె నాడులు సరిగ్గా పనిచేసేందుకు ఉపయోగపడతాయి. ఇవి రక్తనాళాల్లో రోధం లేకుండా ఉంచుతాయి. గుండె పోటు ముప్పును తగ్గిస్తాయి.వేరుశనగ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. ఇది గుండె సంబంధిత సమస్యల ముప్పును తగ్గించడంలో సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ అధికంగా ఉండటం వల్ల రక్తనాళాల్లో పొరలు ఏర్పడి రక్త ప్రసరణకు ఆటంకం కలుగుతుంది. కానీ వేరుశనగ తినడం వల్ల ఇది తగ్గుతుంది.
బరువు నియంత్రణలో వేరుశనగ కీలకంగా సహాయపడుతుంది. ఎక్కువగా తినకుండానే ఆకలిని నియంత్రించాలి అంటే ఇది మంచి ఎంపిక. ఇది తిన్న తరువాత ఎక్కువ సమయం వరకు ఆకలి వేయదు. అధిక బరువు కలిగిన వారు దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటే బరువును నియంత్రించవచ్చు. ఆరోగ్యకరమైన చిరుతిండి కావాలంటే వేరుశనగ తినడం మంచిది.వేరుశనగ డయాబెటిస్ ఉన్నవారికీ తక్కువ మోతాదులో ఉపయోగపడుతుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్‌ను నిలకడగా ఉంచడంలో సహాయపడుతుంది. శరీరంలో ఉబ్బసం, అలసట తగ్గించేందుకు సహాయపడుతుంది. ముఖ్యంగా రోజూ కొంత ఉడికించిన వేరుశనగ తీసుకుంటే దీర్ఘకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి.

# ఫ్రిడ్జ్‌లో ఇవి పెడితే మీ ఆరోగ్యం
## జల్దీ ఖరాబ్ అవుతుంది..



వంటింట్లో ఉండే ఎక్కువ పదార్థాలను ఫ్రిడ్జ్‌లో పెట్టడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కానీ అందులో కొన్ని పదార్థాలు ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు పోషకాలు నశించవచ్చు. ఇంకా కొన్ని ఆరోగ్యానికి హాని కలిగించే స్థితికి చేరతాయి. కొన్ని పదార్థాలను ఫ్రిడ్జ్‌లో పెట్టడం వల్ల బ్యాక్టీరియా ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అలాంటి ఆహారాల గురించి తెలుసుకోవడం అవసరం.వెల్లుల్లి ఆరోగ్యానికి మంచిదే. కానీ దాన్ని వలిచిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచడం చాలా ప్రమాదకరం. వెల్లుల్లిని వంట చేసేముందు పొట్టు తీయాలి. ముందే పొట్టు తీసి ఫ్రిడ్జ్‌లో ఉంచితే నిష్క్రియంగా మారుతుంది. వెల్లుల్లిలో ఉండే పోషక విలువలు తగ్గిపోతాయి. అది పాడవడానికి అవకాశమూ ఎక్కువ. అందుకే వంట ముందు పొట్టు తీసి వెంటనే వాడాలి. ఇలా చేస్తే వెల్లుల్లి తాజాగా ఉంటుంది.ఉల్లిపాయను సగం కోసిన తర్వాత మిగిలిన భాగాన్ని చాలా మంది ఫ్రిడ్జ్‌లో పెడతారు. ఇది ఆరోగ్యానికి హానికరం. ఎందుకంటే కోసిన భాగంపై వెంటనే బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఆ ఫ్రిడ్జ్ వాతావరణంలో బ్యాక్టీరియా మరింత వేగంగా పెరుగుతుంది. ఆ ఉల్లిపాయను మళ్లీ వాడితే పేగులు, జీర్ణవ్యవస్థపై దుష్ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఒకసారి కోసిన ఉల్లిపాయను వెంటనే వాడడం మంచిది.అల్లం కూడా చాలా మంది ఫ్రిడ్జ్‌లో ఉంచుతారు. ఇది మంచి అలవాటు కాదు. అల్లంలో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు ఆ తేమ వలన అక్కడ బ్యాక్టీరియా ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది. అల్లం లోపలే నల్లగా మారుతుంది. అలాగే దాని రుచి, సువాసన పోతాయి. వాడదగిన స్థితిలో ఉండదు. కాబట్టి అల్లాన్ని పొడి ప్రదేశంలో గాలి ఆడే చోట ఉంచడం మంచిది.వండిన అన్నాన్ని చాలా మంది ఫ్రిడ్జ్‌లో రెండు మూడు రోజులు ఉంచుతారు. ఇది చాలా ప్రమాదకరం. అన్నం ఎక్కువ సేపు ఉంచితే బాక్టీరియా పెరిగి ఫుడ్ పాయిజన్‌కి కారణం కావచ్చు. ఒకసారి అన్నం వండి వేశాక 24 గంటల్లోపు వాడేయాలి. అంతకంటే ఎక్కువ ఉంచితే ఆహారం పాడవుతుంది. అంతేగాక అది తినడమే ఆరోగ్యానికి ప్రమాదం. అందుకే అవసరమైనంత అన్నం మాత్రమే వండాలి.ఫ్రిడ్జ్ మన రోజువారీ జీవితంలో ఓ భాగం అయింది. కానీ దాన్ని తెలివిగా వాడాలి. ఏ ఆహారాన్ని అందులో ఉంచాలి..? ఏదిని ఉంచకూడదో స్పష్టంగా తెలుసుకోవాలి. కొన్ని పదార్థాలు ఫ్రిడ్జ్ ఉష్ణోగ్రతతోపాటు బాక్టీరియా వృద్ధికి సహాయపడతాయి. ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కొంతమంది ఎక్కువ రోజుల పాటు ఫుడ్ స్టోర్ చేసి వాడుతుంటారు. ఈ అలవాటు మంచిది కాదు.తాజాగా వండిన ఆహారం ఆరోగ్యానికి మంచిది. వాడే పదార్థాలు తాజాగా ఉండాలి. పొట్టుతీసిన వెల్లుల్లి, కోసిన ఉల్లిపాయ, తడిగా ఉన్న అల్లం వంటి పదార్థాలను ఫ్రిడ్జ్‌లో పెట్టకుండా అవసరం ఉన్నప్పుడు తక్కువ మొత్తంలో తీసుకొని వాడటం ఉత్తమం. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మొదట ఆహార పద్ధతులనే సరిచేసుకోవాలి.

# మార్కెట్లో ఏం కొనాలో తెలియట్లేదా.. ఈ 5 కూరగాయలు సమ్మర్‌కు బెస్ట్ ఫుడ్స్



వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచడం చాలా ముఖ్యం. అధిక ఉష్ణోగ్రతలు శరీరంలో నీటి శాతాన్ని తగ్గించి, అలసట, జీర్ణ సమస్యలను కలిగించవచ్చు. ఈ సమయంలో సరైన ఆహారం, ముఖ్యంగా నీటి శాతం ఎక్కువగా ఉండే, పోషకాలు సమృద్ధిగా ఉన్న కూరగాయలు తీసుకోవడం వల్ల శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. వేసవిలో తినడానికి ఉత్తమమైన కూరగాయలు శరీరానికి చల్లదనాన్ని అందించడమే కాకుండా, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్స్‌ను సమృద్ధిగా అందిస్తాయి. ఈ కూరగాయలు జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగ నిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వేసవిలో తినడానికి ఉత్తమమైన కూరగాయలు వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరంగా తెలుసుకుందాం.

**కీరదోస:**
కీరదోసలు వేసవి కాలంలో అత్యంత ఉత్తమమైన కూరగాయలలో ఒకటి. ఇవి సుమారు 95% నీటితో నిండి ఉంటాయి, ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. కీరదోసలో విటమిన్ %ఖ%, విటమిన్ పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి, ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి రక్తపోటును నియంత్రిస్తాయి. యాంటీఆక్సిడెంట్స్ ఉండటం వల్ల ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, వాపును నియంత్రిస్తాయి. సలాడ్‌లలో లేదా స్మూతీలలో కీరదోసను చేర్చడం వల్ల వేసవిలో చల్లదనం పొందవచ్చు.

**టమాట:**
టమాటాలు వేసవి ఆహారంలో ఒక రుచికరమైన పోషకమైన ఎంపిక. ఇవి విటమిన్ విటమిన్ , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్స్‌తో సమృద్ధిగా ఉంటాయి. లైకోపీన్ చర్మాన్ని సూర్యరశ్మి నుండి రక్షిస్తుంది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. టమాటాలలోని నీటి శాతం శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. సలాడ్‌లు, జ్యూస్‌లు, లేదా కూరలలో టమాటాలను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**పుచ్చకాయలు:**
గుమ్మడికాయ, కర్బూజ వంటి వ్రుచ్చకాయలు వేసవిలో శరీరానికి చల్లదనాన్ని అందించే అద్భుతమైన ఎంపికలు. ఇవి నీటి శాతం ఎక్కువగా కలిగి ఉండి, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. విటమిన్ %ూ%, విటమిన్ %జ%, పొటాషియం వంటి పోషకాలు ఈ కాయలలో సమృద్ధిగా ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యాన్ని, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. తక్కువ క్యాలరీలు కలిగి ఉండటం వల్ల బరువు నియంత్రణలో కూడా సహాయపడతాయి. ఈ కాయలను సలాడ్‌లలో లేదా స్మూతీలలో తీసుకోవచ్చు.

**కాకరకాయ:**
కాకరకాయ వేసవిలో శరీర ఆరోగ్యానికి అద్భుతమైన కూరగాయ. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి ఎంతో ఉపయోగకరం. కాకరకాయలో విటమిన్ %జ%, ఐరన్, యాంటీఆక్సిడెంట్స్ ఉంటాయి, ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి శరీరంలో వేడిని తగ్గిస్తాయి. దీనిని కూరగా, జ్యూస్‌గా, లేదా ఉడికించి తినవచ్చు, ఇది జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది.

**బెండకాయ:**
బెండకాయ వేసవిలో తేలికగా జీర్ణమయ్యే కూరగాయ. ఇది ఫైబర్, విటమిన్ %జ%,ఫోలేట్‌తో సమృద్ధిగా ఉంటుంది, ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడతాయి. బెండకాయలోని యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీనిని కూరగా లేదా వేయించి తినడం వల్ల రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా పొందవచ్చు.

# టూరిస్టులే వీరి టార్గెట్..
## ఇలాంటి మోసాల నుంచి తప్పించుకోవడం ఎలా?



పర్యాటకం అనేది కొత్త ప్రదేశాలను అన్వేషించడానికి, సంస్కృతులను అనుభవించడానికి ఒక అద్భుతమైన మార్గం. కానీ, కొత్త ప్రాంతంలో అపరిచిత వాతావరణం పర్యాటకులను మోసాలకు గురిచేసే ప్రమాదాన్ని పెంచుతుంది. టాక్సీ మోసాల నుండి నకిలీ టికెట్ల వరకు, పర్యాటకులను లక్ష్యంగా చేసుకునే ఎన్నో మోసపూరిత పద్ధతులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. ఈ వ్యాసంలో, పర్యాటకులు తరచుగా ఎదుర్కొనే సాధారణ మోసాల గురించి, వాటిని ఎలా గుర్తించాలి, మరియు సురక్షితంగా ఉండటానికి ఏ చర్యలు తీసుకోవాలో వివరంగా తెలుసుకుందాం.పర్యాటక ప్రదేశాలలో, ముఖ్యంగా ఆకర్షణీయమైన స్మారక చిహ్నాలు లేదా మ్యూజియంల వద్ద, నకిలీ టికెట్లను విక్రయించే మోసగాళ్లు సర్వసాధారణం. ఈ మోసగాళ్లు అధిక ధరలకు నకిలీ టికెట్లను అమ్ముతారు, లేదా అసలు టికెట్లు ఉచితంగా లభించే చోట కూడా డబ్బు వసూలు చేస్తారు. ఉదాహరణకు, భారతదేశంలోని తాజ్‌మహల్ లేదా ఢిల్లీలోని కొన్ని స్మారక స్థలాల వద్ద ఇలాంటి మోసాలు జరుగుతాయి. ఈ మోసాలను నివారించడానికి, టికెట్లను కేవలం అధికారిక కౌంటర్ల నుండి లేదా విశ్వసనీయ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కొనుగోలు చేయాలి. అదనంగా, టికెట్ ధరలను ముందుగా ఆన్‌లైన్‌లో తనిఖీ చేయడం మంచిది.

**టాక్సీ, రవాణా మోసాలు**
విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, లేదా బస్టాండ్‌ల వద్ద టాక్సీ డ్రైవర్లు అధిక ఛార్జీలు వసూలు చేయడం లేదా పర్యాటకులను తప్పుదారి పట్టించడం సాధారణం. కొందరు డ్రైవర్లు మీటర్‌ను ఉపయోగించకుండా అతిగా డబ్బు డిమాండ్ చేస్తారు, లేదా ఉద్దేశపూర్వకంగా పొడవైన మార్గాల ద్వారా తిప్పుతారు. ఈ సమస్యను నివారించడానికి, ఓలా, ఊబర్ వంటి రైడ్-షేరింగ్ యాప్‌లను ఉపయోగించడం లేదా అధికారిక టాక్సీ స్టాండ్‌ల నుండి మాత్రమే టాక్సీలను బుక్ చేయడం మంచిది. గమ్యస్థానం సుమారు దూరం మరియు ఛార్జీలను ముందుగా గూగుల్ మ్యాప్స్ లేదా స్థానిక సమాచారం ద్వారా తెలుసుకోవడం కూడా ఉపయోగకరం.

**నకిలీ గైడ్‌లు స్థానిక మోసాలు**
కొన్ని పర్యాటక ప్రదేశాలలో, తమను స్థానిక గైడ్‌లుగా లేదా స్నేహపూర్వక స్థానికులుగా పరిచయం చేసుకునే వ్యక్తులు పర్యాటకులను మోసం చేస్తారు. వారు ఉచితంగా సమాచారం ఇస్తామని చెప్పి, తర్వాత డబ్బు డిమాండ్ చేస్తారు లేదా తమ బంధువులు నడిపే దుకాణాలకు తీసుకెళ్లి అధిక ధరలకు వస్తువులు కొనమని ఒత్తిడి చేస్తారు. ఈ మోసాలను నివారించడానికి, లైసెన్స్ పొందిన గైడ్‌లను మాత్రమే నియమించుకోవాలి స్థానిక దుకాణాలలో కొనుగోలు చేసే ముందు ధరలను పోల్చాలి. స్థానిక సంస్కృతి గురించి ముందుగా కొంత పరిశోధన చేయడం కూడా మోసాలను గుర్తించడంలో సహాయపడుతుంది.


**ఆన్‌లైన్ బుకింగ్ మోసాలు**
ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా హోటల్ గదులు, టూర్ ప్యాకేజీలు, లేదా రవాణా సేవలను బుక్ చేసేటప్పుడు కూడా మోసాలు జరుగుతాయి. నకిలీ వెబ్‌సైట్‌లు లేదా సోషల్ మీడియా ద్వారా అతి తక్కువ ధరలతో ఆఫర్లను ప్రచారం చేస్తూ, డబ్బు చెల్లించిన తర్వాత సేవలను అందించకుండా మోసం చేస్తారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఇటీవల ఇలాంటి ఆన్‌లైన్ బుకింగ్ మోసాల గురించి హెచ్చరిక జారీ చేసింది. ఈ మోసాల నుండి రక్షణ పొందడానికి, బుకింగ్‌లను విశ్వసనీయ ప్లాట్‌ఫామ్‌లైన మేక్‌మైట్రిప్, బుకింగ్.కామ్, లేదా అధికారిక టూరిజం వెబ్‌సైట్‌ల ద్వారా మాత్రమే చేయాలి. అదనంగా, వెబ్‌సైట్ యొక్క %URL%ు తనిఖీ చేయడం సమీక్షలను చదవడం కూడా సహాయకరం.

**ఫోటో మోసాలు**
పర్యాటక స్థలాలలో, ఫోటోలు తీసే సేవలను అందిస్తామని చెప్పే వ్యక్తులు లేదా సావనీర్ దుకాణాలు అధిక ధరలు వసూలు చేయడం లేదా నాసిరకం వస్తువులను అమ్మడం సాధారణం. కొందరు ఫోటో తీసిన తర్వాత అనుకోని ఛార్జీలను డిమాండ్ చేస్తారు. ఈ సమస్యను నివారించడానికి, స్వంత కెమెరా లేదా మొబైల్‌తో ఫోటోలు తీసుకోవడం మంచిది, మరియు సావనీర్‌లను కొనుగోలు చేసే ముందు ధరలను చర్చించి, నాణ్యతను తనిఖీ చేయాలి. స్థానిక మార్కెట్‌లలో బేరసారాలు చేయడం కూడా ఆర్థిక నష్టాన్ని తగ్గిస్తుంది.


## మూడు పదులు నిండితే



వయసు పెరుగుతున్న కొద్దీ చర్మం, కండరాలు, శిరోజాలు బలహీనమవుతూ ఉంటాయి. ప్రతిరోజూ యోగా, వ్యాయామం చేస్తూ మంచి పోషకాహారం తీసుకుంటూ ఉంటే ముప్పై ఏళ్లు నిండినా కూడా అందంగా ఆరోగ్యంగా ఉండవచ్చు అంటున్నారు నిపుణులు. ఇలా ఆరోగ్యాన్ని అందిస్తూ అందాన్ని పెంచే ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం...
ప్రతిరోజు ఒక కప్పు బొప్పాయి ముక్కలు తినడం అలవాటు చేసుకోవాలి. ఈ పండులోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మం పొడిబారకుండా, ముడుతలు రాకుండా చేస్తాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. జీర్ణక్రియ సజావుగా జరిగేలా తోడ్పడతాయి.
వారానికి రెండు రోజులు పాలకూరని ఆహారంలో చేర్చుకోవాలి. పాలకూరలో ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరుని చురుకుగా మారుస్తాయి. జ్ఞాపకశక్తిని పెంచుతాయి. శిరోజాలకు ఆరోగ్యాన్ని అందిస్తాయి.
తరచూ అవకాడో తినడం మంచిది. దీనిలో ఇ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడంతోపాటు అకాల వార్ధక్యాన్ని నివారిస్తుంది.
ప్రతిరోజూ సాయంత్రంపూట బాదం, పిస్తా, జీడిపప్పు, మొలకలు, గుమ్మడి గింజలు లాంటివి తీసుకుంటూ ఉండాలి. వీటిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, జింక్ ఎక్కువగా ఉంటాయి. ఇవి వయసు పెరిగే కొద్దీ శరీరంలో ఏర్పడే ఇన్‌ఫ్లమేషన్ సమస్యలను నివారిస్తాయి.
తరచూ గ్రీన్ టీ తాగుతూ ఉంటే శరీరంలో పేరుకునే
ఆరోగ్యంగా పనిచేస్తాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. పొట్ట పెరగకుండా ఉంటుంది.
ప్రతిరోజూ కనీసం ఒక కప్పు పెరుగు తీసుకోవడం మంచిది. దీనిలోని బ్యాక్టీరియా జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకలు బలోపేతమవుతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గి మంచి నిద్ర పడుతుంది.
తరచూ డార్క్ చాక్లెట్ తింటూ ఉంటే మెదడు ఉత్తేజితమవుతుంది. నీరసం, అలసట తగ్గుతాయి.



## పెరిగిన ఏటీఎమ్ విత్‌డ్రా చార్జీలు.. నేటి నుంచి కొత్త రూల్స్



**హైదరాబాద్-నవభూమి:** ఏటీఎమ్ సేవలకు సంబంధించి నేటి నుంచి కొత్త చార్జీలు అమల్లోకి వచ్చాయి. అదనపు ఏటీఎమ్ ట్రాన్సాక్షన్లకు ఒక లావాదేవీకి రూ.23 చొప్పున చార్జీని బ్యాంకులు వసూలు చేయొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఇటీవల వెల్లడించింది. గతంలో అదనపు ట్రాన్సాక్షన్ చార్జీ రూ.21గా ఉండగా ప్రస్తుతం దీన్ని బ్యాంకులు రూ.23కు పెంచేందుకు ఆర్‌బీఐ అనుమతించింది. నేటి నుంచే ఈ చార్జీలు అమల్లోకి వచ్చాయి. "ఉచిత ట్రాన్సాక్షన్లకు మించి జరిపే ప్రతి ఏటీఎమ్ ట్రాన్సాక్షన్లకు కస్టమర్లు రూ.23 చెల్లించాల్సి ఉంటుంది. మే 1 నుంచి ఈ కొత్త చార్జీలు అమల్లోకి వస్తాయి" అని ఆర్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది.
ఆర్‌బీఐ ప్రకటన ప్రకారం ఈ కొత్త నిబంధనలు.. రీజినల్ రూరల్ బ్యాంక్స్, కోఆపరేటివ్ బ్యాంకులు, అధీకృత ఏటీఎమ్ ఆపరేటర్లు, కార్డు పేమెంట్ నెట్వర్క్, వైట్ లేబుల్ ఏటీఎమ్‌లతో పాటు అన్ని కమర్షియల్ బ్యాంకులకు వర్తిస్తాయి.తాజా నిబంధనల ప్రకారం, ప్రతి కస్టమర్‌కు తమ సొంత బ్యాంకు ఏటీఎమ్‌ల్లో నెలకు ఐదు నగదు, నగదేతర లావాదేవీలు ఉంటాయి. మెట్రో నగరాల్లోని వారికి ఇతర బ్యాంకుల్లో మరో మూడు ఉచిత ట్రాన్సాక్షన్లు ఉంటాయి. నాన్ మెట్రో నగరాల్లో సొంత బ్యాంకు ఏటీఎమ్‌లో ఐదు ఉచిత ట్రాన్సాక్షన్లు, ఇతర బ్యాంకుల్లో మరో ఐదు ఉచిత ట్రాన్సాక్షన్లు ఉంటాయి.ఈ పరిమితి దాటితే బ్యాంకులు కస్టమర్ల నుంచి ప్రతి ట్రాన్సాక్షన్‌కు రూ.23 చార్జీని వసూలు చేస్తాయి. ఇది ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లతో (నగదు డిపాజిట్, విత్‌డ్రాల్) పాటు నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌లకు (బ్యాంకు బ్యాలెన్స్ చెకింగ్, ఏటీఎమ్ పిన్ మార్పు వంటివి) వర్తిస్తుంది. ఇక క్యాష్ రీసైక్లర్ మెషీన్లకు సంబంధించి నగదు డిపాజిట చేసే లావాదేవీలకు ఈ నిబంధనలు వర్తించవు

## కోరమాండల్ లాభం రూ.578 కోట్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** కోరమాండల్ ఇంటర్నేషనల్ ఈ ఏడాది మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికానికి రూ.578.46 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.163.92 కోట్లతో పోలిస్తే ఇది మూడింతల కంటే ఎక్కువ. ఇదే సమయంలో కంపెనీ స్థూల ఆదాయం 28.72 శాతం పెరిగి రూ.6,114.34 కోట్లకు చేరింది. ఆర్థిక సంవత్సరం మొత్తానికి చూసినా కంపెనీ రూ.2,054.71 కోట్ల నికర లాభం ఆర్జించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 25.23 శాతం ఎక్కువ. అధిక అమ్మకాలు, మెరుగైన నిర్వహణా సామర్థ్యం, వ్యూహాత్మక నిర్ణయాలతో గత ఆర్థిక సంవత్సరం మంచి పనితీరు సాధ్యమైందని కంపెనీ ఎండీ, సీఈఓ ఎస్ శంకర సుబ్రమణియన్ చెప్పారు.
కాకినాడ ప్లాంట్ విస్తరణ: కాకినాడలోని ప్లాంట్‌ను కోరమాండల్ ఇంటర్నేషనల్ విస్తరిస్తోంది. ఇక్కడ కొత్తగా ఫాస్పారిక్ యాసిడ్, సల్ఫ్యూరిక్ యాసిడ్ యూనిట్లు ఏర్పాటు చేస్తోంది. ఈ యూనిట్లు వచ్చే ఏడాదికల్లా ఉత్పత్తి ప్రారంభిస్తాయని సుబ్రమణియన్ చెప్పారు.

## ఈ 15 బ్యాంకులు మే 1 నుంచి బంద్.. మీ డబ్బు భద్రమేనా..



**న్యూఢిల్లీ-నవభూమి:**మీకు మీ ప్రాంతంలోని ఒక గ్రామీణ బ్యాంకులో బ్యాంకు ఖాతా ఉందా, అయితే జాగ్రత్త. ఎందుకంటే మే 1 నుంచి దేశంలో ప్రతి రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంక్ మాత్రమే ఉంటుంది. ఇదే సమయంలో పలు రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్న అనేక గ్రామీణ బ్యాంకులు మే 1 నుంచి మూసివేయబడతాయి. కేంద్ర ప్రభుత్వ వన్ స్టేట్, వన్ రూరల్ బ్యాంక్ విధానం ప్రకారం ఈ బ్యాంకులు ఇతర బ్యాంకులతో విలీనం అవుతాయని తెలిపింది. ఈ కారణంగా దేశంలో గ్రామీణ బ్యాంకుల సంఖ్య 43 నుంచి 28కి తగ్గనున్నాయి. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా బ్యాంకింగ్ సేవలను బలోపేతం చేయడం, వాటిని మరింత ప్రభావవంతంగా మార్చడమేనని వెల్లడించింది.11 రాష్ట్రాల్లో ప్రభుత్వ నిర్ణయం ప్రభావాన్ని మనం చూడవచ్చు. ఇందులో ఆంధ్రప్రదేశ్, యూపీ, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లోని అన్ని గ్రామీణ బ్యాంకులు విలీనం చేయబడి ఆ రాష్ట్రంలో ఒక గ్రామీణ బ్యాంకుగా ఏర్పడతాయి. అయితే ఆయా బ్యాంకుల్లో ఖాతా ఉన్న వారి పరిస్థితి ఏంటి, డబ్బు భద్రమేనా వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.
ఏం మారుతుంది..ఈ నిర్ణయం తర్వాత వినియోగదారులకు మునుపటి కంటే మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి. ఇది డిజిటల్, కస్టమర్ సర్వీస్ మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తుంది. బ్యాంకు శాఖల సంఖ్యలో ఎటువంటి తగ్గింపు ఉండదు. మీకు కూడా ఈ బ్యాంకుల్లో ఖాతా ఉంటే అది మీకు ఎటువంటి తేడాను కలిగించదు. కానీ బ్యాంకు పేరు మాత్రమే మారుతుంది. ఖాతాలు, రుణాలు, ఇతర సేవలు మునుపటిలాగే కొనసాగుతాయి. ఈ మార్పు తర్వాత, బ్యాంక్ తన కస్టమర్లకు కొత్త ఖాతా నంబర్ ఏంటో సందేశం ద్వారా తెలియజేస్తుంది. ఇది కాకుండా, వారికి కొత్త చెక్ బుక్, పాస్ బుక్ కూడా లభిస్తాయి.
బ్యాంకుల జాబితా..చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. బరోడా బ్యాంక్ ఆర్యవర్ట్ బ్యాంక్, ఉత్తరప్రదేశ్‌లోని మొదటి గ్రామీణ బ్యాంక్. పశ్చిమ బెంగాల్‌లో బంగియా గ్రామీణ వికాస్ బ్యాంక్, పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంక్, ఉత్తర బెంగాల్ ఉన్నాయి. బీహార్‌లో సౌత్ బీహార్ గ్రామీణ బ్యాంక్, నార్త్ బీహార్ గ్రామీణ బ్యాంక్ ఉన్నాయి. గుజరాత్‌లో బరోడా గుజరాత్ గ్రామీణ బ్యాంకు, సౌరాష్ట్ర గ్రామీణ బ్యాంకు ఉన్నాయి. గ్రామీణ్ బ్యాంక్ జమ్మూ కాశ్మీర్‌లోని ఒక స్థానిక గ్రామీణ బ్యాంకు. దీంతో పాటు కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ కూడా ఇందులో ఉన్నాయి.

## మేడ్చల్‌లో లోహియా గ్రూప్ బిస్కట్ ఫ్యాక్టరీ




**న్యూఢిల్లీ-నవభూమి:** విభిన్న రంగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న లోహియా గ్రూప్ తెలంగాణలోని మేడ్చల్‌లో అత్యాధునిక బిస్కట్ తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. ప్రపంచ ప్రమాణాలకు దీటుగా అత్యాధునిక టెక్నాలజీతో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసినట్టు లోహియా కన్ఫెక్షనరీ మేనేజింగ్ డైరెక్టర్ మనీషా లోహియా లహోటి చెప్పారు. ఏడెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన పూర్తి ఆటోమేటెడ్ హైస్పీడ్ ఫ్యాక్టరీ సామర్థ్యం నెలకి వెయ్యి టన్నులని ఆమె తెలిపారు. రూ.300 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ ఫ్యాక్టరీలో 2 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, 4 వేల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని ఆమె అన్నారు.

### హైదరాబాద్‌లో తన తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా

## తెలంగాణలో తన ఉనికిని విస్తరించుకున్న పిబి పార్ట్‌నర్స్







**హైదరాబాద్ - నవభూమి:**హైదరాబాద్‌లో 2,712ం కన్నా ఎక్కువ ఏజెంట్ భాగస్వాములు, తెలంగాణలో మొత్తం 6,000ం ఏజెంట్ భాగస్వాముల దృఢమైన నెట్‌వర్క్‌తో, పిబి పార్ట్‌నర్స్ దక్షిణ భారతదేశంలో తన పరిధిని వేగంగా విస్తరించుకుంటోంది.పాలసీబజార్ %ూశీూ% విభాగం పిబి పార్ట్‌నర్స్ ఇటీవల హైదరాబాద్‌లో తన మొదటి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. పిబి పార్ట్‌నర్స్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ సరిన్, నేషనల్ సేల్స్ హెడ్ - హెల్త్ ఇన్సూరెన్స్ నీరజ్ అధాన, లైఫ్ ఇన్సూరెన్స్ సేల్స్ - అసోసియేట్ డైరెక్టర్ రాహుల్ మహేష్ మిశ్రా, కమర్షియల్ లైన్స్ ఇన్సూరెన్స్ కోసం నేషనల్ సేల్స్ హెడ్ రోహితశ్వ మిశ్రా మరియు మోటార్ ఇన్సూరెన్స్ కోసం నేషనల్ సేల్స్ హెడ్ అమిత్ భడోరియా వంటి కీలక వ్యాపార నాయకులు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. %ూశీూ% ఏజెంట్ భాగస్వాములు, హైదరాబాద్ సేల్స్ బృందం, బీమా భాగస్వాములు వారితో కలిసి రిబ్బన్ కత్తిరించి, జ్యోతి వెలిగించి వేడుకగా, ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.పిబి పార్ట్‌నర్స్‌కు భారతదేశం వ్యాప్తంగా దాదాపు 20 ఎక్స్‌పీరియన్స్ కేంద్రాలు ఉన్నాయి. ఈ ఎక్స్‌పీరియన్స్ కేంద్రాలు పిబి పార్ట్‌నర్స్ వ్యాపార బృందాలతో ఏజెంట్ భాగస్వాములు అర్థవంతమైన చర్చలను చేసుకునేందుకు ఒక వేదికను అందిస్తాయి. భారతదేశం వ్యాప్తంగా, ముఖ్యంగా వారి ప్రాంతాలలో బీమా కవరేజీని విస్తరించే వ్యూహాలపై దృష్టి సారిస్తాయి. తెలంగాణలో పిబి పార్ట్‌నర్స్ బలమైన ఉనికిని ఏర్పరచుకుంది. దాదాపు 6,000 మంది ఏజెంట్ భాగస్వాములు ఉండగా, వారిలో 2,712 మందికి పైగా హైదరాబాద్‌లోనే పనిచేస్తు న్నారు.నగరంలో మొదటి ఎక్స్‌పీరియన్స్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా దక్షిణ ప్రాంతంలో కంపెనీ ఉనికి మరింత బలోపేతం అవుతుంది. దాని ప్రధాన దార్శనికతకు అనుగుణంగా, పిబి పార్ట్‌నర్స్ ఈ ఎక్స్‌పీరియన్స్ కేంద్రాల వంటి ప్రయత్నాలు ప్రారంభించడం ద్వారా తన ఏజెంట్ భాగస్వాముల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూనే ఉంది. ఇవి నమ్మకాన్ని పెంపొందించడం, ఏజెంట్ భాగస్వాములకు దృఢమైన మద్దతును అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి."దక్షిణాదిన మా విస్తరణను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లో మా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం ఒక ముఖ్యమైన అడుగు. మా ఏజెంట్ భాగస్వాములను శక్తివంతం చేయడం మా ప్రధాన ప్రాధాన్యతగా మిగిలిపోయింది. ఆ లక్ష్యాన్ని సాధించడంలో ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లు చాలా ముఖ్యమైనవి. ఈ మైలురాయి పిబి పార్ట్‌నర్స్‌ను మరింత గొప్ప విజయం వైపు నడిపిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ప్రారంభం నుంచి మేము భారతదేశంలోని ప్రతి మూలకు బీమాను విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నాము. మా ఏజెంట్ భాగస్వాములు సంతృప్తి చెందడమే కాకుండా వారి ప్రయాణంలో అవసరమైన వనరులు, మార్గదర్శకత్వంతో పూర్తిగా సన్నద్ధమయ్యారని నిర్ధారించుకునేందుకు మేము అంకితభావంతో ఉన్నాము" అని పిబి పార్ట్‌నర్స్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ సరిన్ వివరించారు. పిబి పార్ట్‌నర్స్ తన పరిధిని విస్తరిస్తూనే, ఏజెంట్ భాగస్వాములను శక్తివంతం చేయడం, భారతదేశం వ్యాప్తంగా బీమాను అందుబాటులోకి తీసుకురావడం అనే తన లక్ష్యానికి కంపెనీ అంకితభావంతో సేవలు అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఫైనాన్షియల్ ఇంక్లూజన్‌ను సాధించాలనే పరిశ్రమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని పిబి పార్ట్‌నర్స్ విశ్వసిస్తోంది.

## ఈ సింపుల్ ట్రిక్‌తో.. రూ. 40 లక్షల హోం లోన్‌పై ఏకంగా 11 లక్షల వడ్డీ ఆదా



**హైదరాబాద్ - నవభూమి:**ఇంటి కోసం రుణం తీసుకున్నారా? అయితే మీకో శుభవార్త! వడ్డీ రేట్లు తగ్గుతున్నాయి కాబట్టి, మీ రుణాన్ని త్వరగా తీర్చేయడానికి ఇది మంచి సమయం. రుణం ఎంత త్వరగా తీరిస్తే, అంత తక్కువ వడ్డీ కట్టాలి కదా. చాలా మందికి గృహ రుణం ఒక పెద్ద భారం. అందుకే వీలైనంత త్వరగా దాని నుంచి బయటపడాలని చూస్తారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో, మీ రుణాన్ని ముందస్తుగా చెల్లించ డానికి కొన్ని తెలివైన మార్గాలు ఉన్నాయి. వాటిని తెలుసుకుంటే మీరు లక్షల రూపాయలు ఆదా చేయవచ్చు, అంతేకాదు మీ రుణ కాలాన్ని కూడా చాలా వరకు తగ్గించుకోవచ్చు!మీరు మీ గృహ రుణాన్ని పూర్తిగా ఒకేసారి చెల్లించకపోయినా, కొంచెం కొంచెంగా ముందుగా చెల్లించడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. దీన్నే పాక్షిక ముందస్తు చెల్లింపు అంటారు. దీన్ని ఎలా చేయాలో చూద్దాం.
1. మీ దగ్గర ఎక్కువ డబ్బు ఉన్నప్పుడు చెల్లించండి: మీకు బోనస్ వచ్చినా, బహుమతిగా డబ్బులు వచ్చినా లేదా అనుకోకుండా పెద్ద మొత్తం చేతికి వచ్చినా, వెంటనే ఆ డబ్బును మీ గృహ రుణానికి జమ చేయండి. ఇలా చేయడం వల్ల మీ అసలు అప్పు త్వరగా తగ్గుతుంది. అసలు అప్పు తగ్గితే, మీరు కట్టే వడ్డీ కూడా తగ్గిపోతుంది. ఉదాహరణకు, మీకు రూ. 40 లక్షల లోన్ ఉందనుకోండి. వడ్డీ రేటు 8 శాతం, మీరు 20 ఏళ్లలో తిరిగి చెల్లించాలనుకుంటున్నారు. ఇప్పుడు మీరు ఒకేసారి రూ. 1 లక్ష ముందుగా చెల్లిస్తే, మీరు దాదాపు రూ. 3.72 లక్షల వడ్డీ ఆదా చేస్తారు. మీ రుణం 14 నెలలు ముందుగానే తీరిపోతుంది.2. ప్రతి సంవత్సరం కొంత మొత్తం ముందుగా కట్టండి: మీరు ఒకేసారి పెద్ద మొత్తం కట్టలేకపోతే, ప్రతి సంవత్సరం కొంత నిర్ణీత మొత్తాన్ని మీ రుణానికి జమ చేయవచ్చు. ఉదాహరణకు, పైన చెప్పిన రూ. 40 లక్షల రుణానికి మీరు ప్రతి సంవత్సరం రూ. 50,000 ముందుగా చెల్లిస్తే, 16 ఏళ్లలో మీ రుణం పూర్తిగా తీరిపోతుంది. అంతేకాదు, మీరు దాదాపు రూ. 11.11 లక్షల వడ్డీ ఆదా చేస్తారు. మీ రుణం 57 నెలలు ముందుగానే పూర్తవుతుంది.3. మీ %జువీ×% ని కొంచెం పెంచండి: కాలక్రమేణా చాలా మంది జీతం పెరుగుతుంది. మీ జీతం పెరిగినప్పుడు, మీ నెలవారీ ఈఎంఐని కొంచెం పెంచడం ద్వారా మీరు మీ రుణాన్ని చాలా త్వరగా తీర్చేయవచ్చు. ఇది మీకు పెద్దగా భారం కూడా అనిపించదు, కానీ దాని వల్ల కలిగే లాభం చాలా ఉంటుంది. ఉదాహరణకు, మీ %జువీ×% ని రూ. 722 పెంచితే (రూ. 33,458 నుంచి రూ. 34,180కి), మీరు రూ. 2.37 లక్షల వడ్డీ ఆదా చేస్తారు. మీ రుణం 12 నెలలు ముందుగానే తీరిపోతుంది. మీరు ఈఎంఐని రూ. 2,473 పెంచితే, ఏకంగా రూ. 7 లక్షలు ఆదా చేయవచ్చు ఇంకా 36 నెలలు ముందుగానే రుణం తీరిపోతుంది. అయితే, మీ భవిష్యత్తు ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మీకు భారం కాని ఈఎంఐని మాత్రమే పెంచుకోండి. ఈ తెలివైన మార్గాలను ఉపయోగించి, మీరు మీ హోం లోన్ భారం తగ్గించుకోవచ్చు, లక్షల రూపాయలు ఆదా చేయవచ్చు.

## జూన్ 16 నుంచి.. వేగంగా యూపీఐ లావాదేవీలు




**న్యూఢిల్లీ-నవభూమి:**యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు జూన్ 16 నుంచి వేగవంతం కానున్నాయి. కొన్ని సేవల ప్రతిస్పందన సమయం గణనీయంగా తగ్గనున్నది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) దీని కోసం ఒక విధానాన్ని రూపొందించింది. ఏప్రిల్ 26న దీనికి సంబంధించిన ఉత్తర్వును జారీ చేసింది. వివిధ కేటగిరీల యూపీఐ లావాదేవీల కోసం సవరించిన సమయపాలనను అందులో ప్రకటించింది.కాగా, డెబిట్, క్రెడిట్ చెల్లింపుల సమయం ఇప్పటి వరకు ఉన్న 30 సెకన్లకు బదులుగా 15 సెకన్లు ఉంటుంది. లావాదేవీల స్థితిని తెలుసుకోవడానికి గతంలో ఉన్న 30 సెకన్ల సమయాన్ని 10 సెకన్లకు సవరించారు. అలాగే లావాదేవీల రివర్సల్ కోసం ఉన్న ప్రతిస్పందన సమయం 30 సెకన్లను తాజాగా 10 సెకన్లకు తగ్గించారు. చిరునామా ధృవీకరణ సమయాన్ని 15 సెకన్ల నుంచి 10 సెకన్లకు కుదించారు.మరోవైపు ఇటీవల యూపీఐ లావాదేవీల్లో సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో యూపీఐ వినియోగదారులకు మెరుగైన సేవల కోసం ఈ సవరణలు చేస్తున్నట్లు ఎన్‌పీసీఐ పేర్కొంది. బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు (పీఎస్‌పీ)లు తమ వ్యవస్థలో ఈ మేరకు అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించింది. సవరించిన సమయ ప్రతిస్పందనలకు అనుగుణంగా అన్ని భాగస్వామ్య, వ్యాపార, ఇతర పక్షాలు చర్యలు చేపట్టాలని పేర్కొంది.

## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్.. ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల లోపు ఉంటే





**హైదరాబాద్ - నవభూమి:** మీరు పన్ను చెల్లిస్తుంటారా? షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ.1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ.. షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) తాజాగా వెల్లడించింది.ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీబీడీటీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది.
సీబీడీటీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్ -3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేడాది నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది.ఈ నిర్ణయంతో చిన్న మదుపర్లు, ఉద్యోగులకు మేలు చేకూరనుంది. ఐటీఆర్ ఫైలింగ్ సులభతరం కానుంది. తాజా నిర్ణయంతో పన్ను చెల్లింపుదార్లపై భారం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు స్వచ్ఛదంగా పన్ను చెల్లించేందుకు ప్రోత్సాహకంగా ఉంటుందని చెబుతున్నారు. ఇలాంటి సడలింపులు కారణంగా ఐటీఆర్ ఫైలింగ్‌లో పొరపాట్లు కూడా తగ్గుతాయని అంటున్నారు.

## రికార్డు స్థాయిలో ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు.. మొత్తం ఎన్ని లక్షల కోట్లు వచ్చాయంటే..?




**న్యూఢిల్లీ-నవభూమి:**జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో వసూలయ్యాయి. రూ.2.37లక్షల కోట్లు జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం గురువారం వెల్లడించింది. గత మార్చి నెలలో జీఎస్టీ వసూళ్లు 1.96లక్షల కోట్లు వసూలైన విషయం తెలిసిందే. గతేడాది ఏప్రిల్ నెలలో వసూళ్లు రూ.2.10 లక్షల కోట్లుగా ఉన్నది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా.. తాజాగా ఆ రికార్డు బద్దలైంది. 2017 జులై ఒకటి నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత అత్యధిక వసూళ్లు నమోదైన నెలగా ఏప్రిల్-2025 రికార్డులకెక్కింది. ఇక గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జీఎస్టీ వసూళు 12.6 శాతం మేర పెరగడం విశేషం. ఏప్రిల్ నెలలో మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.9 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయని కేంద్రం విడుదల చేసిన గణాంకాలు తెలిపాయి.గతేడాదితో పోలిస్తే మొత్తం 10.7శాతం పెరిగింది. దిగుమతైన వస్తువులపై వేసే జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయం 20.8 శాతం పెరిగి రూ.46,913 కోట్లకు చేరింది. రూ.27,341 కోట్ల రిఫండ్లు జారీ అనంతరం నికర జీఎస్టీ వసూళ్లు 9.1 శాతం వృద్ధితో రూ.2.09 లక్షల కోట్లుగా నమోద య్యాయి. అయితే, రీఫండ్స్ 48.3శాతం ఎక్కువగా ఉండడంతో నికర ఆదా యం 9.1శాతం తగ్గింది. త్రైమాసిక వసూళ్లలో 10.4 శాతం వృద్ధి నమోదవగా.. 2025 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో నమోదైన 8.3 శాతం వృద్ధి కంటే చాలా ఎక్కువ. ఏప్రిల్ నెలలో వసూళ్లు రూ.1.8 లక్షల కోట్ల మార్క్ దాటడం ఇది వరుసగా నాలుగోసారి.

## భారీగా తగ్గిన బంగారం ధరలు..



**హైదరాబాద్ - నవభూమి:** బంగారం ధరలు గురువారం భారీగా తగ్గాయి ఒక్క రోజులోనే తులం బంగారం రూ. 2,300 తగ్గింది. మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం రూ. 95,700 ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,750గా ఉంది. ఇక కిలో వెండి (%ూఱశ్రీజవతీ ర్‌ీఱఎవ%) ధర రూ. 99,900 పలుకుతోంది. బంగారం ధరలు ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకుంది. అక్కడ నుంచి తగ్గుముఖం పట్టింది. బంగారం ధరలు తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్నటువంటి పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసినటువంటి ప్రకటన కారణంగా స్టాక్ మార్కెట్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నాయి. చైనాతో వాణిజ్య చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇటీవల డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అలాగే ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ బంగారం ధర భారీగా తగ్గుతుందని కూడా సూచన చేస్తున్నారు. కొనుగోళ్లలో అదే జోరు...కాగా అక్షయ తృతీయ రోజున పసిడికి డిమాండ్ తగ్గలేదు. బుధవారం (ఏప్రిల్ 30) బంగారం కొనుగోళ్లు భారీగానే జరిగాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. అందుకే మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కాలంలో బంగారం ధరలు వేగంగా పెరుగుతూ ప్రస్తుతం తులం బంగారం రూ.లక్షకు చేరువలో ఉంది. అయినప్పటికీ, ఈ అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనుగోళ్లు చురుగ్గానే సాగాయని ఆభరణాల వర్తకులు చెబుతున్నారు. విక్రయాల పరిమాణం మాత్రం గత ఏడాదిలాగే 20 టన్నుల స్థాయిలో ఉండవచ్చని అసోసియేషన్ ఛైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు.బంగారం స్వచ్ఛమైనదా కాదా, ఇలా చెక్ చేయండి: బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంలో ఎలాంటి కల్తీ ఉండదు.

### వినియోగదారులకు గుడ్ న్యూస్..

## తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర

**న్యూఢిల్లీ-నవభూమి:**ధరల మోతతో ఇబ్బంది పడుతున్న గ్యాస్ వినియోగదారులకు దేశీయ చమురు సంస్థలు ఉపశమనం కలిగించాయి. వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను తగ్గించాయి. 19 కేజీల సిలిండర్‌పై రూ.14.50 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వరంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. తగ్గిన ధరలు ముంబై, కోల్‌కతా, చెన్నై సహా దేశవ్యాప్తంగా నేటి నుంచి అంటే మే 1వ తేదీ నుంచే అమల్లోకి వస్తాయని వెల్లడించాయి.ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,747.50కి చేరింది. కోల్‌కతాలో రూ.1,851.50కి, ముంబైలో రూ. 1,699కి, చెన్నైలో రూ. 1906కి చేరింది. అయితే, ఇంట్లో వినియోగించే సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పూ లేదు.మరోవైపు విమాన ఇంధన ధరలనూ చమురు కంపెనీలు తగ్గించాయి.

## 1300 కిలోల బంతిపూలతో కేదార్‌నాథ్ ఆలయం అలంకరణ



**డెహ్రాడూన్ -నవభూమి:** కేదార్‌నాథ్ ఆలయం రేపు తెరుచుకోనుంది. ఈ నేపథ్యంలో ఆలయం అలంకరణ పనులు కొనసాగుతున్నాయి. భక్తులకు కనువిందు కలిగించే విధంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. 1300 కిలోల బంతిపూలతో కేదార్‌నాథ్ ఆలయాన్ని అలంకరిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శ్రీ బాబా కేదార్‌నాథ్ ధామ్ టెంపుల్ మే 2వ తేదీన ఉదయం 7 గంటలకు తెరుచుకోనుంది.పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ప్రతి ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాన్ని మూసివేస్తారు. శీతాకాలంలో దాదాపు ఆరు నెలల పాటు ఈ ఆలయ తలుపులు మూసే ఉంటాయి. ఆ సమయంలో ఆలయం మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటుంది. తిరిగి వేసవిలో ఈ ఆలయ తలుపులు తిరిగి తెరుస్తారు.

## భర్తతో మేరీకోమ్ విడాకులు.. హితేశ్‌తో డేటింగ్‌పై క్లారిటీ!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత దిగ్గజ బాక్సర్, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత మేరీకోమ్ తన వైవాహిక బంధం గురించి జరుగుతున్న ప్రచారంపై తొలిసారి స్పందించారు. ఇందులో భాగంగా... తన భర్త కరుంగ్ ఓన్ కోలర్‌తో సుమారు ఏడాదిన్నర క్రితమే విడిపోయినట్లు ఆమె ధృవీకరించారు. దీంతో.. జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ వచ్చినట్లయ్యింది. అవును.. భారత దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ వైవాహిక జీవితం గురించి జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ వచ్చింది. ఈ సందర్భంగా తను విడాకులు తీసుకున్నట్లు ఆమె కన్ ఫాం చేశారు. ఇదే సమయంలో.. పెద్దల సమక్షంలోనే విడాకుల ప్రక్రియ పూర్తైనట్లుగా ఆమె అధికారికంగా ప్రకటించారు. ఇదే సమయంలో ఆమె డేటింగ్ వార్తలపైనా క్లారిటీ వచ్చింది! ఈ సందర్భంగా మేరీకోమ్ లాయర్ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా... మేరీకోమ్ కు ఓన్ కోలర్ కు మధ్య ఇప్పుడు ఎలాంటి సంబంధం లేదని.. 2023 డిసెంబర్ 20న ఇద్దరూ పరస్పర అంగీకారంతో కోమ్ చట్టాల ప్రకారం కుటుంబ సభ్యులందరి సమక్షంలో వీరిద్దరూ విడాకులు తీసుకున్నారని స్పష్టం చేశారు. మరోపక్క... భర్తతో విడాకులతో పాటు హితేశ్ చౌధరీ అనే వ్యాపారవేత్తతో ఆమె బంధం గురించి కూడా తరచుగా కథనాలు వస్తున్న వేళ.. వాటిపైనా తన లాయర్ ద్వారా మేరీకోమ్ ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. హితేశ్ చౌధరీతో తనకున్న బంధంపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా... హితేశ్ తో కానీ మరో బాక్సర్ భర్తతో కానీ ఆమెకు వ్యక్తిగత సంబంధం ఉన్నట్లుగా జరుగుతున్న ప్రచారం, వ్యాపిస్తున్న వదంతుల్లో వాస్తవం లేదని.. ఇకపై ఎవరూ దీన్నీ ప్రస్థావించరాదని.. మేరీకోమ్ ఫౌండేషన్ వ్యవహారాలు చూసే వ్యక్తిగా హితేశ్ తో వృత్తిపరమైన సంబంధం మాత్రమే ఉందని ఆమె లాయర్ ప్రకటించారు. కాగా... ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన మణిపూర్ కి చెందిన 43 ఏళ్ల మేరీకోమ్.. కురుంగ్ ఓన్ కోలర్ ని 2025లో వివాహం చేసుకున్నారు. వీరిద్దరికీ ముగ్గురు మగ పిల్లలు కాగా.. 2018లో ఒక పాపను దత్తత తీసుకున్నారు.


## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు.. అమెరికా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ సింగ్ కీలక చర్చలు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు భారీగా పెరిగాయి. భారత్ ఏ సమయంలోనైనా సైనిక చర్యలు చేపట్టొచ్చని దాయాది దేశం ఆందోళనకు గురవుతున్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు అడ్డాగా మారిందంటూ ప్రపంచానికి చూపేందుకు భారత్ తనవంతు ప్రయత్నం చేస్తున్నది. ఈ క్రమంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్‌తో మాట్లాడారు. ఇద్దరు నేతలు పహల్గాం ఉగ్రదాడి.. ఆ తర్వాత పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఇంతకు ముందు రాజ్‌నాథ్ సింగ్ ఫిబ్రవరిలో పీట్ హెగ్‌సెత్‌తో మాట్లాడారు. అమెరికా రక్షణమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో అభినందలు తెలిపారు. ఇద్దరు నేతలు భూమి, వాయు, సముద్రం తదితర అంశాలపై చర్చలు జరిపారు. తాజాగా భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మరోసారి మాట్లాడడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

మరో వైపు విదేశాంగ మంత్రి జైశంకర్ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలోని ఏడుగురు తాత్కాలిక సభ్యులతో ఫోన్‌లో సంభాషించారు. అలాగే, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతోనూ కీలక చర్చలు జిరపారు. ఈ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను, వారికి సహాయం చేసినవారిని, కుట్రదారులను కఠినంగా శిక్షించడానికి భారతదేశం కట్టుబడి ఉందని జైశంకర్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఇరు దేశాల నాయకులు భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై చర్చించగా.. పహల్గాం దాడికి పాల్పడిన వారికి శిక్ష పడేలా చేస్తామన్నారు. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ మాట్లాడుతూ.. విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడారని చెప్పారు. డిలో మరణించిన 26 మంది అమాయకుల పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని.. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు అండగా నిలబడతామని రూబియో చెప్పారు. ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడాలని భారత్‌ను కోరామన్నారు. పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## లైవ్ ఫైర్ డ్రిల్స్ నిర్వహిస్తున్న పాకిస్థాన్ ఆర్మీ..



**ఇస్లామాబాద్-నవభూమి:** లైవ్ ఫైరింగ్ డ్రిల్స్ నిర్వహిస్తోంది పాకిస్థాన్. ఆ దేశ సైనిక బలగాలు.. యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆధునిక ఆయుధాలను పరీక్షిస్తున్నాయి. ప్రత్యర్థి దాడి చేస్తే దాన్ని తిప్పికొట్టేందుకు పాకిస్థాన్ ఆర్మీ సిద్ధం అవుతున్నది. దానిలో భాగంగానే వార్ డ్రిల్స్ నిర్వహిస్తున్నది. సైనిక కసరత్తుల్లో అన్ని దళాలు పూర్తి స్థాయి ప్రొఫెషనల్ స్కిల్స్ ప్రదర్శిస్తున్నారు. ఆఫీసర్లు, సైనికులు ఆ డ్రిల్స్‌లో పాల్గింటున్నారు. యుద్ధ పరిస్థితుల్ని ఎదుర్కొనే రీతిలో సైన్యాన్ని సిద్ధం చేస్తున్నట్లు పాకిస్థాన్ ఆర్మీ తెలిపింది. అత్యాధునిక ఫైటర్ విమానాలు కూడా డ్రిల్స్ నిర్వహిస్తున్నాయని పాకిస్థాన్ వైమానిక దళం పేర్కొన్నది.భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని, ఆ టెన్షన్ వాతావరణాన్ని తగ్గించేందుకు అంతర్జాతీయ దేశాలు జోక్యం చేసుకోవాలని పీపీపీ చైర్మెన్ బిలావల్ భుట్టో జర్దారీ కోరారు. ఒకవేళ ఇండియా దాడికి పాల్పడితే, దాన్ని తిప్పికొట్టేందుకు తమ దేశం సన్నద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. సైనిక దళాలు, వైమానిక, నేవీ బలగాలు కూడా పూర్తి స్థాయిలో సమర్థవంతంగా ఉన్నట్లు చెప్పారు. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో పారదర్శక, నిష్పాక్షిక విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.భారత్‌తో ఉన్న ఉద్రిక్తత పరిస్థితిని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను పాకిస్థాన్ దౌత్యవేత రిజ్వాన్ కోరారు.

## బొక్కలు విరిచి, షాక్ పెట్టి, మెదడు తీసేసి..: ఉక్రెయిన్ జర్నలిస్టును రష్యా ఎంత దారుణంగా చంపిందంటే?



**ఉక్రెయిన్-నవభూమి:** గత మూడు సంవత్సరాలక పైగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే వీలు చిక్కినప్పుడల్లా రెండు దేశాలు ఆయా దేశాల పౌరులు, అధికారులను పట్టుకుంటూ నిర్బంధిస్తున్నాయి. ఇలాగే రష్యా.. ఉక్రెయిన్ కు చెందిన ఓ జర్నలిస్టును చెరలోకి తీసుకోగా.. ఆమె ఇటీవలే ప్రాణాలు కోల్పోయింది. దీంతో ఆ దేశం ఆమె మృతదేహాన్ని ఉక్రెయిన్ కు అప్పగించగా.. పోస్టుమార్టంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా ఆమెను రష్యా ఎంత హింసించి చంపిందో తెలిసిందో. గుండుకొట్టి, షాక్ పెట్టి, మెదడు తీసేసి.. శరీరంలోని ఎముకలు అన్నీ విరిగిపోయేలా చేసి మరీ హత్య చేసినట్లు నివేదికలో వెల్లడి అయింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.విక్టోరియా రోష్చినా అనే ఉక్రెనియన్ జర్నలిస్ట్‌ను రష్యా ఎంత ఛిత్రవద చేసి చంపిందో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆమె ఎముకలు విరగొట్టి, కరెంటు షాక్ ఇచ్చి, మాదకద్రవ్యాలు ఇవ్వడంతో పాటు తనను ఆకలితో అలమటించేలా చేసి చివరికి తన తల నుండి మెదడును బయటకు తీసి అత్యంత పాశవికంగా హత్య చేశారని ఫోరెన్సిక్ పరీక్షల్లో వెల్లడైంది. ఈ మేరకు వెలువడిన నివేదిక ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.అంతర్జాతీయ పత్రికల కథనాల ప్రకారం.. విక్టోరియా రోష్చినా ధైర్య సాహసాలు ప్రదర్శిస్తుందని, నిజాన్ని నిర్భయంగా చెబుతుందని ఆమెకు పేరుంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో రష్యా పాల్పడుతున్న అక్రమాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చింది విక్టోరియానే. రష్యా ఆక్రమిత భూభాగాల్లో ఆ దేశ సైన్యం నేరాలను కూడా ఈమెనే వెలుగులోకి తెచ్చింది. అలా స్వదేశంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంది. అదే సమయంలో రష్యా పట్ల విలన్‌గా మారిపోయింది.అయితే జులై 25, 2023న విక్టోరియా లాట్వియా గుండా రష్యాలోకి ప్రవేశించి, ఆక్రమిత జపోర్జియా ప్రాంతంలోని మెలిటోపోల్‌కు చేరుకుంది. అప్పటి నుంచి ఆమెతో కనెక్షన్ తెగిపోయింది. ఆ తర్వాత ఆమెను డ్రోన్ ద్వారా గుర్తించిన రష్యా సైన్యం ఎనర్‌హోదర్‌లో అదుపులోకి తీసుకున్నారు. తర్వాత స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి, అక్కడి నుంచి గ్యారేజీలు అని పిలిచే ప్రాంతానికి తరలించారు.అక్కడ ఆమెను రష్యా తీవ్రంగా చిత్రవధకు గురిచేసినట్లు తెలిసింది. పదే పదే విద్యుత్ షాక్‌లు పెట్టినట్లు శవపరీక్షలో తేలింది. చేతులు, కాళ్లపై కత్తితో పొడవడం, ఆ తర్వాత ఓ జైలులో ఆమెను బంధించగా, అక్కడి ఖైదీలు ఆమెకు బలవంతంగా మాదక ద్రవ్యాలు ఇచ్చారు. అలా కొన్నిరోజుల్లోనే ఆమె పిచ్చిగా ప్రవర్తించడం మొదలు పెట్టింది. ఆ తర్వాత ఆమెకు ఆహారం అందించకుండా ఆకలి బాధకు గురి చేశారు. శవపరీక్షలో ఆమె మెడలోని ఎముక విరిగినట్లు తేలింది. ఆమె మెదడు, కళ్లు, స్వరపేటిక కనిపించలేదు. అంటే ఆమె శరీరం నుంచి వాటిని వేరు చేశారు. అయితే ఆమె చనిపోవడానికి కచ్చితమైన కారణాన్ని మాత్రం వైద్యులు గుర్తించలేకపోయారు.

## ఇది పాకిస్థాన్‌లో ప్రజల పరిస్థితి..



**పాకిస్థాన్-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రపంచ దేశాలు భారత్ కు అండగా నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అగ్రరాజ్యం అమెరికా, యూకే, ఫ్రాన్స్, రష్యా, ఇజ్రాయెల్ మొదలైన దేశాలు భారత్ కు మద్దతు పలికిన పరిస్థితి. మరోపక్క పాకిస్థాన్ పై ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదులకు పాక్ అడ్డాగా నిలుస్తుందనే చర్చ బలంగా నడుస్తుంది. ఇక పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి విషయానికొస్తే.. ఐఎంఎఫ్ ఇచ్చే అప్పుపైనే పాక్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే పాకిస్థాన్ లో నిత్యావసర వస్తువుల ధరలు గతంలో ఎన్నడూ లేనిస్థాయిలో సామాన్యులకు అందనంతగా పెరిగిపోయాయి. మరోపక్క సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేయడంతో పాక్ 'కరువు ఫ్యూచర్' కళ్ల ముందు కనిపిస్తుందని అంటున్నారు. పాకిస్థాన్ లో ఇప్పటికే చాలా మంది ప్రజలకు సరైన తిండి, బట్టా లేదని.. ప్రధానంగా రోజు రోజుకీ దిగజారిపోతున్న ఆ దేశ ఆర్థిక పరిస్థితి.. అక్కడి సామాన్య ప్రజానికం రోజువారి జీవనాన్ని మరింత దుర్భర స్థితికి తెచ్చేసిందని అంటున్నారు. మరోపక్క పాక్ కు పంపించే ఎగుమతులను భారత్ నిలిపేసింది. ఈ సమయంలో పాక్ పరిస్థితిని చూపిస్తూ ఓ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తుంది. అవును... పాకిస్థాన్ లోని పరిస్థితులకు, ప్రజల స్థితిగతులకు అద్దం పట్టేలా ఓ వీడియో నెట్టింట హల్ చల్ చెస్తుంది. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే... ఇక్కడి నాయకులు మాత్రం భారత్ తో యుద్ధంపై మేకపోతు గాంభీర్యం మాటలు మాట్లాడుతున్నారనే ఆలోచన వచ్చే విధంగా ఓ వీడియో సోషల్ మీడియాలో దర్శనమిచ్చింది. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న ఓ ప్రాంతం, అందులోని ప్రజల అధ్వాన్న స్థితి ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. . ఇంత దౌర్భాగ్యకర పరిస్థితుల్లో, అధ్వాన్న స్థితిలో ఉన్న దేశాన్ని చక్కబెట్టుకోకుండా, సరిదిద్దుకోకుండా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ.. అన్నం పెడుతున్న భారత్ వంటి దేశం చేయి కొరికే ఆలోచన చేయడం మూర?త్వం కాక మరేమిటంటూ నెటిజన్లు స్పందిస్తున్నారు. కాగా... పాకిస్థాన్ కు భారత్ నుంచి పెద్దమొత్తంలో అవసరమైన పండ్లు, కూరగాయలు, కోళ్ల దాణా, డ్రైఫ్రూట్స్ ఎగుమతి అవుతుంటాయనే సంగతి తెలిసిందే. అయితే.. తాజాగా జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ వాణిజ్యాన్ని నిలిపివేయడం వల్ల ఈ వస్తువుల

## భారత్‌లో పాక్ పౌరులు.. చిన్నపాటి కన్సెషన్ ఇచ్చిన భారత్!



**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ కు భారత్ పలు దౌత్యపరమైన షాకులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. పాకిస్థాన్ పౌరులంతా భారత్ ను వీడి వెళ్లిపోవాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30ని డెడ్ లైన్‌గా ప్రకటించింది. అప్పటిలోగా వెళ్లకపోతే అరెస్టులు తప్పవని హెచ్చరించింది. అయితే... తాజాగా చిన్నపాటి కన్సెషన్ ఇచ్చింది! అవును... పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ను వీడి వెళ్లాలని పాక్ జాతీయులను కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన గడువును ఏప్రిల్ 30గా తెలిపింది. దీంతో... బుధవారం నాటికి మొత్తం 786 మంది భారత్ నుంచి వెళ్లిపోగా.. వారిలో 55 మంది దౌత్యాధికారులు, సిబ్బంది ఉన్నారు. వీరంతా అటారీ-వాఘా సరిహద్దు మీదుగా పాకిస్థాన్ వెళ్లిపోయారు. మరోపక్క పాకిస్థాన్ నుంచి 1,465 మంది భారత్ కు వచ్చారు. వీరిలో 25 మంది దౌత్యాధికారులు, అధికారులు ఉన్నారు. ఈ వివరాలను అధికార వర్గాలు బుధవారం వెల్లడించాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం గడువులో చిన్నపాటి సడలింపు ఇచ్చింది. వాస్తవానికి భారతదేశంలో ఉంటున్న పాకిస్థాన్ జాతీయులు ఏప్రిల్ 30లోగా సరిహద్దును దాటాలని.. అనంతరం దాన్ని మూసివేస్తామని గతంలో ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో.. తాజాగా వాటిని కాస్త సవరించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ వాఘా-అట్టారీ సరిహద్దు ద్వారా భారత్ నుంచి పాకిస్థాన్ వెళ్లడానికి అనుమతి ఇచ్చింది. ఏప్రిల్ 30తో గడువు ముగిసిన అనంతరం సరిహద్దుల్లో చిక్కుకుపోయిన చాలా మందికి ఇది గుడ్ న్యూస్ అనే చెప్పాలి. మరోపక్క సరిహద్దులు దాటుతున్న వారి ఇబ్బందులకు సంబంధించిన ఫోటోలు, కథనాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి! కాగా... పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మరణించిన అనంతరం భారత్ సీరియస్‌గా స్పందించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... స్వల్పకాలిక, సార్క్ వీసాలు కలిగి ఉన్నవారు ఏప్రిల్ 27లోగా.. వైద్య వీసాలు ఉన్నవారు ఏప్రిల్ 29 లోగా దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే! ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. నిర్ణీత గడువుకు మించి భారత్ లో ఏ పాకిస్థానీ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమయంలో... భారతీయులను వివాహం చేసుకున్న పాకిస్తానీలను బహిష్కరించాలనే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని జమ్మూకాశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ కేంద్రాన్ని కోరారు. ఈ నేపథ్యంలో స్పందించిన కేంద్రం... ఏప్రిల్ 30 గడువును సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ.. అట్టారీ-వాఘా సరిహద్దు గుండా పాకిస్థాన్ ను వెళ్లవచ్చని తెలిపింది.

## భారత్ లేదా పాక్.. తొలి దాడి ఎవరికి చేటు?



**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో భారత్ పాకిస్తాన్ చర్యలకు దీటైన సమాధానం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. ఎప్పుడైనా యుద్ధం సంభవించే అవకాశం లేకపోలేదు. అందుకే భారత్ పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటూ జల సంధిని నిలిపివేయడం, పాకిస్తానీయుల వీసాలను రద్దు చేయడం, దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి కీలక చర్యలకు పాల్పడింది. ప్రతిగా పాకిస్తాన్ కూడా భారత్ కోసం తన గగనతలాన్ని మూసివేసింది. భారత్ జల ఒప్పందాన్ని రద్దు చేసినప్పుడు పాకిస్తాన్ నుండి తీవ్రమైన ప్రతిస్పందన వచ్చింది. ప్రస్తుం పాకిస్తాన్ భారత్‌ను చూసి భయపడుతోంది. భారత్ ఎప్పుడైనా యుద్ధానికి మొదటి దాడి చేయగలదని ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే, భారత్ లేదా మరే ఇతర దేశమైనా మరొక దేశంపై మొదటి దాడి చేస్తే ఆ దేశానికి ఎంత నష్టం వాటిల్లుతుంది? ఈ కథనంలో తెలుసుకుందాం. అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన ఒక శత్రు దేశంపై మొదటి దాడి చేయడం వల్ల లాభాలు ఎంత ఉంటాయో నష్టాలు కూడా అంతే ఉంటాయి. మొదటి దాడి వల్ల శత్రువు బలహీనంగా ఉన్న సమయంలో అనూహ్యంగా నష్టం కలిగించవచ్చు. అయితే ఇది అంతర్జాతీయ చట్టాలు, భద్రతా ప్రోటోకాల్‌ల ఉల్లంఘనకు దారితీస్తుంది. అంతేకాకుండా మొదటి దాడి చేయడం వల్ల ఆ దేశానికి ఆర్థిక, సైనిక, సామాజికంగా కూడా నష్టం వాటిల్లుతుంది. క్షీణించిన ఆర్థిక పరిస్థితి అంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఎటువంటి చట్టబద్ధమైన కారణం లేకుండా మరొక దేశంపై దాడి చేయడం యుద్ధ నేరంగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో మొదటి దాడి చేసిన దేశాన్ని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలు శిక్షించవచ్చు. యుద్ధ పరిస్థితుల్లో ఒక దేశానికి అయ్యే ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల తీవ్రమైన ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. సైనిక పరికరాలు, సైనికులు, ఇతర యుద్ధ సంబంధిత ఖర్చుల కోసం భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తుంది. సైనిక నష్టం ఏ పరిస్థితిలోనైనా మొదటి దాడి చేసే దేశం తమ సైనికుల ప్రాణాలను కోల్పోయే.. వారు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉంది. ఇది దేశ సైనిక శక్తిని తగ్గిస్తుంది. అంతేకాకుండా యుద్ధం వల్ల సామాజికంగా కూడా నష్టం కలుగుతుంది. దేశంలో నేరాలు, సామాజిక అశాంతి, పౌర హింస పెరిగే ప్రమాదం ఉంది. దేశ నిర్మాణం బలహీనపడుతుంది. ప్రజల విశ్వాసం కూడా తగ్గుతుంది.

## అత్తారి-వాఘా బోర్డర్ పూర్తిగా మూసివేత

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న అత్తారి-వాఘా బోర్డర్)ను గురువారం పూర్తిగా మూసివేశారు. గడిచిన వారం రోజులు బోర్డర్ రూట్లో జనం రెండు దేశాలకు ప్రయాణించారు. షార్ట్ టర్మ్ వీసాలున్న పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో కేంద్ర సర్కారు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అత్తారి-వాఘా బోర్డర్ క్రాసింగ్ పాయింట్‌ను పూర్తిగా క్లోజ్ చేశారు. గురువారం రోజున ఒక్కరు కూడా వాఘా బోర్డర్ దాటినట్లు ఆనవాళ్లు లేవు.బుధవారం రోజున 125 మంది పాకిస్థానీలు ఇండియా దాటి వెళ్లారు. దీంతో గత ఏడు రోజుల్లో దేశం విడిచి వెళ్లిన పాకిస్తానీయుల సంఖ్య 811కు చేరుకున్నది. పాకిస్థాన్ వీసాలు ఉన్న 15 మంది భారతీయ పౌరులు కూడా పాకిస్థాన్‌లోకి ప్రవేశించారు. దీంతో ఆ సంఖ్య 23కు చేరుకున్నది. ఏప్రిల్ 22వ తేదీన పెహల్గామ్‌లో దాడి జరిగిన తర్వాత పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇండియాను వీడి వెళ్లే సార్క్ వీసాదారులకు ఏప్రిల్ 26, మెడికల్ వీసాదారులకు ఏప్రిల్ 29 వరకు డెడ్‌లైన్ విధించారు.

## బాబా రాందేవ్ 'షర్బత్ జిహాద్' వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం..



**న్యూఢిల్లీ-నవభూమి:** హమ్‌దార్డ్ కంపెనీ షర్బత్‌పై బాబా రాందేవ్ చేసిన 'షర్బత్ జిహాద్' వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు మరోసారి అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణకు వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు నోటీసులు జారీ చేయనున్నది. హమ్‌దార్డ్ ఉత్పత్తులకు సంబంధించి రాందేవ్ బాబా ఎలాంటి ప్రకటనలు చేయకుండా గతంలో కోర్టు నిషేధించిన విషయం తెలిసిందే. యోగా గురువు ఎవరి నియంత్రణలో లేదని.. ఆయన తన సొంత ప్రపంచంలోనే నివరిస్తున్నాంటూ ఢిల్లీ హైకోర్టు గురువారం విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇటీవల హమ్‌దార్డ్ ఉత్పత్తులపై భవిష్యత్‌లో ఎలాంటి ప్రకటన చేయొద్దని ఢిల్లీ హైకోర్టు ఇటీవల యోగా గురువును ఆదేశించింది. కోర్టు ఆదేశాలు ఉన్నా బాబా రాందేవ్ అభ్యంతకరమైన వ్యాఖ్యలు చేస్తూ వీడియోను విడుదల చేశారని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు.

ఆయన ఎవరి నియంత్రణలో లేదని.. తన సొంత ప్రపంచంలో నివసిస్తున్నారన్నారు. ఆయన ఆలోచనలను తనలోనే ఉంచాలని, వాటిని వ్యక్తపరచాల్సిన అవసరం లేదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. హమ్‌దార్డ్ సంస్థకి చెందిన రూఅఫ్జాపై రామ్‌దేవ్ ఇకపై ఎలాంటి బహిరంగ వ్యాఖ్యలు, ప్రకటనలు, వీడియోలను పోస్ట్ చేయకూడదంటూ గతంలో కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల దృష్ట్యా ఆయన అఫిడవిట్, వీడియో ప్రాథమికంగా కోర్టు ధిక్కారణ కిందకే వస్తాయన్నారు. విచారణకు హాజరుకావాల్సిందిగా రామ్‌దేవ్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 3న పతంజలికి చెందిన గులాబ్ షర్బత్ బ్రాండ్‌ని బాబా రాందేవ్ ప్రచారం చేశారు. రూ అఫ్జా నుంచి వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని ఆయన విమర్శించారు. షర్బత్ జిహాద్ అంటూ రూ అఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఆయన వ్యాఖ్యలపై హమ్‌దార్డ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు విచారణ సమయంలో బాబా రాందేవ్ తన వ్యాఖ్యలను సమర్థించుకునే ప్రయత్నం చేశారు. తాను ఏ బ్రాండ్ పేరు కానీ.. కమ్యూనిటీ పేరు కానీ చెప్పలేదన్నారు. మహ్‌దార్డ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఇది పరువు నష్టం కేసును దాటిపోయిందని.. విభజనను సృష్టించే కేసు అంటూ వాదనలు వినిపించారు. కోర్టు రాందేవ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రాందేవ్ తరఫున న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు.

## బైసరన్ వ్యాలీలో పర్యటించిన జాతీయ దర్యాప్తు సంస్థ చీఫ్

**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాంలోని బైసరన్‌లో ముష్కరులు కాల్పులు జరిపి 26 మందిని పొట్టనబెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదుల చర్యలపై సీరియస్‌గా ఉంది. ముష్కరుల ఏరివేతకు కేంద్రం చర్యలు ఉపక్రమించింది. అయితే గురువారం మధ్యాహ్నం జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్ డేట్.. ముష్కరులు కాల్పులకు తెగబడ్డ బైసరన్ వ్యాలీలో పర్యటించారు. ఆ ప్రాంతంలో సుమారు మూడు గంటల పాటు పర్యటించి.. కాల్పులు జరిపిన తీరును పరిశీలించారు. కీలక ఆధారాలు కూడా సేకరించినట్లు సమాచారం. ఎన్ఐఏ డీజీ వెంట సీనియర్ అధికారులు, జమ్మూకశ్మీర్ పోలీసులు ఉన్నారు. ఇక బైసరన్ వ్యాలీలో పర్యటించిన అనంతరం ఎన్ఐఏ డీజీ సీఆర్పీఎఫ్ క్యాంప్‌కు తిరిగి చేరుకున్నారు.పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్, భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు నిర్వహించారు. తొలుత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీతో(సీసీఎ) సమావేశమైన ప్రధాని.. అనంతరం రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీతో(సీసీపీఏ) భేటీ అయ్యారు. ప్రధానితోపాటు హోంమంత్రి, రక్షణమంత్రి, ఆర్థిక మంత్రి, విదేశాంగ మంత్రి సభ్యులుగా ఉండే భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ.. పహల్గాం ఘటన తర్వాత సమావేశం కావడం ఇది రెండోసారి. అయితే రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. దీనినే సూపర్ క్యాబినెట్ అని కూడా పిలుస్తారు. 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత సూపర్ క్యాబినెట్ సమావేశం కావడం ఇదే తొలిసారి. ఈ కమిటీలో కేంద్ర క్యాబినెట్‌లోని టాప్ మంత్రులు సభ్యులుగా ఉంటారు. ప్రస్తుత సీసీపీఏలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఉన్నారు.

**పాక్‌పై మరిన్ని చర్యలు?:** 2019లో పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఘటనపై ప్రతీకార చర్యలు చేపట్టడంపై చర్చించేందుకు సీసీపీఏ సమావేశమైంది. కొన్ని రోజుల తర్వాత ఫిబ్రవరి 26న భారత వాయుసేన పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో ఉన్న ఉగ్ర శిబిరాలపై దాడుల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడి తర్వాత సీసీపీఏ సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకున్నది.



# మా ఆస్తులని తాకట్టు పెట్టాం.. మా బాధ ఎవరికి అర్థం కాదు: రకుల్ భర్త

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు.గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి.ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టుబడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.



# 25 ఏళ్లలో స్టార్ హీరోయిన్ ఆర్జన షాకిస్తోందే!

తెలుగు, తమిళంలో అగ్ర కథానాయికగా కొనసాగుతున్న త్రిష తన రెండున్నర దశాబ్ధాల కెరీర్ లో ఏ మేరకు ఆస్తుల్ని సంపాదించింది? ఈ ప్రశ్నకు సమాధానం వెతికితే... జాతీయ మీడియా వివరాల ప్రకారం.. త్రిష రూ.90 కోట్ల ఆస్తులను కూడగట్టిందని సమాచారం. 1999లో జోడి అనే చిత్రంతో నటిగా పరిశ్రమలో అడుగు పెట్టిన త్రిషకు టాలీవుడ్ గొప్ప గుర్తింపును ఇచ్చింది. ప్రభాస్ సరసన వర్షం త్రిష కెరీర్ గేమ్ ఛేంజర్. ఆ తర్వాత కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. నిన్న మొన్నటి పొన్నియన్ సెల్వన్ ఫ్రాంఛైజీ సినిమాల వరకూ త్రిష అజేయమైన ప్రయాణాన్ని సాగించింది. కామెంట్స్ త్రిష ఒక్కో సినిమాకు రూ.3 కోట్లకు పైగా పారితోషికం అందుకుంటోంది. వాణిజ్య ప్రకటనల ఏడాది కాంట్రాక్ట్ కోసం రూ.9 కోట్లకు పైగా సంపాదిస్తుంది. పొన్నియిన్ సెల్వన్: 1 విజయం తర్వాత లియోకోసం రూ.5 కోట్లకు పారితోషికాన్ని పెంచిందని కథనాలొచ్చాయి. త్రిషకు పలు నగరాల్లో ఆస్తులు ఉన్నాయి. హైదరాబాద్ లో 6 కోట్ల ఖరీదు చేసే ఇల్లు, చెన్నైలో 10 కోట్ల విలువ చేసే విలాసవంతమైన ఇల్లు ఉన్నాయి. త్రిష కార్ల గ్యారేజీలో కోట్లాది రూపాయల విలువ చేసే లగ్జరీ కార్లు ఉన్నాయి. రూ.63 లక్షల నుండి రూ.80 లక్షల రేంజులో పలు బ్రాండెడ్ కార్లను కొనుగోలు చేసింది. మరో రెండు మూడేళ్లలో పెరుగుతున్న ధరలు, మార్కెట్ విలువ దృష్ట్యా త్రిష 100 కోట్ల నికర ఆస్తుల క్లబ్ లో చేరుతుందని అంచనా. త్రిష చివరిసారిగా అజిత్ చిత్రం విదాముయార్చిలో కనిపించింది. ఈ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. తదుపరి మెగాస్టార్ విశ్వంభరలో నటిస్తోంది. పలువురు సీనియర్ హీరోలకు త్రిష బెస్ట్ ఆప్షన్ గా ఉంది. 41 ఏజ్‌లోను నేటితరం కథానాయికలతో పోటీపడుతూ త్రిష కెరీర్ జర్నీని విజయవంతంగా కొనసాగిస్తోంది.



# భాగ్యం వాటికి సై.. ఇక తిరుగులేదంతే..?

టాలీవుడ్ లో ఉన్న హీరోయిన్స్ కొరత గురించి తెలిసిందే. ఈ టైం లో కాస్త అందం అభినయం ఉండి ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసే టాలెంట్ ఉంటే చాలు అలాంటి వారికి స్టార్ హోదా ఇచ్చేస్తున్నారు. టాలీవుడ్ లో ఉన్న హీరోయిన్స్ కొరత గురించి తెలిసిందే. ఈ టైం లో కాస్త అందం అభినయం ఉండి ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసే టాలెంట్ ఉంటే చాలు అలాంటి వారికి స్టార్ హోదా ఇచ్చేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి టైం లోనే వచ్చింది బాలీవుడ్ భామ భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహరాజ్ రవితేజ చేసిన మిస్టర్ బచ్చన్ సినిమాతో అమ్మడు టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఐతే ఆ సినిమా ఫ్లాప్ అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వస్తున్నాయి. భాగ్య శ్రీ ప్రస్తుతం తెలుగులో ఇద్దరు స్టార్స్ తో నటిస్తుంది. ఆ రెండు సినిమాలు కూడా భారీ అంచనాలతో వస్తున్నాయి. అందులో ఒకటి విజయ్ దేవరకొండ ఒక సినిమా కాగా.. .. రెండోది రామ్ తో చేస్తున్న సినిమా. ఈ రెండు సినిమాల మీద భారీ హైప్ ఉంది. ఐతే రామ్ తో భాగ్యశ్రీ చేసే సినిమా లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఆ సినిమాలో వీరిద్దరి జోడీ అదిరిపోతుందట. ఈ సినిమా టైం లోనే రామ్ తో భాగ్య శ్రీ కాస్త క్లోజ్ గా ఉంటుందని.. ఇద్దరు ప్రేమలో పడ్డారన్నట్టు వార్తలు వచ్చాయి. మరోపక్క విజయ్ దేవరకొండతో చేస్తున్న సినిమాకు అమ్మడు పూర్తి న్యాయం చేస్తుంది. ఈ సినిమాలో భాగ్య శ్రీ లిప్ లాక్స్ కూడా చేసిందని తెలుస్తుంది. విజయ్ దేవరకొండ సినిమాలో హీరోయిన్ తో లిప్ లాక్ ఇస్తే ఆ సినిమా హిట్ అయినట్టే. మొదట్లో ఈ సెంటిమెంట్ విజయ్ కి బాగా వర్క్ అవుట్ అయ్యింది. ఐతే ఆ తర్వాత హీరోయిన్ లిప్ లాక్స్ కూడా సక్సెస్ చేయలేదు. ఐతే భాగ్య శ్రీ మాత్రం అవసరం ఐతే లిప్ లాక్ కి కూడా సిద్ధమే అని ప్రూవ్ చేసింది. లేటెస్ట్ గా విజయ్ దేవరకొండతో అమ్మడు లిప్ లాక్ చేసిన సాంగ్ రిలీజైంది. సో ఈ సాంగ్ ప్రోమో చూసిన ఆడియన్స్ భాగ్య శ్రీ ఇలా లిప్ లాక్స్ తో కూడా రెచ్చిపోతే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ లో టాప్ చెయిర్ ఇచ్చేయడం గ్యారెంటీ అనేస్తున్నారు. విజయ్, రామ్ సినిమాలతో పాటు దుల్కర్ సల్మాన్ తో భాగ్య శ్రీ కాంత సినిమా చేస్తుంది. ఆ సినిమాలో రామా కూడా నటిసున్నాడు.



# ఆ ప్లానింగ్‌లోనే స్మాల్ స్క్రీన్ తళుకులా..?

ఒకప్పటి హీరోయిన్స్ అంతా కూడా ఇప్పుడు మళ్లీ తెర మీద రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇప్పుడు హీరోయిన్స్ రోల్స్ చేయడం కష్టం కాబట్టి వారికి తగిన పాత్రలను చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఈమధ్యనే మన్మథుడు సినిమా అన్షు మజాకా సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఆమె దారిలోనే ఒకప్పటి స్టార్ హీరోయిన్ లయ కూడా సిల్వర్ స్క్రీన్ రీ ఎంట్రీ ఇస్తుంది. నితిన్ హీరోగా వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న తమ్ముడు సినిమాలో లయ సిస్టర్ రోల్ చేస్తుంది. ఈ సినిమాలో ఆమెది ప్రధాన పాత్ర అని తెలుస్తుంది. దిల్ రాజు బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నితిన్, లయ మధ్య ఎమోషనల్ సీన్స్ ఆడియన్స్ ని కట్టిపడేస్తాయని అంటున్నారు. ఐతే రీ ఎంట్రీ ఇచ్చే టైం లో లయ ముందు స్మాల్ స్క్రీన్ పై ఆడియన్స్ కి టచ్ లోకి వచ్చింది. సూపర్ హిట్ కామెడీ షో జబర్దస్త్ షోలో ఆమె ప్రస్తుతం జడ్జిగా కొనసాగుతుంది. అక్కడ శివాజీతో పాటు లయ జడ్జిగా చేస్తుంది. అక్కడ ఆమె పొజిషన్ పర్మినెంటా లేదా టెంపరరీనా తెలియదు కానీ శివాజీ, లయ ఆ జడ్జి సీట్లో కూర్చుంటే చూడటానికి బాగుంది. ఐతే సిల్వర్ స్క్రీన్ రీ ఎంట్రీ ముందే స్మాల్ స్క్రీన్ పై ఆడియన్స్ కి దగ్గరైతే కెరీర్ మళ్లీ ఊపందుకునే ఛాన్స్ ఉంటుందని లయ ఇలా జబర్దస్త్ షోలో జడ్జిగా చేస్తుంది. తమ్ముడు ఆఫర్ రాగానే ఆమె ముందు ఆలోచించి చేస్తానని చెప్పినా ఎలాగు చాలామంది హీరోయిన్స్ ఈమధ్య రీ ఎంట్రీ చేసి అలరిస్తున్నారనే కారణంతో లయ కూడా ఆ సినిమాకు ఓకే చెప్పింది. ఐతే లయ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వల్ల తమ్ముడు సినిమాకు కొంత స్పెషల్ క్రేజ్ ఏర్పడింది. నెట్టింట వీడియో వైరల్ జబర్దస్త్ లో జడ్జిగా ఆల్రెడీ ప్రేక్షకులతో సూపర్ అనిపించుకుంటున్న లయ నెక్స్ట్ తమ్ముడు సినిమాతో మరోసారి తన సిల్వర్ స్క్రీన్ పర్ఫార్మెన్స్ తో అలరించాలని చూస్తుంది. తమ్ముడు సినిబమా మీద నితిన్ కూడా సూపర్ కాన్ఫి డెంట్ గా ఉన్నాడు. రాబిన్ హుడ్ అంచనా లను అందుకోలేదు కాబట్టి తమ్ముడు సినిమాతో సూపర్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్. మరి ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఉంటుందా లేదా అన్నది చూడాలి.



# ప్రభాస్ ఫ్యాన్స్ కన్ఫ్యూజన్.. క్లారిటీ వచ్చేది అప్పుడే!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తున్నారు. ఆయన అంగీకరించిన దాదాపు అన్ని సినిమాలు అంటే ఒక్క స్పిరిట్, ప్రశాంత్ వర్మ ప్రాజెక్ట్, సలార్ 2 తప్ప అన్ని సెట్స్‌పైనే ఉన్నాయి. అయితే ప్రభాస్ ప్రాజెక్టులపై వరుసగా నెట్టింట రక రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మారుతి డైరెక్షన్‌లో తొలి సారి నటిస్తున్న హారర్ కామెడీ ది రాజా సాబ్‌రిలీజ్‌కు రెడీగా ఉంది. ఫస్ట్ లుక్, గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. దీంతో సినిమాపై అంచనాలు పెరిగిన విషయం తెలిసిందే. ప్రభాస్ ఇందులో తండ్రిగా, తనయుడిగా రెండు విభిన్నమైన క్యారెక్టర్లలో నటిస్తున్నారు. నెట్టింట వీడియో వైరల్ టీజర్ రెడీగా ఉంది. అయితే ప్రభాస్ డబ్బింగ్ చెప్పాలి. అప్పుడే రిలీజ్ చేస్తారు అని ఓ వార్త ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. అంతేనా హను రాఘవపూడి డైరెక్షన్‌లో ప్రభాస్ నటిస్తున్న రొమాంటిక్ లవ్ వార్ డ్రామా ఫౌజీ షూటింగ్ రాకెట్ స్పీడుతో పరుగులు పెడుతోందని, ఎట్టిపరిస్థితుల్లోనూ అది ఈ ఏడాదే విడుదలవుతుందని మరో వార్త. ఇక రా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ తెరకెక్కించనున్న స్పిరిట్ షూటింగ్ కోసం కొంత కాలం వేచి చూడక తప్పదని, దీనికంటే ముందు ప్రభాస్ హనుమాన్ ఫేమ్ ప్రశాంత్ వర్మ తెరకెక్కించనున్న మూవీని పూర్తి చేస్తాడని, ఆ తరువాతే స్పిరిట్‌కు డేట్స్ కేటాయిస్తాడని టాక్ నడుస్తోంది. వార్ వన్ సైడ్ కాదు అంతే కాకుండా ఈ ఏడాది చివర్లో నాగ్ అశ్విన్ సరికొత్త ప్రపంచం కల్కి 2 మొదలవుతుందని, కొంత మంది లేదు లేదు ఎన్టీఆర్ సినిమా పూర్తి చేసి ప్రశాంత్ నీల్ సలార్ 2ని స్టార్ట్ చేస్తాడని మరి కొంత మంది అంటున్నారు. దీంతో ప్రభాస్ అభిమానుల్లో కన్ఫ్యూజన్ మొదలైంది. ఏ ప్రచారం నిజం, ఏది అబద్ధం అని అంతా తలలు పట్టుకుంటున్నారు. అయితే ఈ కన్ఫ్యూజన్‌కు తెరపడాలంటే ప్రభాస్ బరిలోకి దిగాల్సిందే. ప్రస్తుతం విదేశాల్లో విశ్రాంతి తీసుకుంటున్న ప్రభాస్ త్వరలో ఇండియా తిరిగి రానున్నారు. అప్పుడే వరుస ప్రాజెక్టులపై ఓ క్లారిటీ రానుంది. ప్రభాస్ మునుపెన్నడూ లేని విధంగా, మిగతా హీరోలకు భిన్నంగా వరుసగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్టులు చేస్తుండటం. వాటికి డేట్స్ కేటాయిస్తూ బిజీ బిజీగా గడిపేస్తుండటం, ఇందులో ఏది ముందు పూర్తయి థియేటర్లలోకి వస్తుందనే క్లారిటీ అభిమానులకు లేకపోవడం వల్లే తాజా వార్తలు చక్కర్లు కొడుతున్నాయిని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. అయితే తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది లేదా 2026లో మాత్రం ది రాజా సాబ్ కానీ ఫౌజీ కానీ విడుదల కావడం ఖాయమని ఇన్ సైడ్ టాక్. అభిమానుల డిమాండ్ కూడా అదే కావడంతో ప్రభాస్ ఈ సినిమాల విషయంలో వేగం పెంచనున్నాడని తెలుస్తోంది.

# వేవ్స్ సమ్మిట్‌లో కలిసిన స్టార్ హీరోలు..

నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ –వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది.



'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు.అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# తప్ప తాగి యాక్సిడెంట్ చేసిన మహిళ.. సీరియస్ అయిన జాన్వీ కపూర్

ఈ మధ్య మద్యం మత్తులో ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నాయో మనం చూస్తూనే ఉన్నాం. పురుషులతో పాటు మహిళలు కూడా మద్యం సేవించి వాహనాలని నడుపుతూ పలువురి మరణానికి కారణం అవుతున్నారు. తాజాగా జైపూర్‌లో ఒక మహిళ మద్యం



మత్తులో కారు నడిపి బాలిక ప్రాణాలను బలితీసు కుంది. తప్పతాగి ఆమె కారు డ్రైవ్ చేస్తూ బైక్‌ని ఢీకొట్టడంతో బైక్ మీద ప్రయాణిస్తున్న ఓ చిన్నారి మృతి చెందింది. అయితే ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు ఆ మహిళని అదుపులోకి తీసుకున్నారు.ఆ సమయంలో మహిళ పోలీసులని వదిలేయమంటూ రిక్వెస్ట్ చేయడం అందరిని ఆశ్చర్యపరిచింది. ఈ ప్రమాదం జాన్వీ కపూర్ దృష్టికి వెళ్లగా, ఆమె సోషల్ మీడియా వేదికగా కాస్త ఘాటుగానే స్పందించారు. ఇంత నిర్లక్ష్యపు ప్రవర్తనను ఎవరైనా అనుమతిస్తారా? –మద్యం తాగి వాహనం నడపడం వల్ల చుట్టూ ఉన్న వారి ప్రాణాలకి ఎంత ముప్పు అనేది ఆలోచిస్తున్నారా? ఈ యాక్సిడెంట్ గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇటీవల మద్యం కారణంగా జరిగే ప్రమాదాలతో ఎంతో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. చట్టాలను మనం ఎందుకు గౌరవించడం లేదు? కనీస అవగాహన లేకుండా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నాం. ఈ తీరు మారాలి అంటూ జాన్వీ కపూర్ ఇన్‌స్టా వేదికగా తన ఆవేదన తెలియజేసింది.

# వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ టోర్నీ.. ఫైనల్ వేదికను ప్రకటించిన ఐసీసీ..!




**న్యూదిల్లీ–నవభూమి:** వచ్చే ఏడాది జరుగనున్న వుమెన్స్ టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌ను జులై 5న చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో జరుగనున్నది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గురువారం ప్రకటించింది. ఈ టోర్నీలో 12 జట్లు పాల్గొం టాయి. జూన్ 12 నుంచి మొదలయ్యే వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 33 మ్యాచులు జరుగనున్నాయి. 2017 వుమెన్స్ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ సైతం లార్డ్స్‌లో జరిగింది. టీ20 ప్రపంచకప్ మ్యాచులు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్, ఓవల్, హాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్‌లలో జరుగనున్నాయి. టోర్నమెంట్‌లోని జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ రౌండ్ మ్యాచ్‌ల తర్వాత నాకౌట్ మ్యాచులు జరుగుతాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో సహా ఎనిమిది జట్లు అర్హత టీ20 ప్రపంచకప్‌కి అర్హత సాధించాయి. మిగతా నాలుగు జట్లకు క్వాలిఫైయర్ పోటీలు నిర్వహిం చనున్నారు.ఐసీసీ అధ్యక్షుడు జై షా మాట్లాడుతూ అన్ని జట్లకు బ్రిటన్‌లో అభిమానుల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. 2017లో లార్డ్స్‌లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో స్టేడియం కిక్కిరిసిపోయిందని.. ఫైనల్‌కు ఇంతకంటే మంచి వేదిక లేదన్నారు. టోర్నమెంట్‌కు సిద్ధమవడంపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆస్ట్రేలియా–ఇంగ్లాండ్ మధ్య జరిగిన 2020 టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌ను చూసేందుకు మెల్‌బోర్న్‌లో రికార్డు స్థాయిలో 86,174 మంది ప్రేక్షకులు వచ్చారు. ఆ తర్వాత కేప్ టౌన్ (2023), దుబాయి (2024) టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచుల సమయంలోనూ స్టేడియాలు ప్రేక్షకులతో నిండిపోయాయి. ఇదిలా ఉండగా.. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఇంగ్లాండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా నాట్ సివర్ బ్రంట్‌ను ఎంపిక చేసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో నాట్ సివర్ ముంబయి ఇండియన్స్ తరఫున బరిలోకి దిగింది.

# పంజాబ్ కింగ్స్‌కు షాక్.. మిగతా మ్యాచులకు స్టార్ ఆల్‌రౌండర్



**న్యూదిల్లీ–నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ జట్టు రాణిస్తున్నది. చెన్నైతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ విజయం సాధించింది. అయితే, ఆ జట్టుకు షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మిగతా మ్యాచులకు దూరం కానున్నాడు. వేలు ఫ్యాక్చర్ కావడంతో మిగతా మ్యాచులు ఆడడం కష్టంగా మారింది. మరో ప్లేయర్ మార్కస్ స్టోయినిస్ సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించారు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ గాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో ఏడు పరుగులు చేసి ఆస్ట్రేలియా ఆటగాడు అవుట్ అయ్యాడు. చెన్నైతో మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ స్థానంలో సూర్యన్ష్ షెడ్గే అవకాశం దక్కించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. స్టోయినిస్ 'జియోస్టార్'తో మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు మాక్స్‌వెల్ వేలు విరిగిందని.. గాయం అంత తీవ్రంగా ఉంటుందని అతను అనుకోలేదని తెలిపాడు. మ్యాక్స్‌వెల్‌కి స్కాన్ చేసినట్లు తెలిపాడు.ఇకపై టోర్నీకి అందుబాటులో ఉండడం లేదని తెలుస్తోందని చెప్పుకొచ్చాడు. మ్యాచ్ తర్వాత పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్‌ను మ్యాక్స్‌వెల్ గాయంపై ప్రశ్నించగా.. అతని స్థానంలో ఎవరికి ఎంపిక చేయవచ్చో ఆలోచిస్తామని చెప్పాడు. జట్టులోని ఇతర ఆటగాళ్లకు అవకాశం ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నాడు. అజ్మతుల్లా, ఆరోన్ హార్డీ, ఆడని జేవియర్ బార్ట్‌లెట్ ఉన్నారన్నారు.

# క్రికెట్‌లో ఏజ్ ఫ్రాడ్.. వైభవ్ సూర్యవంశీని టార్గెట్ చేశారా? బాక్సర్ విజేందర్ సింగ్ ట్వీట్ వివాదం



**న్యూదిల్లీ–నవభూమి:** క్రికెట్ ఆటగాళ్లు తక్కువ వయసు చూపి ఆడుతున్నారని మాజీ బాక్సర్ విజేందర్ సింగ్ చేసిన ట్వీట్ వివాదం అవుతున్నది. ఐపీఎల్ స్టార్ పర్ఫార్మ్ వైభవ్ సూర్యవంశీని మాజీ బాక్సర్ టార్గెట్ చేసి ఉంటారని నెటిజన్లు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. 14 ఏళ్ల వైభవ్ ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్నాడు. అయితే ఈ బీహార్ కుర్రాడు ఐపీఎల్ లో హిస్టరీ క్రియేట్ చేశాడు. 35 బంతుల్లో సెంచరీ కొట్టిన అతిపిన్న వయస్కుడిగా రికార్డులకెక్కాడు.ఒలింపిక్స్ కాంస్య పతక విజేత బాక్సర్ విజేందర్ తన ట్వీట్‌లో క్రికెటర్లను విమర్శించాడు. ఈ రోజుల్లో వయసు తక్కువ చెప్పి క్రికెట్‌లో కూడా ఆటగాళ్లు ఆడుతున్నారని తన ట్వీట్‌లో పేర్కొన్నాడు. వాస్తవానికి ఆ ట్వీట్‌లో ఎవరి గురించి చెప్పాడో సూటిగా లేదు. కానీ వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేసి ఉంటారని భావిస్తున్నారు. వయసు ఎక్కువ ఉన్నా.. తక్కువగా చూపిస్తున్నారని తన ట్వీట్ ద్వారా బాక్సర్ విజేందర్ ఆరోపించారు. ట్వీట్ చేసిన టైమింగ్‌పై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఐపీఎల్‌లో వైభవ్ సెంచరీ చేసిన నేపథ్యంలో విజేందర్ అతన్ని టార్గెట్ చేసి ఉంటారని భావిస్తున్నారు.సూర్యవంశీ ఏజ్‌పై డౌట్స్ వ్యక్తం కావడంతో.. కొందరు ఏకంగా సోషల్ మీడియాలో పాత వీడియోలను పోస్టు చేశారు. ఆ వీడియోల్లో అతను వయసు కన్నా ఎక్కువ ఏజ్‌లో ఉన్నట్లు కనిపించాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: SHAIK SHAHANAZ, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com RNI No: TEL TEL: 82083